# షిరిడీ సాయిబాబాతో ఆయి అనుభవాలు




మూలగ్రంథ రచయిత :

**నిఖిల్ క్రిపలాని**

తెలుగు అనువాదం :

**డా॥ ఓరుగంటి ప్రసాద్**

షిర్డి సాయిబాబా మందిరం, లక్ష్మీనగర్,

హైదరాబాద్. సెల్ : 8019262315

# షిరిడి సాయిబాబాతో ఆయి అనుభవాలు

ప్రచురణ :
**జనవరి 2022 సంవత్సరము**

వెల :
**అమూల్యము**

ప్రతులకు :
**శ్రీ శిరిడి సాయిబాబ మందిరము**
రోడ్ నెం. 4, లక్ష్మీనగర్ కాలనీ,
సైదాబాద్, హైదరాబాద్.
ఫోన్ : 8019262315

డిటిపి :
**శ్రీ లక్ష్మీగ్రాఫిక్స్**
ఫోన్ : 9908846121

ముద్రణ :
**మెహర్ ఎంటర్‌ప్రైజస్**
హైదరాబాద్.
ఫోన్ : 9885922659

# విషయసూచిక


| | విషయం | పేజీ నెం. |
|---|---|---|
| 1. | ముందుమాట | 5 |
| 2. | పరిచయము | 6 |
| 3. | దసరా హెచ్చరిక | 9 |
| 4. | బాబా ఒడిలోకి పసిపాపగా ఆయి | 12 |
| 5. | ప్రప్రధమ దైవసాక్షాత్కారము | 15 |
| 6. | బాబాగారి ఆశీర్వాదం పొందిన మాష్టర్‌జీ పూర్వీకులు | 17 |
| 7. | మాష్టర్‌జీ / ఆయిల వివాహము | 21 |
| 8. | ఆయి శిరిడీకి మొదటిసారి ప్రయాణం–మరియు బాబాగారి మేలుకొలుపు | 26 |
| 9. | ఆశ్చర్యకరమైన తిరుగుప్రయాణము | 29 |
| 10. | బాబాగారి ఫోటో మీద ధూళి | 32 |
| 11. | మాష్టర్‌జీ – వ్యాధి నివారణ | 35 |
| 12. | బాబాపై అచంచల విశ్వాసము | 40 |
| 13. | బ్యాంకు ఋణము – ఆయి శాపము | 42 |
| 14. | మాపుసాలో తల్లిని కనుగొన్న వైనం | 45 |
| 15. | బాబాగారు రెండుసార్లు మంటలు ఆర్పుట | 48 |
| 16. | ఆయి ఇంట్లో దొంగతనము – కలలో హెచ్చరిక | 51 |
| 17. | మాష్టర్‌జీ తండ్రి శరీరత్యాగము | 53 |
| 18. | బాబాగారి దాతృత్వం మరియు నూనె డబ్బా | 55 |
| 19. | వృద్ధునికి ఆహారము సమర్పణ | 57 |
| 20. | బాబాగారి ఆగమనము | 63 |
| 21. | బాధలు – బదిలీ | 66 |
| 22. | లెండీబాగ్‌లో జ్వరం – బాబా అనుగ్రహ ఆశీస్సులు | 70 |
| 23. | ప్రజలు బాబా సమాధి అధిరోహణ | 74 |
| 24. | గుండెకు శస్త్రచికిత్స – బాబాగారి హెచ్చరిక | 76 |

25. బాబాగారి ప్రార్థనతో ఆయికి మంచిచీర ....................................... 79
26. తిరిగి దొరికిన గ్రీకుదేశస్థుని పాస్‌పోర్టు ....................................... 81
27. చెవి దిద్దులు దొరికిన వైనం ....................................... 87
28. బస్సుకండక్టరును అంతర్ధానం చేసిన బాబా ....................................... 91
29. బాబా సన్నిహితులను కలుసుకోవాలనే ఆకాంక్ష ....................................... 96
30. ధనంతో కర్మ సంక్రమణ ....................................... 98
31. ప్రమాద హెచ్చరిక ....................................... 100
32. బాబాగారిని టి.వి. గురించి అడుగుట ....................................... 105
33. తాజ్‌హోటలు ఉద్యోగలు సమ్మె పరిష్కారం ....................................... 106
34. ఎదుటివారి ఆలోచనలు – గ్రహణశక్తి ....................................... 110
35. ఆస్తి తగాదా – అద్భుత పరిష్కారం ....................................... 114
36. ఆయికి బాబాగారి ఆశీర్వాదములు ....................................... 120
37. ఆయినుంచి సూచనలు / సలహాలు ....................................... 123
38. బాబాగారి భక్తుడు మాట్లాడుతున్నారు అనే ప్రయాణము ....................................... 144
39. మా యొక్క ప్రయత్నానికి చేయూతనివ్వండి ....................................... 149
40. కృతజ్ఞతలు ....................................... 151
41. ఆయి మరియు మాష్టర్‌జీ నుంచి ఒక వినమ్రమైన విన్నపము ....................................... 157
42, ఆధ్యాత్మికము / వ్యక్తిగత ఎదుగుదల ....................................... 158

# 1. ముందుమాట

## శ్రీ సద్గురు సాయినాథుని పాద చరణాలకు

**ఒ**కరోజు యు.ఎస్.ఎ. నుంచి రాజా రంగారావుగారు ఫోన్ చేసి నిఖిల్ క్రిపలాని (Nikhil Kriplani), గోవావారు మాయి మీద ఇంగ్లీషులో ఒక పుస్తకం వ్రాసారని అది తెలుగులో అనువదించాలని కోరారు. నేను అంతకు ముందు ఆ పుస్తకం ఇంగ్లీషులో చదివాను. ఇది తెలుగులో వ్రాస్తే బాగుంటుందని అనుకొన్నాను. బాబాగారు నా మొర ఆలకించారేమో రాజా రంగారావుగారి ద్వారా తెలుగులోకి తర్జుమా చెయ్యమని ఆదేశించారు. రాజా రంగారావుగారు నాకు నిఖిల్ క్రిపలాని వ్రాసిన ఇంగ్లీషు పుస్తకం PDF పంపించడము జరిగింది. నా జన్మ ధన్యమైనట్టు నేను భావించాను. తెలుగులోని అనువదించాను, అనేకంటే బాబాగారే చేయించారనడం సబబు. దీనితో నా జన్మ ధన్యమైనట్లు భావిస్తున్నాను. ఈ అవకాశము ఇచ్చిన శ్రీ రాజా రంగారావుగారికి, మూల రచయిత నిఖిల్ క్రిపలాని గారికి కృతజ్ఞతలు.

సాయి పాదాలకు వినమ్రంగా నమస్కరిస్తూ

సాయి పాదరేణువు
**డా॥ ఓరుగంటి ప్రసాద్**

# 2. పరిచయము

**నా**కు తెలిసిన ఒక మిత్రురాలు గోవాలోని తాజ్‌మహల్ హోటల్‌లో మాస్టర్‌జీ పేరుతో ఒక అందమైన వయస్సు మళ్ళిన వ్యక్తి వున్నారని, వారు జ్యోతిష్యం బాగా చెబుతారని అన్నది. ఆ వ్యక్తికి తాజ్‌మహల్ హోటల్‌లో ఏమి పని అని అనుకొన్నాను. ఆవిడ వారి గురించి వర్ణిస్తుంటే మాల్గుడి రోజులు అనే సీరియల్ లోని సన్నివేశాలు గుర్తుకు వచ్చాయి.

నేను మాష్టర్‌జిని కలుసుకొని నా యొక్క జ్యోతిష్యం చెప్పించుకొన్నాను. వారిని కలవడం చాలా ఆనందకరంగా తోచింది. నాకు ఆర్.కె. నారాయణ గారు వ్రాసిన మాల్గుడి కథలు గుర్తుకు వచ్చాయి. నా యొక్క జోతిష్యం చాలా చక్కగా చెప్పారు. మరల నాకొక రోజువారి యొక్క అపాయింట్‌మెంట్ ఇవ్వమని, మా తల్లిగారి జ్యోతిష్యం గురించి చూపిస్తానని చెప్పాను.

మా అమ్మగారికి జ్యోతిష్యం చెబుతూ వారు తన శ్రీమతి చాలా సాయి భక్తురాలని, మరియు 5 సంవత్సరాల వయస్సు నుంచి ఆమెకు కలల ద్వారా సాయిబాబా యొక్క అనుభూతిని పొందుతున్నారని చెప్పారు. నాకు అప్పటికి సాయిబాబా గురించి బాగా తెలియకపోయినా, ఆయి గురించి తెలుసుకోవాలని కుతూహలం కలిగింది.

నేను ఆయిని కలుసుకోవచ్చా అని మాష్టర్‌జీని అడగగా ముందు ఆమె యొక్క అనుమతి తీసుకోవాలని, ఎక్కువగా మాట్లాడరని, ఒంటరిగా వుంటారని చెప్పారు. ఒక జీవించియున్న సాధువుని కలియడం నా జీవితంలో మొదటిసారి.

ఒక వారం తరువాత అమ్మాజీని, వారి ఇంట్లో కలుసుకోవడం జరిగింది. వారి ఇంటి నిండా బాబాగారి ఫోటోలు వున్నాయి. వారు చాలా నిరాడంబరంగా వున్నారు. మరియు నా మనస్సుకు ప్రశాంతత లభించింది. నాకు కొంకిణిగాని, మరాఠిగాని సరిగా రాదు అందువలన మాష్టర్‌జీ నాకు ఆవిడతో మాట్లాడి నప్పుడు సహకరించారు.

ఆయి గారి వద్ద ఆశీర్వాదము తీసుకొని బయలుదేరాను. గత రెండు సంవత్సరాలుగా ఆయిగారిని కలుసుకోవడం వారి భక్తి పట్ల ఆకర్షితుడిని అయ్యాను. ఈసారి ఆమె తన జీవితంలో బాబాతో జరిగిన అనుభవాలు చెప్పారు. నేను కూడా నా అనుభవాలు వారితో పంచుకోవడం జరిగింది. నా ఆధ్యాత్మిక గురువు మరియు మిత్రుడు గౌతమ్ ఆయి గురించి వ్రాయమని చెప్పారు. దీని వలన, సర్వులకు బాబాగారి యొక్క లీలలు ఈమె ద్వారా తెలియపరచవచ్చని చెప్పారు.

ఈ పుస్తకంలోని ప్రధానమైన అధ్యాయాలలో ఆయిగారి జీవితంలో బాబాగారు చూపించిన అద్భుతమైన లీలలు వ్రాయడం జరిగింది. దీనిని బట్టి బాబాగారు, తన భక్తుల యొక్క యోగక్షేమాలు పట్ల ఎంత కరుణ చూపిస్తున్నారో, మనల్ని ఎలా నడిపిస్తున్నారో అర్థమవుతుంది. ఆమె చెప్పిన కాలజ్ఞానము, అన్ని జరిగితీరాయి. కాని ఆమె అవి అంతా బాబాగారికే చెందుతాయి అంటారు.

ఇక మాష్టరుజీ గురించి చెప్పవలసివస్తే, మొదట్లో ఆయన సాయిభక్తుడు కాడు కాని ఆయితో వివాహం అనంతరము వారికి బాబాపట్ల అత్యంత భక్తి విశ్వాసాలు కలిగాయి అని వారి నాన్నగారు నాకు చెప్పారు. వారి

నాన్నగారు బాబాగారి యొక్క ఆశీస్సులు పొందిన వ్యక్తి. వారి తండ్రిని బాబా, ఆస్తమా నుంచి ఎట్లా విముక్తి కలిగించారో నాకు చెప్పారు. మాష్టరుజీ ఒక స్కూలు టీచరు, మరియు సాయంత్రము వేళ జ్యోతిష్యం చెప్పేవారు. పదవీ విరమణ అనంతరము మొత్తము వారు జ్యోతిష్యము చెప్పడం మొదలు పెట్టారు.

ఆయిని కలిసిన మొదటి రోజుల్లో ఆమె చెబుతున్న అనుభవాలు వింటుంటే నేను నిశ్చేష్ఠుడ నయ్యేవాడిని. తరువాత నా సొంత అనుభవాలు కూడా తర్వాత వివరిస్తాను.

ఇది బాబాగారితోను, ఆయితోను మొదటి అనుభవంగా మీ ముందు వుంచుతున్నాను.

# 3. దసరా హెచ్చరిక

నేను నా మిత్రుడు గుజరాత్‌లోని మా గురువుగారి ఆశ్రమానికి వెళదామని నిర్ణయించుకొని, విమానాశ్రయానికి వెళ్ళే ముందు ఆయిని మరియు మాష్టర్‌జీని కలుసుకొని వారి ఆశీర్వాదములు తీసుకొన్నాను.

నాకు రోజులు, వారములు గుర్తుపెట్టుకొనే అలవాటు లేదు. మాయి ఏదో చెబుతుండగా మాష్టర్‌గారు వారికి విమానానికి సమయం అవుతుంది తొందరగా వెళ్ళని అని అన్నారు.

మీరు దసరాకి తప్పనిసరిగా ఇక్కడ వుండాలి అని మాయి అనడము నాకు గుర్తు. ఈ మాటలు ఒకసారి కాదు రెండు మూడు సార్లు అన్నట్లు గుర్తు. మేము బయలుదేరే ముందు మాష్టర్‌జీ వద్ద విభూది తీసుకొని బయలుదేరాము. నాకు దసరా ఎప్పుడో గుర్తులేదు.

మేము గుజారాత్‌లోని గురూజీ ఆశ్రమము చేరాము. మాకు సమర్థులైన గురువుగారు, సన్యాసి అయిన సిహోర్‌కి చెందిన శ్రీదర్మదాస్ బాబా వద్ద కొన్ని రోజులు గడపడం ఒక విధమైన అవకాశంగా భావించాను.

మా అమ్మగారితో రోజు ఫోన్లు మాట్లాడుతున్నాను. ఆమె వృద్ధురాలైన తల్లి మరియు అత్తగారిని గోవాలోని తన ఇంట్లో వుంచుకొని వారి యొక్క

యోగక్షేమాలు చూసుకుంటున్నది.

కొన్ని రోజుల తరువాత అమ్మ నాకు ఫోన్ చేసి అత్తయ్య ఆరోగ్యం బాగా లేదని, ఆవిడతో మాట్లాడితే సంతోషిస్తుందని చెప్పింది. అత్తయ్యకు అజీర్ణ రోగము వుంది మరియు తరచుగా వాంతులు, వికారము రావడము మరియు ఇంట్లో వున్న మందులుతో నయమవడం మామూలే. ఆమె ఒకటి రెండు రోజుల్లోనే కోలుకుంటుందని అమ్మ చెప్పింది.

ఒక రోజు సాయంత్రము నేను ఆశ్రమంలో ధ్యానంలో వుండగా నా ఫోను ఒకసారి చూడాలని అనిపించింది. నా మనస్సుని సమాధానపరచుకొని మేడమీదకి వెళ్ళి ఫోనులో చూడగా, అత్తయ్య చనిపోయింది, వెంటనే ఫోను చెయ్యమని అమ్మ మెసేజ్ పెట్టింది.

ఆ మెసేజ్ చదువుతున్నంతసేపు, నా మనస్సుకి శాంతి అనిపించింది. ఆమె ప్రశాంతంగా వెళ్ళిపోయిందని నేను అనుకొన్నాను. తరువాత అమ్మ కూడా అదే రూఢి పరిచింది. నాకు వెంటనే ప్రయాణ సదుపాయాలు లేక మరుసటిరోజు గోవా వెళ్ళాను. అప్పటికే మా బంధువులు బొంబాయి నుండి గోవా చేరుకొన్నారు.

నేను భావనగర్ విమానాశ్రయానికి చేరుకొన్నప్పుడు ఆ రోజు దసరా అని, ఆయి ఆ రోజు దసరానాడు ఇక్కడ వుండాలని అనే మాటలు గుర్తుకు వచ్చాయి. నేను ఇంటికి వెళ్ళాక అత్తయ్య అంత్యక్రియలు శాంతియుతంగా జరిగాయి మరియు అత్తయ్య చాలా శుభమైన రోజు చనిపోయారని పురోహితుడు చెప్పారు. దసరావంటి శుభప్రదమైన రోజున బాబా దేహ త్యాగము చేశారని తలంపురాగానే నాకు స్పష్ఠత చేకూరింది.

ఈ విషయమై ఆయితో ప్రస్తావించగా చిన్న చిరునవ్వు నవ్వి, ఈ రోజున నువ్వు ఇక్కడకు రావాలని బాబా కోరిక అని ఇది ఒక శుభ శకునము మరియు ప్రోత్సాహకరమైన విషయము అని చెప్పారు.

తను చేసే ప్రతిచర్య బాబావారిదేనని తనకు ఏమి తెలియదని ఆయి చెప్పేవారు. ప్రతివారితోను ఆయి, తల్లిని ప్రేమించినట్లే, బాబాని ప్రేమించమని వారి మీద ఆధారపడమని, వారితో బంధుత్వము ఏర్పరుచుకోమని చెప్పేవారు. ఆమె అప్పుడు చెప్పినదే మనము ఇప్పుడు ఆస్వాదిస్తున్నాము.

తరువాత అధ్యాయములలో మాష్టర్‌జీ మరియు ఆయి యొక్క తొలిజీవితపు అనుభవాలు, వారు భార్యభర్తలు ఎట్లా అయ్యారో, బాబాగారి దయవలన వారి జీవితాలు ఎలా పెనవేసుకొన్నాయో తెలుసుకుందాము.

# 4. బాబా ఒడిలో పసిపాపగా ఆయి

తన అత్తయ్య ఇంటిలో ఆయి బాబాగారి విగ్రహము చూసింది. సాయిబాబా చాలా చమత్కారాలు చేస్తారని వారి యొక్క ఆశీర్వాదము తమకు లభించాయని చెప్పారు. అత్తయ్య ఇంటికి వెళ్ళి బాబాగారి కథలు వినడానికి ఆయి ఉత్సాహం చూపేవారు.

కొద్దికాలము తరువాత ఆయికి ఎవరో ప్రార్థనా పుస్తకం ఒకటి ఇచ్చారు.

ఆయి ఇంటిప్రక్కన అనసూయ అనే ఆమె వుండేవారు. ఒక్కొక్కసారి ఆమె తీవ్రమైన షాకుకి గురి అయ్యి మాట్లాడటం మానివేసారు. ప్రతివారిని తిట్టడం, కోపంగా అరవడం మొదలుపెట్టారు. చాలామంది డాక్టర్లకి చూపించినా ప్రయోజనం లేకపోయింది. అనసూయ చెల్లెలు, ఆయి మంచి మిత్రులు. వారు ఇద్దరు కలిసి తమ వద్దనున్న బాబా పుస్తకాన్ని చేతిలో పట్టుకొని అనసూయ నుదురుకి తగిలిస్తే ఆమెకు నయమవుతుందని ఆలోచించారు. ఆమె నుదుటిమీద సాయిబాబా పుస్తకాన్ని వుంచారు, కాని ఆమె ఇంకా రెచ్చిపోయి వారిని దగ్గరకు రానివ్వలేదు. సాయిరాం మంత్రాన్ని తమతో పాటే ఉచ్చరించమని ఆమెకు వాళ్ళు చెప్పారు.

వీరిద్దరూ గట్టిగా సాయిరాం అని ఉచ్చరించసాగారు. వీరికి భక్తి అంటే

పెద్దగా తెలియదు. కాని ఈ మంత్రాన్ని ఉచ్చరిస్తే బాగుపడుతుందని, వీరి అమాయకపు ఆలోచన.

తరువాత అనుకోని సంఘటన జరిగింది. ఈ యొక్క నామము వినగానే అనసూయ స్పృహతప్పి పడిపోయింది. ఈలోగా అనసూయ తల్లి పరుగెత్తుకుంటూ వచ్చి ఏమి చేసారని అడిగింది. మేము ఏమి చేయలేదు, నామజపము చేసామని, ఈలోగా ఆమె స్పృహతప్పి పడిపోయిందని చెప్పారు. అనసూయ తన తల్లివైపు చూస్తూ, పెన్ను, పుస్తకం తెమ్మని చెప్పింది ఆ గదిలో అందరూ ఏమి జరుగుతుందో అని చూస్తున్నారు. నువ్వు చెప్ప లేకపోతున్నావు కాబట్టి బాబాగారి పేరు వ్రాయి అని ఆయి అనసూయతో అంది.

అనసూయ పెన్నుతో 'S' అనే అక్షరాన్ని మరాఠీలో చాలాసార్లు రాసింది. ఆమె చాలా సార్లు ప్రయత్నించింది కాని, అంతకంటె ఎక్కువ రాయలేకపోయింది. కొంచెము సేపు ఆగి మళ్ళీ వ్రాయమని ఆయి చెప్పింది. తరువాత ఆమె 'Sa' అని వ్రాసి తరువాత పూర్తిగా 'Sai' అని వ్రాసింది. అందరూ ఆనందపడ్డారు. ఆయికి, బాబాగారి యొక్క అద్భుతంతో మొదటి పరిచయము. కొద్దిరోజులలోనే ఆమె మామూలు మనిషి అయ్యి మాట్లాడటం మొదలుపెట్టడమే కాక, ఆవిడ కాలేజి విద్య పూర్తి చేసుకొని మామూలు జీవితం గడపసాగింది. బాబాగారి యొక్క చమత్కారాలు మొదటిసారిగా, ప్రత్యక్షంగా చూసింది. ఈ సంఘటనతో ఆయికి బాబాయందు విశ్వాసము మరియు అంకితభావనకి బీజాలు పడ్డాయి.



ఆయి పూజించే బాబాగారి ఫోటో

# 5. ప్రప్రథమ దైవసాక్షాత్కారం

ఆయి చిన్నతనం మాల్వాన్‌లో గడిచింది. అక్కడే ఆమె తల్లిని చూసుకుంటూ స్కూలుకి వెళ్ళేది.

ఆ శివరాత్రినాడు అందరిలాగానే 10 సంవత్సరాల వయస్సు గల ఆయి ఉపవాసంతో వుంది. ఆ సాయంత్రము బీచ్‌లో నడుస్తుండగా, ఆమెకు ఆమె మిత్రురాలికి శివపార్వతుల దర్శనము అయ్యింది. ఆయి ఆశ్చర్యానికి గురయ్యి అందరితోను శివపార్వతులను సజీవంగా చూసామని చెబుతుంది. ఆమెకు, ఆమె మిత్రురాలికి తప్ప, ఎవ్వరికి శివపార్వతుల దర్శనం కాలేదు.

ఆ యొక్క శివపార్వతుల దృశ్యం వైపు చూస్తూ నడుస్తున్నారు కాని, వారిని చేరుకోలేక పోతున్నారు. వాళ్ళు రెండు చేతులు జోడించి, శివశివ శంకర పార్వతీ అని పాడుతూ ఆ దృశ్యాన్ని అనుసరించసాగరు.

వాళ్ళు ఆ దృశ్యాన్ని రోడ్డు వెంట పట్టుకోవాలని చూసారు. కాని కుదరలేదు. అది క్రమేణా సూర్యుని కిరణాలలో కలిసి అనంత ఆకాశంలోనికి వెళ్ళిపోయింది.

తన స్నేహితురాలు శివ భక్తురాలు అవ్వడం వలన ఆ దృశ్యం కనపడింది అని ఆయి అనుకొంది. కాని ఆయి వల్ల తనకు ఆ దృశ్యం

కనపడింది అని ఆమె స్నేహితురాలు అనుకొంది.

ఇది ఆయికి మొదటిసారి భగవంతుని యొక్క అనుభవము. దీని తరువాత బాబాతో, ఆయికి అనుబంధము పెరిగింది. బాబా శివస్వరూపము అని ఆయి నమ్మకం.

# 6. బాబాగారి ఆశీర్వాదం పొందిన మాష్టర్‌జీ పూర్వీకులు

చిన్నతనము నుంచి బాబాగారి ఆశీర్వాదము, అనుభవములుపొందిన ఆయి వలనే మాష్టర్‌జీ తండ్రి మరియు తాతగారు, బాబాగారు సశరీరులై వుండగా వారిని దర్శించి వారి యొక్క ఆశీర్వాదము పొందారు. ఈ విధంగా మాష్టర్‌జీకి బాబాగారితో అనంత సంబంధము వుంది.

1910 సంవత్సరము నాటికి బాబాగారిపేరు విశ్వవిఖ్యాతమై, అనేక మంది భక్తులు షిర్డీ వెళ్ళసాగారు, వారిలో మాష్టర్‌జీ తండ్రి ఒకరు.

వీరు బాబాగారి దర్శనానికి, ద్వారకామాయి వెళ్ళినప్పుడు చిలుము పీలుస్తూ కూర్చునివున్న బాబాగారి చుట్టూ వలయంలా భక్తులు గుమిగూడి వున్నారు. (పొగాకు త్రాగడానికి ఉపయోగించే చిన్న మట్టిగొట్టం). మాష్టర్‌జీ తండ్రిగారిని తొమ్మిది రూపాయలు అడిగి, బాబాగారు చిలుము ఇచ్చి త్రాగమన్నారు.

మాష్టర్‌జీ తండ్రి అనుకోని పరిణామానికి తికమకపడ్డారు, ఎందుకంటే వారికి పొగత్రాగడం అలవాటు లేదు. చుట్టు ఉన్న భక్తులు చిలుము త్రాగమని చెప్పారు. లేకపోతే బాబా బాధపడతారని చెప్పారు.

మాష్టర్‌జీ తండ్రి అమాయకంగా ఆ చిలుము తీసుకొని త్రాగిన వెంటనే విపరీతమైన దగ్గు వచ్చింది. ఆయనకి చిన్నప్పటి నుంచి ఆస్తమా వుంది. అందువలన, ఈ చిలుము త్రాగడం వలన ఆపుకోలేని దగ్గు వచ్చింది

ఇది చూసి బాబాగారు అతని వీపు మీద కొట్టగానే దగ్గు ఆగిపోయింది. తరువాత జరిగినది ఒక వింత, ఎందుకంటే వారికి తరువాత ఎప్పుడు దగ్గురాలేదు.

మాష్టర్‌జీ యొక్క తాతగారు ఈ యొక్క వింతను విని తనుకూడా వెళ్ళి బాబాగారి దర్శిద్దామని అనుకొన్నాడు. వీరి మొదటి దర్శనంలోనే బాబాగారు వీరిని ఆశీర్వదించి ప్రసాదము ఇచ్చారు. మాష్టర్‌జీ తాతగారు గొప్ప భగవత్ భక్తుడని బాబాగారు అన్నారు. (భగవద్గీత పారాయణం మరియు బోధనలో నిమగ్నమైనవారిని ఇలా పిలుస్తారు) ఇది ఆయనకు గొప్ప సత్కారము.

బాబాగారి ఆశీర్వాదము తీసుకొన్న క్రమంలో మాష్టర్‌జీ తాతగారికి ప్రమోషన్ వచ్చింది. నాసిక్ జిల్లాకు డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులు అయ్యారు. (మహారాష్ట్రలో షిర్డికి దగ్గరగా, నాసిక్ పెద్ద పట్టణం) అది అప్పట్లో చాలా గౌరవప్రదమైన పదవి.

బాబాగారి దర్శనము తరువాత, మాష్టర్‌జీగారి తండ్రి బాబా వద్దకు వెళ్ళి తనకు ఉపదేశము ఇవ్వమని కోరగా, నీకు ఇంతకుముందే ఉపదేశము ఇవ్వబడినది మరల ఎందుకు అని బాబా అన్నారు.

మాష్టర్‌జీ తండ్రి తికమకపడ్డారు. మొదట్లో బాబాగారి మాటలకు అర్థము తెలియకపోయినా, పూర్వము జరిగిన ఉదంతము గుర్తుకు

తెచ్చుకొని, బాబాగారి సర్వవ్యాపకతకు విధేయుడైనాడు.

వీరికి 12 ఏళ్ళ వయస్సులో కృష్ణానదిలో తన మిత్రుడితో స్నానము చేస్తున్నాడు. వారు నది నుంచి బయటకు వస్తుండగా ఒక సాధువు వచ్చి వీరి చెవిలో మంత్రోచ్ఛారణ చేసాడు, ఇది ఒక రకమైన ఉపదేశము / దీక్ష. కాలక్రమేణా, అతను ఈ ఉదంతాన్ని, బాబాగారు గుర్తు చేసేదాక మర్చిపోయాడు.

బాబాగారు సశరీరులుగా వున్నప్పుడు వారి దర్శనము చేసుకొన్న మాష్టర్‌జీ తల్లిదండ్రులు, మరియు తాత, మామ్మగారు చాలా అదృష్ట వంతులు. వీరు జామ్‌ఖాండికి (కర్ణాటకలో దక్షిణప్రాంతంలో ఒక పట్టణం) మకాము మార్చిన తరువాత కూడా బాబాను దర్శిస్తూనే వున్నారు. ఇది మహారాష్ట్రలోని వీరి స్వగ్రామము అంటే పూర్వీకుల స్థలము.

కాని వీరి బంధువులు, చాలామంది అప్పట్లో బాబా పూజకు వ్యతిరేకించారు. ఎందుకంటే వీరు సనాతన హిందు బ్రాహ్మణులు. మరియు అప్పట్లో బాబాను ఒక ముస్లిము ఫకీరుగా భావించేవారు. మాష్టర్‌జీ తాతగారు తన చివరి శ్వాస వదిలిపెట్టేవరకు, వీరి మాటలను లెక్కచేయక, బాబాగారి ఫోటోను ఒక సూటుకేసులో పెట్టుకొని, ప్రార్థన చేసేవారు.

మాష్టర్‌జీ చిన్నబాలుడిగా ఉన్నప్పుడు పసితనంతో, దాపరికం లేకుండా, ఈ ముసలి అతను ఎవరు? ఇతనిని ఎందుకు పూజిస్తున్నారని అడిగాడు. వీరి నాన్నగారు చాలా సౌమ్యులు. కాని ఇతని ప్రశ్న విని చాలా కోప్పడ్డారు. వారు మాష్టర్‌జీని సరిదిద్ది, చాలా గట్టిగా, గంభీరంగా వీరిని ముసలివాడని పిలవవద్దు. వీరు భూమి మీదకు వచ్చిన అవతార పురుషులు.

ఒకరోజు నీ ప్రపంచము అంటే వీరి నామము చుట్టూ తిరుగుతుందని గట్టిగా చెప్పారు.

కాలక్రమేణా, మాష్టర్‌జీ తండ్రి మాటలు నిజమయ్యాయి. ఎందువలన అంటే, వీరు ఆయిని వివాహము చేసుకొన్న తరువాత మాష్టర్‌జీ జీవితం మొత్తము బాబాగారి చుట్టూ తిరగసాగింది. వీరివద్దకు జ్యోతిష్యం చెప్పించు కొనడానికి వచ్చినవారికి, బాబాగారి మహిమలు, మరియు ఆయి అనుభవాలు చెప్పి, వారిలో అనేక మంది భక్తులను ఉత్తేజపరిచి బాబాగారి పథంలో నడిపించారు. బాబాగారి వారి నామాన్ని ఖండంతరాలు వ్యాపింప చేసారు.

# 7. మాష్టర్‌జీ / ఆయిల వివాహము

బొంబాయిలోని లా కాలేజీలో సొంత ప్రాక్టీసు పెట్టుకుందామని మాష్టర్‌జీ చేరారు.

మాష్టర్‌జీకి వారి తాతగారంటే గొప్ప ప్రేమ. వారి యొక్క ఫోటో, మాష్టర్‌జీ జేబులో వుండేది. తాతగారు చనిపోయిన తరువాత వారు బాగా కృంగిపోయారు. అతడు ఉద్యోగంలో చేరితేకాని, ఆ కృంగుబాటులోంచి బయటకు రాడని కుటుంబసభ్యులు తలిచారు. చాలా ఉద్యోగాలు చేశారు కాని మాష్టర్‌జీ దేనియందు స్థిరంగా ఉండలేకపోయారు. దేనిలోను శ్రద్ధ చూపలేదు.

కొన్ని నాటకీయపరిణామాల తర్వాత కొల్హాపూర్ వెళ్ళారు. అక్కడ నుంచి మాల్వాన్ పంపబడ్డారు. అక్కడ ఇంగ్లీషు టీచరుగా ఉద్యోగం దొరికింది. అక్కడ వుండడానికి స్థానం దొరికాక తన యొక్క ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించారు. కాని తాతగారి స్మృతుల నుంచి బయటపడ లేకపోయారు.

మాష్టర్‌జీ జ్యోతిష్యం చూస్తారని బాగా ప్రచారం జరిగింది. ఒక ఉదయం మాష్టర్‌జీ స్కూలు ఎదురుగా వున్న ఇంటినుంచి ఒక వ్యక్తి వచ్చి

తమ కుటుంబసభ్యుల జాతకం చూడమని చెప్పాడు. ఆ రోజు మధ్యాహ్నం వారి ఇంటికి వస్తానని మాష్టర్‌జీ చెప్పారు.

ఆ ఇల్లు చాలా పెద్దది. వారు చాలా ధనవంతులు, మరియు జీడిపప్పు విదేశాలకు ఎగుమతి చేసే వ్యాపారం వారిది.

వారు 5 గురి జాతకచక్రాలు ఇచ్చారు. వారంతా మాష్టర్‌జీ ఏమి చెబుతారనే విషయంపై ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

మాష్టర్‌జీతో పాటు ఆ ఇంటి పెద్దావిడ ఒంటరిగా కూర్చొని, ఈ వ్యక్తి వివాహము ఎప్పుడు అవుతుంది అని అడిగింది.

అప్పటికే తాతగారు ఆలోచనలతో, స్థిమితంగాలేని మాష్టర్‌జీ రెండు నెలలో అయిపోతుంది అని చెప్పారు.

ఆమె ఆశ్చర్యంగా అమ్మాయి వివాహం రెండు నెలల్లో అవుతుందా నువ్వు నిజం చెబుతున్నావా అని అడిగింది.

తాయి, ఈ విషయం ఎందుకు రెట్టించి అడుగుతున్నారు. ఏదైనా సమస్య అని మాష్టర్‌జీ ఆశ్చర్యంగా అడిగారు.

లేదు, మళ్ళీ ఒకసారి జ్యోతిష్యం చూడండి అని ఆవిడ అన్నారు.

తాను చూసిన అమ్మాయి వయస్సు 43 సంవత్సరాలు అని చూసుకొని మాష్టర్‌జీ కొంచెం నిరుత్సాహపడ్డారు.

తాను అన్న మాటలకు తన జ్యోతిష్యం మీద నమ్మకంతో మాష్టర్‌జీ నిర్భయంగా, ఈ అమ్మాయికి 60 ఏళ్ళుకాదు, 70 ఏళ్ళు వచ్చిన వివాహము అవుతుందని ఘంటాపథంగా చెప్పారు.

వారి మాటలకు ఆనందపడి ఆమె టీ మరియు బిస్కెట్లు తీసుకొనమని చెప్పి, లోపలికి వెళ్ళిపోయింది. కొన్ని నిమిషాల తర్వాత ఒక అమ్మాయి టీ బిస్కెట్లు తీసుకొని గదిలోకి వచ్చింది.

ఆ గదిలో ఇద్దరే వున్నారు. ఆ క్షణంలో జీవితంలో మార్పు జరిగే ఒక అద్భుత సంఘటన జరిగింది. ఆమె చేతులు పట్టుకొని నన్ను పెళ్ళి చేసుకొంటావా అని మాష్టర్‌జీ అడగగా ఆమె అలాగే అని చెప్పి ఆ గదిలోంచి వెళ్ళిపోయింది.

ఇలా ఎందుకు జరిగిందో మాష్టర్‌జీకి అర్థం కాని అమోమయ పరిస్థితిలో ఉన్నారు.

మాష్టర్‌జీ జ్యోతిష్యం ప్రకారం ఆ అమ్మాయికి రెండు నెలల్లో పెళ్ళి అయ్యింది.

మాష్టర్‌జీకి పశ్చాత్తాపం కలిగి ఆ అమ్మాయిని కలిసి తను చేసిన తప్పుకు క్షమాపణ చెబుదామని అనుకొన్నారు. ఆమెను అనుకోకుండా మరుసటి రోజు మార్కెట్టులో కలిసారు. నిన్న ఏమి జరిగిదో తనకు తెలియదు. జరిగిన దానికి మిమ్మల్ని క్షమాపణలు కోరుకొంటున్నాను అని చెప్పారు.

మీరు రాకముందే ఒక ముసలి ఆయన కలలో కనపడి నా మనవణ్ణి జాగ్రత్తగా చూసుకోమని చెప్పారు అని ఆయి అన్నారు.

ఇది విని మాష్టర్‌జీ భయపడి తన పర్సులో వున్న తాతయ్య ఫోటో ఆయికి చూపెట్టగా, తన కలలో కనపడింది ఆయనే అని చెప్పారు. ఈ సంఘటనకు ముందే ఆయికి పెళ్ళి చేయాలనుకొన్నారు కాని, ఆ వ్యక్తి


యొక్క గుణం మంచిది కాదని విరమించుకొన్నారు. నువ్వు మంచి అవకాశము వదులుకొన్నావని ఆయి మిత్రులు విమర్శించారు. లేదు, నాకు మంచి అవకాశము వస్తుంది అని ఆమె చెప్పారు. ఆ విధంగానే మాష్టర్‌జీ రెండు వారాల తర్వాత కలిసారు.

ఆయి యొక్క ఫోటోను వారి నాన్నగారికి పంపించి జరిగినదంతా వ్రాసారు. మీనా బాబాగారి గొప్ప భక్తురాలు. అంతా మంచి జరుగుతుంది. మీ అమ్మ అనుమతి చూడకుండా వెంటనే పెళ్ళి చేసుకో అని ఉత్తరం వ్రాశారు.

పెళ్ళిచేసుకోవడానికి మందు మాష్టర్‌జీకి ఆయి రెండు షరతులు పెట్టారు. ఒకటి మతితప్పిన తల్లి ఎప్పుడు తనతోనే వుంటుంది అని, రెండవది జీవితంలో అన్ని విషయాలలో కంటె బాబాకి మొదట ప్రాధాన్యత వుంటుందని చెప్పారు.

మాష్టర్‌జీ ఆనందంతో మాయి పెట్టిన రెండు షరతులు మనస్ఫూర్తిగా ఒప్పుకున్నారు. వారి పెళ్ళి, వారు కలుసుకున్న ఒక సంవత్సరము తరువాత జరిగింది.

మాష్టర్‌జీ ఈ కథ చెబుతున్నప్పుడు శ్రోతలు అంతా అబ్బురపోయారు. మాష్టర్‌జీకి ఆయిపేరు, కులం, వయస్సు, కుటుంబం గురించి తెలియదు. ఇది అంతా బాబాగారి ఆశీర్వాదంతో ముందుగా నిర్ణయించబడిన వివాహము.



మాష్టర్‌జీ తాతగారి ఫోటో – ఇది ఎప్పుడూ ఆయన వెంటే వుండేది.

# 8. ఆయి శిరిడీకి మొదటిసారి ప్రయాణం మరియు బాబాగారి మేలుకొలుపు

1972లో మొదటిసారి ఆయి షిర్డి యాత్ర చేసారు. చిన్నప్పటి నుంచి ఆమెకు బాబాతో అనుబంధము వున్నను, ఆమె ఎదుర్కొన్న పరిస్థితులు, సవాళ్ళు, ఆమె షిర్డియాత్రకు ప్రతిబంధకముగా నిలిచాయి.

మాస్టర్‌జీ అంతకు ముందు షిర్డి వెళ్ళినసూ, కొంత పైకము బ్యాంకు నుంచి అప్పుగా తీసుకొని, కుటుంబంతో పాటు షిర్డి వెళ్ళారు.

గోవా నుంచి పూణేకు బస్సు వున్నది అనే విషయము తెలియక, వారు బెల్గాం వెళ్ళి అక్కడ నుంచి ట్రెయిన్‌లో పూణే వెళ్ళారు. పూణే నుంచి షిర్డికి బస్సు వున్నదనే విషయము వారికి తెలుసును.

రైల్వే స్టేషనుకి $1^1/_2$ కి.మీ. దూరంలో వున్న అతి చవకైన అంబా వసతి గృహంలో దిగారు. అంతా ఖాళీగా వుండటంతో వారు సుఖంగా అక్కడ వున్నారు. తాము మరుసటిరోజు పూణే మీదుగా షిర్డి వెళ్ళుతున్నామని మేనేజరుకి, సెక్యూరిటీ గార్డుకి చెప్పారు. పూణేకు వెళ్ళే ట్రెయిన్ ఉదయము 4 గంటలకు వున్నదని అందువలన వారు అర్ధరాత్రి బయలుదేరి వెళ్ళడము

మంచిదని వారు సూచించారు. వారి వద్ద గడియారము లేకపోవడముతో ఎవరైనా వచ్చి తమ తలుపుతట్టి తమని లేపమని చెప్పారు.

వారు గోవానుంచి వచ్చిన ప్రయాణపు బడలికతో ఆదమరచి నిద్ర పోయారు. సరిగా అర్ధరాత్రి సమయంలో పెద్దగా బేబి! లెగు! సమయము అవుతుంది అని అరచినట్లు అనిపించింది. తలుపు తట్టిన శబ్దము లేదు. ఆమె హఠాత్తుగా లేచి చూడగా సమయము ఉ॥ 3.15 ని॥లు అయ్యింది.

ఆయి, వెంటనే మాష్టర్‌జీ మరియు పిల్లలను లేపి, హడావుడిగా తయారు అయ్యి స్టేషనుకి వెళ్ళారు. మాష్టరుజీకి టీ త్రాగాలని కోరిక కలగగా, ట్రెయిన్ సమయము దాటి పోతుంది తరువాత త్రాగండి అని అన్నారు. వాళ్ళు టాంగా తీసుకుని స్టేషనుకి బయలుదేరారు. వాళ్ళు ఆ హొటలు వదలి వెళ్ళినపుడు, అక్కడ వున్న సెక్యూరిటీ గార్డుని ప్రక్క గదిలో ఎవరైనా వున్నారా అని ప్రశ్నించగా ఆ గది ఖాళీగా వుందని చెప్పాడు. అది బాబాగారి పిలుపు అని ఆయికి తెలుసు.

మాష్టర్‌జీ వెళ్ళి టిక్కెట్లు తీసుకొన్నాక స్టేషను మాష్టరు, ట్రెయిన్ బయలుదేరుతుంది తొందరగా వెళ్ళండి అని చెప్పారు. వాళ్ళకి విజిల్ వినిపించింది. కాని, వారు ట్రెయిన్ ఎక్కాక అది కదిలింది.

వాళ్ళు ట్రెయిను ఎక్కి, సమాధానపడిన తరువాత అంత అర్ధరాత్రి బాబా కాక ఎవరు తమల్ని అంత నిద్రలో లేపుతారు అని అనుకొన్నారు. ఎందుకంటే ప్రక్కన వున్న గదులు ఖాళీగా వున్నాయి. తప్పకుండా బాబాయే తమని నిద్రలేపారని, లేకపోతే ట్రెయిన్ వారికి తప్పిపోయేదని అనుకొన్నారు.

దీపావళి మొదటిరోజు అయిన అమావాస్యనాడు ఉ॥ 2.00 గంటలకు

షిర్డి చేరుకున్నారు. గుడికి ఎలాగ వెళ్ళాలి అని అనుకొనే సమయంలో, ఒక ముసలి అతనిని గుడికి దారి అడగగా, గట్టిగా కీచు గొంతుతో అరుస్తూ, నేను ఎవరో నీకు తెలియదా, నేను ఇక్కడే మీ గురించి చూస్తున్నాను ఈ దారిన వెళ్ళండి అని అన్నాడు.

ఈ పెద్ద అతను ఎవరు, ఈ విధంగా అసహ్యంగా మాట్లాడుతున్నాడని ఆయి అనుకొంది. అందులో ఏదో విషయము వుందని ఆమెకు ఆ సమయంలో తట్టలేదు. వారు కొంచెము ముందుకు వెళ్ళి వెనక్కి చూడగా ఆ వ్యక్తి కనపడలేదు. పిల్లలు అది దెయ్యము అని అనగా కాదు బాబావారు అని ఆయి చెప్పారు. వారు, బాబా చెప్పిన మార్గంలో వెళ్ళి, విశ్రాంతి తీసుకొనడానికి ఒక గది దొరికింది. వారికి మరుసటి రోజు బాబాగారి దివ్యమైన దర్శనము దొరికింది.

ఈ యొక్క ఉదంతం బాబాగారి సూక్తిని ఈ విధంగా గుర్తు చేస్తున్నాయి.

*“నన్ను ఆశ్రయించువారిని, నన్ను శరణుపొందువారిని, నిరంతరము రక్షించడమే నా కర్తవ్యం.”*

# 9. ఆశ్చర్యకరమైన తిరుగు ప్రయాణం

షిర్డిలో వుండగా ఆయి మోకాలి చిప్పకి దెబ్బతగిలి చాలా తీవ్రమైన నొప్పితో బాధపడుతుండేది. మోకాలిచిప్పకి కట్టుకట్టుకొని, అలాగే బాధతో షిర్డిలో తిరిగింది. ఆ నొప్పి పూణే వచ్చే వరకు వుంది.

ఆయి గారిది ఎవ్వరిని నొప్పించే మనస్తత్వం కాదు. అందుకనే ఆ నొప్పి గురించి మాష్టర్‌జీకి కూడా చెప్పకుండా తనే భరించింది.

మాష్టర్‌జీ తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు కొన్నారు. కాని ఆయి కాలి నొప్పి చూసి ప్రయాణము వాయిదా వేసి పూణేలోనే వుందామని చెప్పారు. తమ దగ్గర ఇక్కడ వుండటానికి మరియు కొత్తగా టిక్కెట్లు కొనడానికి కావలసినంత డబ్బులు లేవని ఆయికి తెలుసును, అందుకనే మనము వెళదామని అన్నారు.

గోవా వెళ్ళవలసిన ట్రెయిన్ రాత్రి 8.00 గంటలకి ఫ్లాట్‌ఫారము మీదికి వచ్చింది. అప్పటికే ట్రెయిన్ చాలా రద్దీగా వుంది. వీరికి స్థలము దొరకలేదు మరియు ఫ్లాట్‌ఫారమ్ మీద అంతా తిరిగారు కాని నొప్పితోను, పిల్లలతోను ట్రెయినులోనికి ప్రవేశించడానికి వీలులేకపోయింది. చివరికి ట్రెయిన్ వెళ్ళిపోయింది.

మాష్టర్‌జీ నిస్పృహతో బస్సులో వెళ్ళిపోదామని అన్నారు. వారికి అదనపు ప్రయాణానికి సరిపడా డబ్బులు లేవు అందువలన మాయి తరువాత ట్రెయిన్‌లో వెళదామని అన్నారు.

అప్పటికి రాత్రి 9.30 అయ్యింది. పిల్లలు టీ మరియు అల్పాహారము తీసుకొని నిద్రపోయారు. టిక్కెట్లు వున్నాయి కాబట్టి మరుసటిరోజు ఉదయము ట్రెయిన్‌లో వెళదామని, ఎవరైన అడిగితే కారణం చెబుదామని ఆయి అంది.

కాసేపటికి పోర్టరు డ్రస్సులో సన్నగావుండే హమాలివచ్చి మీరు ఎక్కడికి వెళ్ళుతున్నారు? గోవాకా అని అడగగా ఆయి అవును అని సమాధాన మిచ్చారు.

మీకు స్పెషల్ ట్రెయిన్‌లో సీట్లు ఏర్పాటు చేస్తానని, చెప్పినంత ఇస్తారా అని అడగగా మాయి నీవు కోరినంత అని చెప్పారు. రెండు రూపాయలు ఇవ్వండి చాలు అని చెప్పి కొంతసేపటికి వచ్చి, తనను అనుసరించమని చెప్పాడు.

పాపని తన భుజము మీద ఎక్కించుకొని సామానులు తీసు కుంటుండగా, ఆయి వద్దు మేము సామానులు తీసుకువస్తామని చెప్పారు.

వారిని చాలా ఫ్లాట్‌ఫారములు దాటించి, ఇంక చివరి ఫ్లాట్‌ఫారం వద్దకు తీసుకువెళ్ళాడు. అక్కడ లైట్లు లేవు. చీకటిగా వుంది. ఒకే ఒక కోచ్ వుంది. దానికి ఇంజను ఇంకా తగిలించలేదు.

ఆ కోచ్ యొక్క తలుపులు తీసి, తన భుజం మీద తువ్వాలుతో మెట్లు తుడిచి, ఈ కంపార్టుమెంటులోకి వెళ్ళండి అని చెప్పాడు. వారు గోవా

నిశ్చింతగా వెళతారని, ఇబ్బంది పడరని చెప్పాడు. వాళ్ళ యొక్క సామాను సర్ది వెళ్ళిపోయాడు. మాష్టర్‌జీ డబ్బులు ఇద్దామని చూసేసరికి హమాలి వెళ్ళిపోయాడు.

ఆ చీకట్లో, ఆ ఖాళీగా వున్న బోగీలో, ఏమి చెయ్యాలో తెలియని మాష్టర్‌జీతో ఈ రాత్రికి, ఈ బోగీలోనే వుందాము. తెల్లవారితే చూద్దాము అని చెప్పారు. వారు, ఆ బెర్తుల మీద పడుకొని, కాసేపటికి మెలకువ వచ్చేటప్పటికి ఒక ట్రెయిన్‌కి ఈ బోగీ తగిలించి వుంది. కాని వారికి దాని గమ్యస్థానం తెలియదు.

ప్రయాణము కొనసాగిన కొలది కొంతమంది ప్రయాణికులు ఎక్కారు, వారు హమాలి చెప్పినట్లుగా ఇది గోవా వెళుతుందని చెప్పారు. ఒక కుటుంబము వారు అల్పాహారము కూడా ఇచ్చారు. వారు మిగతా హమాలి గురించి అడగ్గా అటువంటి వ్యక్తి ఎవరు లేరని చెప్పారు.

అది బాబాగారి మహిమ అని వారు గుర్తించారు.

*"నేను మానవశరీరంతో లేకపోయినా నా భక్తులను రక్షిస్తాను"* అన్న బాబాగారి వచనాలు నిజమయ్యాయి. భక్తులు ఇప్పటికి ఇటువంటివి అనుభవము పొందుతున్నారు.

# 10. బాబాగారి ఫోటో మీద ధూళి

జామ్‌ఖండిలోని మాష్టర్‌జీ పూర్వీకుల ఇంటికి మాయివారి కుటుంబ సభ్యులు వెళ్ళారు. తనతోపాటు సాయినాథుని ఫోటో కూడా తీసుకువచ్చి పూజ గదిలో పెట్టి మాష్టర్‌జీ తల్లిని కనీసము గురువారము అయినా అగరుబత్తి వెలిగించి సాయిదర్శనము చేసుకోమని ఆయి చెప్పారు.

మాష్టర్‌జీ తల్లి అలాగేనని అన్నారు. మాష్టర్‌జీ తండ్రి గొప్ప సాయి భక్తుడు. కాని ఆమె సనాతన బ్రాహ్మణ కుటుంబానికి చెందినది మరియు భర్త అంత విశ్వాసము ఆమెకు సాయి మీద లేదు. ఆయిని సంతోష పరచడానికి ఆమె బాబాగారి ఫోటోను పూజిస్తానని చెప్పింది.

ఆయి వెళ్ళిన తరువాత చుట్టుప్రక్కలవారు వచ్చి, మీరు సనాతన బ్రహ్మణులై వుండి ఒక ముస్లిము ఫకీరుని ఎందుకు పూజిస్తున్నారు అని అడగసాగారు. వాళ్ళ యొక్క మాటలకు ప్రభావితమై ఆమె బాబాగారి ఫోటోను బీరువాలో పెట్టింది.

ఇది జరిగిన తరువాత, ఆయి కలలో బాబాగారు కనిపించి నన్ను బీరువాలో పెట్టారు. నా మీద చాలా ధూళి పేరుకుని వుంది. నన్ను ఇంటికి తీసుకుని వెళ్ళండి అని బాబా అన్నారు.

ఈ కల జరిగిన వెంటనే ఆయి చాలా అసహనం చెందారు. బాబా మీద ఆమెకున్న ప్రేమ మనము ఊహించలేనిది. ఈ కలను అంతా మాష్టర్‌జీకి చెప్పి మీ అమ్మగారు ఎందుకు ఇలా చేసారు అని అడగగ, మా అమ్మగారు చాలా పవిత్రమైనవారు మరియు ఇటువంటి పని ఎప్పటికి చెయ్యరు అని నమ్మకంగా చెప్పారు. ఆయి చాలా అసహనంగా వుండి మాష్టర్‌జీని వెంటనే జామ్‌ఖండి వెళ్ళమన్నారు.

స్కూలు సెలవులు అయి, స్కూలు మొదలుపెట్టారు. తనకు సెలవులు దొరకవని ఇప్పుడు వెళ్ళడం కష్ట అని మాష్టర్‌జీ చెప్పారు. ఆయి ఏమి మాట్లాడలేదు.

ఈ విషయంపై పెద్దగా ఆలోచించకుండా మాష్టర్‌జీ స్కూలుకి వెళ్ళారు. అక్కడ ఆఫీసువాళ్ళు మాష్టర్‌జీకి సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు కావాలని అవి చాలా ముఖ్యమని, దానిని బట్టి, వారి ఉద్యోగ దరఖాస్తు ఖరారు చేస్తామని చెప్పి కొన్ని రోజులు జామ్‌ఖండ్ వెళ్ళడానికి సెలవు కూడా ఇచ్చారు. ఇది చాలా యాదృచ్ఛికం ఎందుకంటే ఆయన, ఒరిజనల్ డాక్యుమెంట్లు జామ్‌ఖండ్‌లో వున్నాయి.

మాష్టర్‌జీ ఇంటికి వచ్చి జరిగినదంతా ఆయికి చెప్పి, మరుసటిరోజు జామ్‌ఖండ్ వెళ్ళారు. ఇంత త్వరగా వస్తాడని ఆ తల్లి ఊహించలేదు. మాష్టర్‌జీ పూజగదిలోకి వెళ్ళిచూడగా అక్కడ బాబాగారి ఫోటోలేదు.

మాష్టర్‌జీకి కోపము వచ్చి, వాళ్ళ అమ్మమీద కోపంగా, ఏం జరిగింది? బాబాగారి ఫోటో ఎందుకు తీసావని అడిగారు.

వాళ్ళ అమ్మ అదేమి లేదు. నేను కొంచెము కలవరపడ్డాను అని

అన్నారు. బాబాగారు, ఆయి కలలోకి వచ్చి నువ్వు చేసినదంతా చెప్పారు. ఇది చాలా తప్పు అని మందలించారు.

ఆ కల గురించి విని వారి తల్లి చాలా పశ్చాత్తాపపడింది. ఇద్దరూ కలిసి, బాబాగారిని యధాస్థానంలో పెట్టి బాబాని క్షమాపణ అడిగారు.

కాలక్రమేణా మాష్టర్‌జీ తల్లికి బాబాగారి మీద విశ్వాసము మరియు కోడలిమీద ప్రేమ పెరగసాగాయి.



**విద్యార్థులతో మాష్టర్‌జీ**

# 11. మాష్టర్‌జీ - వ్యాధి నివారణ

కాలన్‌గూటెలో ఒక కాన్వెంటు స్కూలులో, మాష్టర్‌జీ టీచరుగా పని చేస్తున్నారు. ఆ స్కూలులో జరిగే ఉత్సవం సందర్భంగా బిషప్ వచ్చారు. ఆ సందర్భంగా అందరికి మద్యము ఇవ్వడము జరిగింది. మాష్టర్‌జీకి మందు అలవాటు లేదు. కాని సహచరులు బిషప్ ముందు మర్యాదగా వుండదని ఒత్తిడి చేయడంతో మాష్టర్‌జీ అమాయకంగా త్రాగి వేసారు. దానతో మాష్టర్‌జీకి కడుపులో వికారము, గడబిడ మొదలు అయ్యాయి. అది వారికి ఒక వింత అనుభవము.

మరుసటి రోజు స్కూలులో మాష్టర్‌జీకి కడుపునొప్పి మొదలు అవ్వగా, తోటి ఉపాధ్యాయుడు అది నిన్న మద్యము సేవించడం వల్ల వచ్చిందని, జీడిపప్పుతో చేసిన మద్యము త్రాగితే తగ్గుతుందని సలహా ఇచ్చాడు. అమాయకంగా ముందు ఏమి జరుగుతుందో తెలియక మాష్టర్‌జీ, సహచరుడితో బార్‌కి వెళ్ళి జీడిపప్పుతో చేసిన మద్యము త్రాగగా నొప్పి తగ్గిపోయింది.

మాష్టర్‌జీ ఇంటికి రాగానే ఆయికి, ఏదో తెలియని వాసనరాగా అది ఏమిటని అడగగా, మాష్టర్‌జీ అది జీడిపప్పుతో చేసిన ఔషధము అని, దాని వలన కడుపునొప్పి తగ్గిందని చెప్పి, భోజనానికి కూర్చున్నారు. ఆ

విషయము వారు మర్చిపోయారు.

ఈ పద్ధతి కొన్ని రోజులు కొనసాగింది. మధ్యాహ్నం వేళ మాష్టర్‌జీకి కడుపునొప్పి రావడం, సహచరునితో బారుకి వెళ్ళడం, నొప్పి తగ్గడం అలవాటు అయిపోయింది.

సెలవులకి స్కూలు మూసివేసేవరకు మాష్టర్‌జీకి ఇది నిత్యకృత్యము అయిపోయింది. తరువాత మాష్టర్‌జీకి జ్వరము రాత్రులు రావడం మరియు ఉదయం తగ్గడం జరిగేది, ఇలా రెండు వారాలు గడిచింది.

ఆయి ఆందోళన చెంది డాక్టరు వద్దకు వెళ్ళగ ఇది అల్సర్ అని శస్త్రచికిత్స అవసరం అని చెప్పాడు. ఆపరేషను అయ్యాక, వారికి తోడుగా ఎవరైనా హాస్పిటల్‌లో వుండాలని, వారి తల్లిదండ్రులను పిలిపించాలని అన్యాపదేశంగా చెప్పాడు. అలాగే ఆపరేషన్‌కి, రక్తము కావల్సి వుంటుందని చెప్పాడు.

ఈ విషయము విని, ఆయి ఆందోళన చెందింది. ఎందుకంటే మాష్టర్‌జీ యొక్క జీతం మీదే మొత్తము కుటుంబము అంతా ఆధారపడి ఉంది. మరియు ఈ అదనపు ఖర్చు ఆమెను కృంగదీసాయి. ఆ జ్వరము పూర్వము మాదిరిగా రాసాగింది.

స్కూలు తెరవగానే, త్రాగాలనే కోరిక మాష్టర్‌జీని ప్రేరేపించసాగింది. కడుపునొప్పి, జ్వరానికి, డాక్టరు ఇచ్చే మందులు పనిచెయ్యలేదు.

సాయి ఆయికి కలలో కనిపించి మాష్టర్‌జీ పనిచేస్తున్న స్కూలువద్ద వున్న డాక్టరు వద్దకు తీసుకువెళ్ళమని సలహా చెప్పారు.

ఆయి వెంటనే, మాష్టర్‌జీకి బాబాగారు కలలో కనిపించి తమకు చెప్పిన సలహా మరియు ఆదేశము గురించి వివరించగా, “మాష్టర్‌జీ, మనము ఒక డాక్టరు గారికి చూపిస్తున్నాము కదా, వేరే వారి అవసరము ఏముందని వ్యతిరేకించారు. అవన్నీ మరిచిపోయి, ఆ కొత్త డాక్టరు దగ్గకి వెళ్ళమని ఆయి చెప్పారు. వెంటనే వారి స్కూలు వద్ద నున్న డాక్టరుని కలియమని చెప్పారు.

మరుసటి రోజు స్కూలులో, మాష్టర్‌జీ తనకు కడుపునొప్పని, ఆ స్కూలు ప్రీస్టుని సమీపంలో ఎవరైనా డాక్టరు వున్నారా అని అడగగా, దగ్గరలోనే వున్నాడని చెప్పారు. ఆతను నా విద్యార్థి యొక్క తండ్రి అని. ఆ అబ్బాయిని పిలిచి మీ నాన్న వద్దకు మాస్టారుని తీసుకువెళ్ళమని ఆదేశించారు.

ఆ కుర్రవాడు ఆనందంతో మాష్టర్‌జీని డాక్టరు అయిన తన తండ్రి వద్దకు తీసుకువెళ్ళాడు. డాక్టరుగారు తన కుమారుడు తీసుకువచ్చిన మాష్టర్‌జీని గౌరవంతో తనిఖీ చేసి, ఆ మందులను, అంతకు ముందు డాక్టరు గారు ఇచ్చిన చీటీని డస్ట్‌బిన్‌లో పడేసారు. వేరే డాక్టరు నాకు అల్సర్ వుంది అని చెప్పాడని మాష్టర్‌జీ చెప్పారు.

అతను వేరే గదిలోకి వెళ్ళి భగవంతుని ప్రార్థన చేసుకొని వచ్చాడు. మాష్టర్‌జీకి ఏమి లేదని చెప్పారు. తనకు జ్వరము, నొప్పి ప్రతిరాత్రి వస్తుందని మాష్టర్‌జీ చెప్పారు.

ప్రతిరోజు భోజనం తర్వాత మాత్రలు వేసుకొనమని 3 ఆస్పిరిన్ మాత్రలు ఇచ్చి, రెండురోజుల తర్వాత రమ్మనమని చెప్పారు.

మాష్టర్‌జీకి నొప్పి మరియు జ్వరం తగ్గిపోయింది. రెండురోజుల

తర్వాత డాక్టరు దగ్గరికి వెళ్ళారు. డాక్టరుగారు మరల పరీక్షించి మీరు సంపూర్ణమైన ఆరోగ్యంతో వున్నారు. మీ శరీరానికి మద్యం పడదు. మీరు మరల తీసుకొంటే మీ ఆరోగ్యం పాడవుతుంది అని ధైర్యం చెప్పి పంపించి వేశారు.

మాష్టర్‌జీకి చాలా ఆనందం వేసి ఈ విషయం ఇంటికి వెళ్ళి మాయికి చెప్పగా, ఆమె బాబాగారి ఫోటో వైపు చూపించి, మీకు ఆపరేషను ఎప్పుడో అయిపోయింది. బాబాగారి పొట్టవైపు చూపించి, బాబా పొట్టమీద ఈ లైను చదవండి, ఆపరేషను అయిపోయింది అని వ్రాసి వుంది. బాబా పొట్టను చెదపురుగులు తినివేసాయి.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన కథ వెలుగులోకి వచ్చింది. ఆయి, మరియు మాష్టర్‌జీ మాట్లాడుతుండగా ఈ ఫోటోయొక్క ఉదంతం పైకి వచ్చింది. వాళ్ళు జ్ఞప్తికి తెచ్చుకొని పై విషయము నాకు చెప్పగా, వారి పాత ఇంటికి వెళ్ళి అక్కడ వారి మందిరంలో, బాబాగారి ఫోటోను వెదుకుదామని చెప్పాను. ఈ ఫోటో ఆయి తన వద్ద 50 సం॥ పైగా వుంది.

మేము ఆ ఇంటికి వెళ్ళి ప్రతి మూల వెదకనారంభించాము. ఇక మా ప్రయత్నం వృధా అని అనుకొన్నాము. ఎందుకంటే బాబా భక్తులకు మా యొక్క ఫోటోను పంచుదామని అనుకొన్నాను. తిరిగి వస్తుంటే ఒక టేబులు మీద ఒక వస్తువు కనిపించింది. అది దుమ్ముతో కప్పబడి వుంది. నేను వెంటనే పరుగెత్తుకొని తెరిచి చూసాను. గుడ్డతో శుభ్రంగా తుడిచి చూడగా నా ఆశ్చర్యానికి అంతులేదు. ఇది ఒక లీల. ఎందుకంటే, అది మేము వెదుకుతున్న సాయిబాబా ఫోటోయే. నేను మాష్టర్‌జీ చాలా ఆనందానికి

గురయ్యాము. ఆ రోజు సాయంత్రము జరిగినది తెలుసుకుంటే చాలా ఆశ్చర్యంగా వుంటుంది.



# 12. బాబాపై అచంచల విశ్వాసం

బాబాగారి మీద ఆయికి వున్న విశ్వాసము మనము ఊహించలేము. ఒకసారి నేను మా అమ్మగారు ఆయి దగ్గరికి వెళ్ళినప్పుడు, ఆమె నాకు ఈ ప్రపంచంలో నగలు, డబ్బులు అవసరం లేదని బాబాని ఒంటరిగా ప్రేమించటం తన కోరిక అని చెప్పారు.

ఆమెకు నలుగురు పిల్లలు, అందరి ప్రసవం ఇంట్లోనే జరిగింది. ప్రసవ సమయంలో సాయి సచ్చరిత్ర కూడ నర్సు సహాయంతో పిల్ల ప్రసవించే వరకు చదువుతానని చెప్పారు. 4వ పిల్ల పుట్టినప్పుడు ఆయి పుస్తకం చదవడం పూర్తికాలేదు. అది పూర్తి అయి సాయికి నమస్కారం పెట్టిన తరువాత సుఖప్రసవం అయ్యింది.

బాబాగారు తన భక్తుల చేత జీవితచరిత్ర చదివించేవారు. అలా చదువుతున్న సమయంలో భక్తులు అది మధ్యలో వదిలి, ప్రాపంచిక విషయాల్లోని పనుల్లోకి వెళ్ళడానికి ఇష్టపడేవారు కాదు. ఇలాంటి చాలా ఉదంతాలు మనము సాయిసచ్చరిత్రలో చూస్తూంటాము. ముందుగా భక్తులను చరిత్ర చదివిన తరువాత మసీదులో తన దర్శనానికి రమ్మనమని చెప్పేవారు.

ఆయి ఈ రోజుకి కూడా క్రమము తప్పకుండా ఈ నియమావళి పాటిస్తున్నారు. బయట ప్రపంచములో ఏమి జరిగినా ఆయి ఏ మాత్రము చలించకుండా తన సాధన చేస్తుంటారు. ఈ యొక్క అద్భుతమైన లీల ఆమెకు బాబా ఎడల గల విశ్వాసము మరియు సాధనకు ఒక ఉదాహరణ.

తన ఇంటి దగ్గర వున్న హాస్పిటల్ నర్సు, తన ప్రసవ సమయంలో, దగ్గర వుంటుంది. 4వ కాన్పు సమయంలో కూడా ముందుగా అడ్వాన్సు ఆవిడకు ఇచ్చారు. ఆయికి నొప్పులు రాగానే ఆవిడ ఇంటికి మనిషి వెళ్ళగానే ఆవిడ త్రాగి పడుంది. రేపు వస్తానని మత్తుగా అని పడుకుంది.

ఆవిడ మీద నమ్మకం పెట్టుకొంటే ఇలా చేసిందని, ఇప్పుడు వారి సహాయానికి ఎవ్వరూ రారని తెలిసి మాష్టర్‌జీ ఆందోళనకు గురయ్యారు. సమయం నడుస్తుంది. ప్రక్కింటి ఆమె, ఒక ముసలి గ్రుడ్డి నర్సును తీసుకు వచ్చింది. అది తప్ప వారికి వేరే గత్యంతరం లేదు. అంత అర్ధరాత్రి రవాణా సదుపాయం లేకున్నా, ఆమెను వీపుమీద మోసుకొని ఆ ప్రక్కింటి ఆయన తీసుకువచ్చారు. అదృష్టవశాత్తు ఆమెకు చాలా అనుభవం ఉంది. తన సున్నితమైన వేళ్ళతో ఆయికి సుఖప్రసవం అయ్యేటట్లు చేసింది.

అంత అర్ధరాత్రి నర్సు రావడం ఒక అద్భుతం. ఒకసారి బాబాగారు మనల్ని తనలోకి తీసుకొన్నట్లయితే, మనల్ని విడవరని మన యోగక్షేమాలు ఎల్లప్పుడు చూస్తారని ఆయి అన్నారు. మనము కూడా, ఆయిలాగ బాబాగారి మీద భక్తి, ప్రేమ ఉంచినట్లయితే మనకు కూడా ఇది సాధ్యమే.

# 13. బ్యాంకు ఋణము - ఆయి శాపము

ఆయి మరియు మాష్టర్‌జీ వాళ్ళ ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా వున్న రోజులు. అప్పుడు వారి జీతము నెలకు 200/- రూపాయలు. మాష్టరు గారు ఎప్పుడు ఉదారంగా వుండి, అందరిని నమ్మేడివారు. తన కుటుంబాన్ని కూడ ప్రక్కనపెట్టి, ఇతరులను కష్టాలలో ఆదుకునేవారు.

ఒక కుర్రవానికి కిరాణాషాపు పెట్టుకోవడానికి సహాయము చేసారు. ఆ కుర్రవాడు వారికి సరిగా తెలియకపోయినా బ్యాంకు అప్పు ద్వారా వానికి 5000/- ఋణం వచ్చే ఏర్పాటు చేసారు. ఈ యొక్క క్రమంలో వారికి తెలియకుండానే అప్పుడు, గ్యారంటీదారుగా నిలిచారు.

ఋణము ఇప్పించడమేకాక, అతడు కొట్టు పెట్టుకోవడానికి స్థలము ఇప్పించారు. మరియు 1200/- సహాయము కూడా చేసారు.

ఆయికి తెలియకుండా బ్యాంకు లాకరులో వున్న మాయి బంగారాన్ని అమ్మి ఈ కుర్రవాడికి మాష్టర్‌జీ సహాయము చేసారు. ఆయి ఇల్లు తుడుస్తుండగా చెవిరింగు ఒక చిన్న సంచిలో కనపడింది. ఇంకొక చెవిరింగు ఏదని మాష్టర్‌జీని అడగగా బహుశా తను ఇంటిలో ఇది మరిచిపోయి వుంటానని ఇంకొకటి లాకర్‌లో సురక్షితంగా ఇతర వస్తువులతో వుందని చెప్పారు.

తరువాత దురదృష్టకరమైన సంఘటన జరిగింది. ఆ కుర్రవాడు ఒక ఆర్టిస్టు. తనకు లభించిన డబ్బుతో పారిపోయాడు. అతనికి అప్పు ఇచ్చిన వాళ్ళ దాడి నుంచి, ఆయి మరియు మాష్టర్‌జీకి ఎదుర్కోవడం కష్టం అయ్యింది.

మాష్టర్‌జీకి బ్యాంకు వారికి వాయిదాలు కట్టడమే కాకుండా, షాపు లీజుకి ఇచ్చిన ఓనరుకి కూడా అద్దె కట్టవలసి వచ్చింది. మాష్టరు వద్దకు వచ్చి అద్దె వసూలు చేసుకొని వెళ్ళేవాడు. తనకు తెలిసిన వాళ్ళనుంచి, ఆ దొంగవాడికి అప్పుమీద సామాన్లు ఇప్పించారు. అతడి మీద మంచి విశ్వాసంతో మాష్టర్‌జీ ఇదంతా చేసారు. వాడు తమల్ని ఇలా మోసము చేస్తాడని ఇలా అధికంగా కష్టాలలో పడవేస్తాడని మాష్టర్‌జీ ఊహించలేదు.

అప్పులు ఇచ్చినవాళ్ళు అందరూ వచ్చి మాష్టర్‌జీని డబ్బులు అడగసాగారు. నిజంగా తక్కువ ఆదాయము వున్న మాష్టర్‌జీ మరియు ఆయికి అది ఒక పరీక్షా సమయము. వారి మిత్రుడైన బ్యాంకు మేనేజర్ వచ్చి, ఆయితో చాలా దయార్ధ హృదయంతో ఇలా అన్నారు. మీరు ఈ ఊరు విడిచి వెళ్ళిపోండి. మీరు వెళ్ళిపోయారని చెప్పి, ఆ అప్పును రద్దు చేస్తానని అన్నాడు.

ఆయి వెంటనే మేము ప్రతి పైసా నెమ్మదిగా చెల్లిస్తాము. మేము ఎవ్వరి సొమ్ము దొంగిలించలేదు. మేము ఇక్కడనుంచి వెళ్ళము. మేము ఆ వ్యక్తిని నమ్మాము. అది ఎంత కష్టమైన అందరికి డబ్బులు వాయిదాలలో కడతాము అని అన్నారు ఆయి.

ఒకరోజు షాపు యజమాని డబ్బులు వసూలు చెయ్యడానికి ఆయి ఇంటికి వచ్చాడు. వాడు చాలా దుర్మార్గుడు మరియు బాబాగారి గుడి

ఆయి ఇంట్లో వుందని తెలుసు. బయట నిలబడి అందరూ వినేటట్లు అరవసాగాడు. వీరు అందరిని ఒక ప్రక్క మాయ చేస్తూ, అబద్దాలు ఆడుతుంటారు, మరోప్రక్క పూజిస్తుంటారు. బాబావిగ్రహాన్ని బయటకు పడవేయండి. నాలాంటివాడి నమ్మండి అని అన్నాడు.

ఆయి హృదయము వాడి మాటలకు బాధపడింది. నేను నా భర్త తప్పు చేస్తే మమ్మల్ని తిట్టు అంతేకాని బాబాగారికి ఒకమాట కూడ అనడానికి వీలులేదు. ఇందులో బాబా తప్పు ఏమిలేదు. ఆయన నీ వద్ద ఏమి తీసు కోలేదు. చూస్తూ వుండు కొన్ని రోజులకు నువ్వు కొబ్బరి చిప్పలు పట్టుకొని వీధిలో అడుక్కునే రోజు వస్తుంది అని వీధిలో అరుస్తున్న మనిషి మీద గట్టిగా అరుస్తూ శాపము ఇచ్చారు.

నెమ్మది నెమ్మదిగా ఆయి, మరియు మాష్టర్‌జీ అప్పులు అన్ని తీరుస్తూ వచ్చారు. బ్యాంకుకు కూడా నెలవారి వాయిదాలు కట్టసాగారు. వారు దాచుకున్న కొద్ది డబ్బు వాయిదాలు కట్టడానికి సరిపోయింది.

ఒక సంవత్సరము తరువాత మాసిపోయిన గుడ్డలతో ఉన్న వ్యక్తి మాష్టర్‌జీతో మాట్లాడాలని వారి ఇంటికి వచ్చారు. దేనికి అని ఆయి అడిగింది. మాష్టర్‌జీ పనిచేస్తున్న స్కూలులో పిల్లలకు సేవ చెయ్యడానికి ఏదైనా వుద్యోగం దొరుకుతుందా అని అడగడానికి వచ్చానని చెప్పాడు.

అప్పుడు ఆయి ఆ వ్యక్తిని గుర్తించింది. అప్పుడు బాబాగారిని తిట్టిన షాపుయజమానిగా గుర్తించింది. అతని ఆస్తి అంతా అమ్ముకొని, కొబ్బరి చిప్పలతో ఆటబొమ్మలు తయారు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు.

ఆయి ఆ రోజు ఆ వ్యక్తితో అన్నమాటలు నిజం అయ్యాయి.

# 14. మాపుసాలో తల్లిని కనుగొన్న వైనం

ఆయి, ఆమె తల్లి జీవితంలో చాలా ఒడుదుడుకులు సవాళ్ళు ఎదుర్కొన్నారు. తన భర్త చనిపోయిన తరువాత ఆయి తల్లి మతిస్థిమితం కోల్పోయారు.

దీనితో ఆయి జీవితం మరింత దుర్భరంగా మారింది. ఆమె పెరిగే కొద్ది తన తల్లిని చూసుకోవాల్సిన భాద్యత ఆయి మీద పడింది. ఈ బాధలకు తోడు సమాజంలోని సవాళ్ళు కూడా ఎదుర్కోవలసి వచ్చింది. మాష్టర్‌జీని పెళ్ళి చేసుకున్నాక, జీవితంలో చాలా మంచి జరిగింది. ఎందుకంటే మాష్టర్‌జీది అర్థం చేసుకొని, సానుభూతి చూపించే తత్త్వం.

ఒకరోజు ఆయి కొడుకు, అప్పటికి చాలా చిన్నవాడు, మామ్మను ఆటపట్టిస్తున్నాడు. అమాయకత్వంతో ఒక కర్రను తీసుకొని, నేను దీనితో కొడతాను అని అన్నాడు.

ఆ భయంతో ఆమె ఇంట్లోంచి పారిపోయింది. మాష్టర్‌జీ ఇంటికి రాగానే ఈ సంగతి చెప్పారు. బహుశా ప్రక్క ఇంటికి వెళ్ళి వుంటుందని, తిరిగి వస్తుందని అనుకున్నారు. సమయము గడుస్తున్నది కాని ఆమె తిరిగి రాకపోయేసరికి, వారిలో ఆందోళన మొదలైంది. ఆమెను వెదకడానికి

మాష్టర్‌జీ వెళ్ళారు కాని అందరూ తెలియదని చెప్పారు. ఇంకొకవ్యక్తి అయితే అక్కడ వున్న బావిలో ఒక ఆడ ఆవిడ పడిపోయిందని చెప్పాడు.

వాళ్ళు చుట్టుప్రక్కల మోటారుసైకిలు మీద దగ్గరలో వెతికి, వెతికి, చివరగా తప్పిపోయిన వ్యక్తి క్రింద పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చి ఇంటికి వచ్చారు. దారిలో వారు ఒక మిత్రుడిని కలిసారు. అతడు తనకు తెలిసిన వ్యక్తి వున్నాడని అతను ఆత్మలతో మాట్లాడతాడని చెప్పాడు అందులో నష్టం ఏమి లేదని మాష్టర్‌జీ ఆయనను కలుసుకోగా ముసలి ఆవిడ చనిపోయిందని చెప్పాడు.

ఒక వారం గడిచిపోయింది కాని ఎటువంటి సమాచారం లేదు, వాళ్ళ యొక్క వెతుకులాట మరియు విచారణలు నిష్ఫలమయ్యాయి. మీరు కంగారుపడకండి, అమ్మ బ్రతికేవుంది అని ఆయి చెప్పారు.

ఆ రాత్రి కలలో ఆయికి, వారి తల్లి హనుమాన్ గుడి వద్ద వున్నట్లు కనిపించింది. మాష్టర్‌జీకి ఈ విషయం చెప్పాగా, ఆ గుడి ఎక్కడ అని అడగగా, మాపుసాలోవున్న గుడి అని ఆయి చెప్పారు.

ఈ వెతుకులాటలో వీరికి సహాయం చేస్తున్న ప్రక్కింటి ఆయన, తను మరుసటిరోజు మాపుసా వెళ్ళుతున్నానని, అక్కడ హనుమాన్ మందిరంలో చూస్తానని చెప్పాడు.

అతను ఆ గుడిలోనికి వెళ్ళగానే, ఒక మూల నక్కి, భయపడుతూ కూర్చునివున్న ఆయి తల్లి కనిపించారు.

ఈమె ఒక వారంరోజులు బట్టి ఇక్కడ వుంది. నేను ఏ ఆహారం

పెట్టినా తీసుకోవడం లేదని ఆ గుడి పూజారి చెప్పాడు.

ఆమె చేతిలో బిస్కట్లు ప్యాకెట్ వుంది. నా మనవడి కోసము అని చెబుతుంది. ఆమె సరిగా మాట్లాడలేకపోతుంది. ఆమె ఎక్కడ నుంచి వచ్చానో చెప్పలేకపోతున్నది. తాను కాలన్‌గూటె దగ్గర స్కూలులో పనిచేస్తున్న టీచరుయొక్క అత్తగారిని అని చెబుతుంది.

ఆ దయామయుడైన ప్రక్కింటి వ్యక్తి, ఆయి తల్లిని ఇంటికి తీసుకు వచ్చాడు.



**మాష్టర్‌జీ మరియు తన తల్లితో ఆయి**

# 15. బాబాగారు రెండుసార్లు మంటలు ఆర్పుట

ప్రతిరాత్రి ఆయి పడుకొనేముందు బాబాగారి ప్రార్థన పుస్తకం నుంచి ప్రార్థన చేసేవారు. ఉదయము అంతా ఆయి, కుటుంబము యొక్క పనులతో తీరికలేకుండా ఉండడం వలన రాత్రిపూట అందరూ పడుకున్నతర్వాత చదివేవారు. ప్రార్థన చేసి, ధ్యానం చేసేవారు.

ఉదయం అంతా పనిచేసి అలసి పోవడం వలన, అర్ధరాత్రి పూట ఒక్కొక్కసారి చదువుకునే కుర్చీలోనే నిద్రపోతే బాబాగారు ఆమెను నిద్రలేపి, ఆయి లెగు అని చెప్పేవారు. వెంటనే ఆమె నిద్రనుంచి లేచి చదువు పూర్తి చేసేవారు.

ఆ రోజు రాత్రి 11 గంటల సమయము, ఆయి చిన్న కిరోసిన్ లాంతరు వెలిగించారు. కిటికీకి కాటన్ గుడ్డ వేసారు. దాని క్రింద లాంతరును ఆయి పెట్టారు. ఆయి చదువు అయిన తరువాత లాంతరును ఆపకుండా నిద్రపోయారు. కొంతసేపటి తరువాత మేల్కొనండి, మేల్కొనండి అని పెద్ద అరుపులు వినబడగా ఆయి లేచారు.

ఆమె భయంతో చూడగా గాలికి దీపము పడిపోయి, ఆ కాటన్ గుడ్డ అంటుకుంది. ఆయి వెంటనే ఆ గుడ్డని లాగి కిటికీలోంచి బయటకు

పారేసారు. వంటగదిలోంచి నీరు తెచ్చి వెంటనే మంటలు ఆర్పివేసారు. ప్రక్కనే తలగడలు ఉన్నాయి. అవి అంటుకుని వుంటే చాలా ప్రమాదము జరిగి వుండేది. బాబాగారు లేపడం వల్ల పెద్ద ప్రమాదము తప్పిపోయింది.

ఇటువంటి సన్నివేశము ఇంకొకసారి జరిగింది. ఆయి కొడుకు రాజు, కొన్ని అగరుబత్తీలు వెలిగించి బాబా ఫోటో ప్రక్కన గోడకి వున్న కన్నంలో వాటిని గుచ్చాడు. ప్రతిరోజు తను ఫుట్‌బాల్ బాగా ఆడాలని ప్రార్థిస్తూ అగర్‌బత్తీలు వెలిగించి ఫుట్‌బాల్ ఆడడానికి వెళ్ళాడు. కాని ఆ రోజు హడావుడిలో ఆ కన్నంలో అగరుబత్తీలు పెట్టక మైదానానికి పారిపోయాడు.

కొంచెముసేపటి తరువాత, ఒక వ్యక్తి వచ్చి ఆమె తల్లిని కలవాలని చెప్పగా, పిల్లలు మాష్టర్‌జీ ఇంట్లో లేరని చెప్పారు. లేదు మీ అమ్మగారిని కలవాలని మాష్టర్‌జీని కాదని చెప్పారు. అప్పుడు ఆయి ఇంటి ప్రక్కన వున్న వరండాలో ఇంటి పనిలో నిమగ్నులై వున్నారు. పిల్లలు వచ్చి, ఎవరో నిన్ను కలవాలని వచ్చారని, మాష్టర్‌జీని కాదని చెప్పారు.

ఆయి వచ్చి చూసేటప్పటికి, ఆ వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించారు. అగరుబత్తీలు పడి కాలిపోతున్న బెడ్‌షీటుని, అగరుబత్తీలను బయటకు విసిరివేసాడు. ఆయి వెంటనే నీరు తీసుకువచ్చి మంటలను ఆర్పివేసింది. నేను దూరం నుంచి మంటలను చూసానని అవి ఆర్పడానికి వచ్చానని చెప్పాడు.

అతనికి కృతజ్ఞతలు చెబుతూ ఆయి, మీరు ఎవరు? మీరు నాతో ఎందుకు మాట్లాడాలని అనుకొంటున్నారు అని అడిగింది.

జ్యోతిష్యాలు చెప్పే వ్యక్తిని నేను కలవాలని అనుకున్నాను అని

వినయంగా చెప్పాడు.

మాష్టర్‌జీ ఊర్లోలేరని మరుసటిరోజు వస్తారని ఆయి చెప్పారు. కాని మరుసటి రోజు ఆ వ్యక్తి రాలేదు.

అది బాబాగారి జోక్యం అని ఆయి అన్నారు. అగ్ని ఎక్కువ కాకముందే దానిని ఆర్పివేసారు. అప్పుడు బాబాగారు వచ్చి వుండకపోతే, ఆ మంటలలో మేము, “బాబా, నీకు వెలిగించిన అగరుబత్తీలు అంటుకుని మంటవచ్చింది” అని బాబాగారి ముందు అరిచే వాళ్ళము అని నవ్వుతూ చెప్పారు. అందువల్ల మా ఫిర్యాదు ఆపడానికి బాబాగారే స్వయంగా వచ్చారు, అని నవ్వుతూ ఆయి చెప్పారు.

తనకు సర్వస్యశరణాగతులైన భక్తులపై బాబా సదా తన కృప, ప్రేమ, శ్రద్ధ చూపిస్తారు.

# 16. ఆయి ఇంట్లో దొంగతనము - కలలో హెచ్చరిక

బాబా ఎప్పుడు ఆయి క్షేమము చూస్తున్నారని తెలిపే అద్భుతమైన కథ ఇది.

ఆయి అమ్మాయి యొక్క స్కూలు పరీక్షలు మొదలయ్యాయి. వారి ఇంటిలో రంగులు వేస్తున్నారు. మరియు కొద్దిరోజుల గురించి ప్రక్క ఇంటికి మారారు.

ఆయి ధ్యానంలో కళ్ళు మూసుకొని కూర్చున్నారు. అందులో ఒక వ్యక్తి, పెద్ద కర్రతో, దాని చివరన వున్న కొడవలితో కిటికీలోంచి బీరువాను తెరవడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆయి ధ్యానం నుంచి వెంటనే బయటకు వచ్చి ఆ గదిలోకి ప్రవేశించారు. అక్కడ జరుగుతున్న దృశ్యం చూసి ఆమె భయపడ్డారు. ఒక వ్యక్తి పెద్ద కర్ర చివర కట్టిన కొడవలితో బీరువా తెరవడానికి ప్రయత్నిస్తున్నాడు. అందులో విలువైన వస్తువులు ఏమి లేకపోయినా ఆమె కూతురు యొక్క హాల్‌టిక్కెట్టు వుంది. అది లేకపోతే ఆమె పరీక్షలు రాయలేదు.

ఆయి వెంటనే కిటికీ వద్దకు వెళ్ళి కఱ్ఱ చివరన వున్న కొడవలిని బలంగా పట్టుకొన్నారు. ఆవిడకు అంత ధైర్యం ఎలా వచ్చిందో తెలియదు. ఆ కొడవలిని గట్టిగా పట్టుకొన్నారు. అవతలిప్రక్క ఒక బలమైన వ్యక్తి మెట్లు ఎక్కడం చూసారు.

ఆ వ్యక్తి చాలా దృఢంగా వున్నాడు. ఆయి తన పట్టును కోల్పోయింది. ఈ తోపులాటలో అతను మెట్లు క్రింద పడిపోయి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఆయి గట్టిగా అరచి, అలారం మ్రోగించింది. వాడికి దెబ్బలు తగలడం వల్ల కదలలేకపోయాడు. ఈలోగా ప్రక్కనున్నవారు వచ్చి వాడిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. వాడు పెద్ద గజదొంగ అని చుట్టుప్రక్కల వాళ్ళకి చాలా కష్టాలు కలిగించాడని తెలిసింది.

చాలామంది వచ్చి ఆయిని, అటువంటి భయంకరమైన దొంగని ఎలా పట్టుకొని, కిందపడివేసారు అని అడిగారు. ఇదంతా బాబాగారి కృప అని, తమ క్షేమము బాబాగారు చూస్తారని ఆయి అనుకొన్నారు.

# 17. మాష్టర్‌జీ తండ్రి శరీరత్యాగము

ఆయి మరియు వారి కుటుంబము ఒకసారి షిర్డి వెళ్ళి, నాసిక్‌కి 60 కి.మీ. దూరంలో వున్న సప్తశృంగి దేవత ఆలయం కూడా దర్శించు కున్నారు. అప్పుడు మాష్టర్‌జీ తండ్రి అనారోగ్యంగా వున్నారు.

వాళ్ళు గుడిలోకి వెళ్ళుతున్నప్పుడు ఒక స్త్రీ అడ్డుపడి, మీరు గుడిలోకి వెళ్ళకూడదు, మీరు ఇప్పుడు సంతాపంలో వున్నారు అంది.

ఆయి, సంతాపము ఎందుకు అని అడగగా, ఆ స్త్రీ మీ మామగారు చనిపోయారు అని అంది.

అలా జరగడానికి వీలులేదు, నా భర్త కలిసిన తరువాత మాత్రమే వారు చనిపోతారని ఆకస్మికంగా అంది.

అంత చక్కగా వున్న స్త్రీ ఎందుకు అలా అశుభంగా మాట్లాడిందో ఆయికి అర్థం కాలేదు. ఆమె బాగుండాలని బాబాని ప్రార్థించి ఆయి గుడిలోకి వెళ్ళింది.

కొన్ని రోజుల తర్వాత, పుణ్యక్షేత్రాల దర్శనము అనంతరం గోవా చేరుకొన్నారు. తండ్రికి తీవ్ర అస్వస్థతగా వుంది. వెంటనే రమ్మనమని టెలిగ్రామ్ వుంది. అది చూసి మాష్టర్‌జీ చింతాక్రాంతులు అయ్యారు. ఆ

టెలిగ్రామ్ 19 ఏప్రిల్న వచ్చింది. కాని వారు 6 మేన ఇంటికి చేరారు. ఈ సరిగా తప్పకుండా తన తండ్రి స్వర్గస్థులై వుంటారని మాష్టర్‌జీ అనుకున్నారు.

మీ నాన్నగారు బ్రతికేవున్నారు మీరు వెంటనే వెళ్ళండి అని ఆయి అనగానే మాష్టర్‌జీ బీజాపూర్ బస్సులో జామ్‌ఖండి చేరారు.

వారు ఇల్లు చేరగానే వారి నాన్నగారు బ్రతికి ఉండడం చూసి చాలా ఆనందపడ్డారు. కొంతసేపు గడిచిన తరువాత వారి నాన్నగారు, నేను రేపు వెళ్ళిపోతున్నానని చెప్పారు.

మరుసటి రోజు ఆయి జ్యోతిష్యం చెప్పిన విధంగానే వారి తండ్రి మరణించారు.



*మాష్టర్‌జీ చిన్నపిల్లవాడుగా ఉన్నప్పుడు తన తల్లిదండ్రులతో కుడివైపున కుర్చీలో కూర్చున్న దృశ్యం*

# 18. బాబావారి దాతృత్వం మరియు నూనెడబ్బా

ఒకరోజు ఆయి మాష్టర్‌జీతో బాబావారివద్ద దీపము వెలిగించడానికి నూనె లేదని పనినుండి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు నూనె తీసుకు రమ్మనమని చెప్పారు. అప్పట్లో వారి ఆర్థికపరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది. అది 4వ తారీఖు లయినా మాష్టర్‌జీ జీతం ఇంకా రాలేదు.

ప్రతినెల మనము భక్తులు ఇచ్చే నూనె మీద ఆధారపడుతున్నాము. ఈ నెల అయినా మనము కొంతడబ్బు పెట్టి ఆయిలు కొందాము. అప్పు మీద అయినా తీసుకురండి అని ఆయి మాష్టర్‌జీకి చెప్పింది.

మాష్టర్‌జీ ఒక షాపు యజమాని వద్దకు వెళ్ళి అప్పుమీద ఆయిలు ఇస్తారా అని అడిగాడు. మరియు అది నెలాఖరుకి తీరుస్తానని చెప్పాడు. ఒక టిన్ ఖరీదు 300/- అని చెప్పగా మాష్టర్‌జీ అంగీకరించారు. అప్పు రశీదు రాసి, ఆయిల్ టిన్ను మాష్టర్‌కి ఇచ్చాడు. మాష్టర్‌జీ 4 అణాలు అడ్వాన్సుగా ఇచ్చి టిన్ తీసుకొని ఇంటికి వచ్చారు.

ఇంటికి వచ్చి 300/- రూపాయలు అప్పు చేసి ఆయిలు టిన్ తీసుకువచ్చానని ఆయితో అన్నారు.

ఇప్పటిదాకా మీరు జేబునుంచి ఒక్క పైసాకూడ పువ్వులుకి, అగరు

బత్తీలకు కాని ఖర్చుపెట్టలేదు. ఇప్పుడు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారని ఆయి అంది.

జరిగిన తప్పును క్షమించమని, ఈ నెలాఖరులోగా 300/- చెల్లించాలని మాష్టర్‌జీ అన్నారు.

మీరు ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు? బాబాకి ఇది ఇష్టం ఉండదు. ఇది బాబాకు మనము కట్టవలసిన జరిమానా అని ఆయి అన్నారు.

కాని ఈ నెల మన బడ్జెట్‌లో 300/-లు కోత అవుతుంది అని మాష్టర్‌జీ అన్నారు.

మన కోరికలు అంతులేనివి. మనకు ఆకలి, దాహము ఎక్కువ. మన బడ్జెటుకూడా సరాసరి ఉంటుంది. మనము ఎక్కడో దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి అని ఆయిన అన్నారు.

మరుసటిరోజు ఒక పెద్దమనిషి గం॥ 11.30 ని॥లకు ఆయి గారి వద్దకు వచ్చి, మాష్టర్‌జీగారి గురించి అడిగాడు. అతను మంచి స్ఫురద్రూపిలా ఉన్నాడు.

తలుపుతట్టి, ఆయిని, జ్యోతిష్కం చెప్పే వ్యక్తి ఎక్కడ అని అడిగాడు.

వారు స్కూలుకి వెళ్ళారు, తిరిగి 2 గంటలకు వస్తారని, ఆయి చెప్పగా, లేదు ఇప్పుడే వస్తున్నారని ఆ వ్యక్తి అన్నాడు.

అది ఇప్పుడు ఎలా కుదురుతుంది, స్కూలు 1.30 ని॥లకు అవుతుంది. ఆయన బస్సు పట్టుకొని ఇంటికి వచ్చేటప్పటికి ఆలస్యం అవుతుంది అని ఆయి అన్నారు.

లేదు, ఆయన వస్తున్నారు అని ఆ పెద్దమనిషి నమ్మకంగా చెప్పాడు.

ఆ రోజు అనుకోకుండా పరీక్షలు జరగడం వల్ల స్కూలు తొందరగా అయిపోవడం, మాష్టర్‌జీ దూరంగా నడిచి రావడం ఆయి చూసింది.

ఆ పెద్దమనిషి ఆయితో చూడు వారు వస్తున్నారు అని అన్నాడు.

మాష్టర్‌జీతో తనను తాను పరిచయం చేసుకొని ఆ పెద్దమనిషి ఇంట్లో కూర్చున్నారు. ఆయి వారికి టీ ఇచ్చింది. ఈలోగా 150/- రూపాయలు బీహార్ నుంచి మిశ్రా పంపించిన టెలిగ్రాఫిక్ మనీఆర్డర్‌తో పోస్టుమాన్ వచ్చాడు.

బాబాగారికి పువ్వులు మరి ఆయిలు గురించి పంపించామని ఆ మనిఆర్డర్‌లో రాసి వుంది. పోస్ట్‌మేన్‌కి డబ్బులు ఇచ్చి కృతజ్ఞతలు చెప్పారు. ఎవరు పంపించారో అర్థము కాలేదు మాష్టర్‌జీకి. తరువాత ఆ పెద్దాయనతో మామూలు సంభాషణలో పడ్డారు.

ఆ అతిథి నా జ్యోతిష్యం మీరు చెప్పాలి, కాని నేను హడావుడిగా వున్నాను. రేపు రావచ్చునా అని అడగగా మాష్టర్‌జీ రేపు తప్పకుండా రండి అన్ని చెబుతాను అని చెప్పారు.

ఆ పెద్దమనిషి బయటకు వెళ్ళిపోతూ మనాలి నుంచి ఒకరు మీ గురించి చెప్పి, ఈ కవరు మీకు ఇవ్వమన్నారు అని బ్యాగులోంచి తీసి వారికి ఇచ్చాడు. రేపు తప్పక వస్తానని సెలవు తీసుకున్నాడు.

అతిథి వెళ్ళిపోయిన తరువాత మాష్టర్‌జీ ఆ కవరు విప్పిచూస్తే అందులో 700/- రూపాయలు వున్నాయి.

మాష్టర్‌జీ ఆ కవరు, ఆయికి చూపించగా, మీరు 300/- రూపాయలు ఖర్చుపెట్టి ఎంతో అల్లరి చేసారు. మనకు విశాల హృదయం ఉండాలి. మనము వారికి ఏమి ఇవ్వగలము. ఒక పిల్లవాడు తల్లికి ఏమి ఇవ్వగలడు అని మందలించింది.

నేను చాలాసార్లు ఆయిని కలిసినప్పుడు నేను గమనించింది ఏమిటంటే, ఆమె బాబాగారి మీద నిందవేయనివ్వదు. మనలో తప్పులుంటే ఆ వేలు మన వైపు చూపుకోండి, కాని బాబాగురించి వ్యతిరేకంగా మాట్లాడవద్దు అని అనేవారు.

తరువాత కథ హృదయాన్ని హత్తుకునేది. తన భక్తుల యొక్క క్షేమాన్ని బాబాగారు ఎలా చూస్తారు అని తెలిపే నిజమైన దివ్యలీల / చమత్కారము.

# 19. వృద్ధునికి ఆహారము సమర్పణ

ఇది చాలా హృదయానికి హత్తుకునే సన్నివేశము మరియు బాబా తన భక్తులను ఎలా రక్షిస్తారో తెలిపే ఉదంతము. ఆయి మరియు మాష్టర్‌జీ సామాన్యమైన కుటుంబము నుంచి వచ్చారు. వారి యొక్క ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా వుండేది. మాష్టర్‌జీ యొక్క నెల జీతము మీద చాలా సంవత్సరాలు వారి సంసారం నడిచేది.

ఆ రోజు ఆయి, రోజు చేసినట్లే సాధారణమైన వంట అనగా చేపలకూరతో వంట చేసారు. కుటుంబసభ్యులు తిన్న తరువాత తను భోజనం చెయ్యడం ఆయికి అలవాటు. కుటుంబసభ్యుల భోజనం అయ్యాక, తను భోజనం చెయ్యడానికి కూర్చున్నారు.

బయట తలుపు చప్పుడు విని తలుపు తియ్యగానే, బక్కచిక్కిన ఒక వృద్ధుడు కనిపించాడు. ఏమి కావాలి అని అడుగగా, నాకు భోజనం కావాలి ఇంకేమి వద్దని అన్నాడు.

వానిని చూసిన వెంటనే తాను ముట్టుకోని భోజనాన్ని ఆ వృద్ధునికి సమర్పించింది, ఎందుకంటే ఇంట్లో వండినవి గాని, వండనవిగాని ఆహార పదార్థాలు ఏమి లేవు. ఆ రోజుతో ఆహార పదార్థాలు నిండుకున్నాయి.

వృద్ధుడు ఆ భోజనాన్ని తిని కృతజ్ఞతతో వారిని ఆశీర్వదించి వెళ్ళిపోయాడు. ఇలా ఎందుకు చేసావని కుటుంబసభ్యులు అడగగా, నేను వయస్సులో వున్నాను. ఆకలి భరించగలను కాని ఆ ముసలివాడు భరించ లేడు అని అన్నారు.

అన్ని వున్నప్పుడు ఇవ్వడం వేరు. అన్ని ఉన్న ఇవ్వనివారు వున్నారు. ఏమి లేనప్పుడు ఇవ్వడం వేరు. మనలో ప్రేమ, అందరూ ఒక్కటే అనే భావన ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుంది.

ఆ మధ్యాహ్నం ఒక వింత జరిగింది. ఆయి ఇంటికి తరచుగా వచ్చే భక్తురాలి కలలో బాబా కనపడి, తనకు ఆకలిగా వుందని, నాకు కొంచెం అన్నం పెట్టగలవా అని అడిగారు.

ఈ కల గురించి భర్తకు చెప్పగా ఆయన కొట్టివేసాడు. ఆమెకు ఆ కలను ఎలా అర్థం చేసుకోవాలో తెలియక ఆయి ఇంటికి ఆహారపదార్థము లను తీసుకొని వెళదామని నిర్ణయించుకొంది. ఆమె భర్త ఆయి ఇంటికి ఆరోజు సాయంత్రం హారతికి వెళ్ళడానికి ఒప్పుకున్నాడు.

ఆవిడ వెంటనే బజారుకి వెళ్ళి, బియ్యము, గోధుమపిండి, పప్పులు, నూనె, పంచదార, సుగంధ ద్రవ్యాలు, టీపొడి మొదలైనవి తన కారులో నింపుకొని, ఆయి ఇంటికి భర్తతో వెళ్ళింది. ఆమె తన కల గురించి ఆయితో చెప్పి, తను ఆహారపదార్థములు తీసుకువచ్చానని ఎక్కడికి తీసుకు వెళ్ళాలో తెలియక ఇక్కడకు తీసుకువచ్చానని చెప్పింది.

బాబాగారి హారతి దర్శనము అయ్యాక ఆ కుటుంబము చాలా ఆనందంగా ఇంటికి వెళ్ళారు. వారు వెళ్ళాక ఆయి, మనము ఒక

ముసలివాడి ఆకలి తీరిస్తే మనకు మూడు నెలల సరిపడా ఆహార పదార్థాలు వచ్చాయి అని అన్నారు.

మీరు ఆహారము ఒసంగి ఒకరి ఆకలి తీర్చినట్లయితే, ఒకరికి ఆశ్రయము కల్పిస్తే, భగవంతుని కృప మీ మీద ఎల్లప్పుడు వుంటుంది అని బాబా అన్నారు.

ప్రతిరోజు, ఉదయము ఆయి ఇంటికి పక్షులు, ఆవులు, ఉడతలు ఆహారము కొరకు వచ్చేవి. అలాగే మాష్టర్‌జీ వచ్చేవరకు తమ ఆహారం గురించి, ఆవులు, జంతువులు, పక్షులు వేచి వుండేవి.



ఆయి ప్రతి ఒక్కరి కొరకు భోజనం తయారుచేయడం



ఫోటోలో మాష్టర్‌జీ ఆఫీసుకి వెళ్ళే ముందు ఆహారము కొరకు కాండొలిమ్‌లో వారి ఇంటికి వచ్చే ఆవుని చూడవచ్చు.

# ౨౦. బాబాగారి ఆగమనము

1977వ సంవత్సరంలో మాష్టర్‌జీ యొక్క అన్నగారు, కలతతో ఇల్లు వదిలి వెళ్ళిపోయారు. కుటుంబసభ్యులు అందరూ అతడు క్షేమంగా వుండాలని పూజలు చేసేవారు.

బాబాగారు ఆయి కలలో కనబడి మీ బావగారు త్వరలో వస్తారు. వారి ముఖము గిన్నెలోని నూనెలో చూడమని అన్నారు. ఆయి ఆ విధంగానే నూనెను, దీపాన్ని సిద్ధం చేసుకొన్నారు.

ఒక వారము తరువాత, ఎవరో తన వద్దకు వచ్చి, ఏదో వస్తువు ఇచ్చి వెళ్ళారు కాని, అది ఏమిటో తనకు తెలియదు.

స్కూళ్ళు తిరిగి తెరవబడ్డాయి. అది వానాకాలం. 22, జూన్ చాలా ముఖ్యమైనరోజు. ఆ రోజు మధ్యాహ్నము అభ్‌హాజీ పెన్సెకర్ అనే అతను కొంతమందితో కారుల్లో మాయి ఇంటికి వచ్చారు.

మాయిని పిలిచి హారతి తీసుకురమ్మన్నారు. మేము సాయిబాబా యొక్క విగ్రహాన్ని తీసుకువచ్చాము. కోప్రావాడో, కాలన్‌గూటిలో కడుతున్న సాయి మందిరంలో రేపు ప్రతిష్ఠాపన జరుగుతుంది. అంతవరకు మీరు హారతి ఇచ్చి ఈ విగ్రహాన్ని మీ ఇంట్లో వుంచండి అని చెప్పారు.

అందరూ చాలా సంతోషపడ్డారు. అంతకు ముందురోజే మాయి, మాష్టర్‌జీ కొత్తటేబులు మరియు కుర్చీలు కొన్నారు. ఆ టేబులు మీద బాబాగారి విగ్రహము పెట్టారు. అందరికీ మాయి టీ, ప్రసాదం ఇచ్చారు.

ఒక పిల్ల 'బాబా నువ్వు నిజంగా మమ్మల్ని ప్రేమిస్తే నువ్వు ఇక్కడే వుండాలి' అని గొంతెత్తి అరిచింది. నువ్వు ఏమి మాట్లాడుతున్నావు. బాబా గారిని మనము ఎలా చూసుకోగలము అని మాయి చెప్పారు.

మరుసటిరోజు విగ్రహము ఇచ్చినవారి గురించి ఆత్రుతగా ఎదురు చూసారు కాని వారు రాలేదు.

మధ్యాహ్నం అభ్‌హాజీ  పెన్సెకర్ మరికొంతమంది భక్తులు వచ్చి, మా ట్రస్టీ ఒకరికి బాగాలేదు. అందువలన ఈ విగ్రహాన్ని ఇప్పుడు తీసుకు వెళ్ళలేకపోతున్నాము. మేమందరము ఈ విగ్రహాన్ని ఇక్కడ వుంచడానికి నిశ్చయించాము అని అన్నారు.

ఈ విషయం విన్న అందరూ ఆనందపడ్డారు. వెంటనే బాబాగారి విగ్రహాన్ని పువ్వులతో అలంకరించి ఆరతి ఇచ్చారు. ఆయి అందరికి అతిథి సత్కారాలు చేసారు.

బాబాగారు కలలో కనపడి, కుటుంబసభ్యుల గురించి ప్రక్కకు పెట్టమన్న నూనె, ఈ పంచారతిలో వినియోగించబడినది.

బాబాగారికి పూజా ద్రవ్యముల విషయంలో, ఆయి, మాష్టర్‌జీ కలత చెందారు, కాని భక్తులు తెచ్చే పూలు, పండ్లతో ఘనంగా పూజలు జరిగాయి మరియు ఆ గది భక్తుల సహకారంతో గుడిలాగ మారింది.

తరువాత అధ్యాయంలో నేను రాయబడే కథ చాలా ముఖ్యమైనది/ అద్భుతమైనది. పైన ఉదహరించిన కథ సాయిలీల పత్రికలో ప్రచురించడమైనది అని మాష్టర్‌జీ చెప్పారు. ఆయి మరియు మాష్టర్‌జీల వయస్సు పై బడడం వల్ల వారి జీవితంలో సరిగ్గా జరిగిన విషయాలు చెప్పలేకపోయారు. నాకు సాయిలీల పత్రికలో ఈ విషయం దొరకలేదు. నేను అంతర్జాలంలో చూస్తుండగా మాష్టర్‌జీ యొక్క అసలుపేరు ప్రహ్లాద్ హర్యల్‌కర్ అని తెలిసింది. నేను అంతకు ముందు ఈ కథ చదివి మరిచిపోయాను కాని బాబా గారి మహత్యం ఈ పుస్తకంలో పొందుపరచడం కాకతాళీయంగా జరిగింది.



*బాబాగారు విగ్రహరూపంలో ఆయి ఇంటికి విచ్చేయుట*

# 21. బాధలు - బదిలీ

అది 1980 సంవత్సరం. దీపావళి సెలవులు మొదలు అయ్యాయి. కీ॥శే॥ కిశోర్‌సాహు గారి అల్లుడు శ్రీ జైరావు అనే భక్తుడు తరచుగా మాష్టర్‌జీ మరియు ఆయి ఇంటికి వచ్చేవారు. వాస్కోలో వున్నవారి ఇంటికి తిరిగి వెళ్ళేటప్పుడు కాలన్‌గూటెలో వున్న ఆయి ఇంటికి సాయంత్రం హారతికి వచ్చేవారు.

ఆ రోజు సాయంత్రం హారతి సమయంలో ఆయికి బాబాగారి విగ్రహం వద్ద ఒక దృశ్యం కనపడింది. జైరావు మోటారు సైకిలు మీద నుంచి పడిపోయి, తలకి దెబ్బలు తగిలినట్లుగాను, తలమీద తెల్లటి పిండి కనిపించింది. అదే రోజు రాత్రి బాబాగారు ఆయి కలలో కనపబడి, మీ రావు మోటారు సైకిలు మీద నుంచి పడి చెయ్యి విరగ్గొట్టుకున్నారు. దాని గురించి నువ్వు చింతించవద్దు. విధి నిర్ణయం. కాని ఆయన బాధను నేను అందరికి పంచుతాను అని చెప్పారు. ఈ విషయం ఆయి మాష్టర్‌జీకి చెప్పగా ఆయన కొట్టిపారవేశారు; అది కల అని, ఆతృత చెందవద్దని చెప్పారు.

ఆ రోజు ఉదయం జైరావు వీరి ఇంటికి వచ్చి వివిధ విషయాలు మీద మాట్లాడుకొంటున్నారు. మధ్యాహ్నం సమయం వల్ల అందరూ కలిసి భోజనం

చేసారు. భానుదాస్‌నోటి అనే అతను బాబాగారి దర్శనానికి రాగా, మాయి ఇతను సాయి భక్తుడు, మా ప్రక్కనే ఉంటారు. అందరికి సహాయం చేస్తారు మోటారుసైకిలు బాగా నడుపుతారు అని చెప్పింది. సాయంత్రం హారతి తరువాత జైరావు బయలుదేరాడు.

ఆయి, జైరావుకు జాగ్రత్తగా వెళ్ళమని చెప్పగా, ఆయి నేను అమెరికాలో కూడ మోటారుసైకిలు స్వారీ చేసాను. ఏమి భయం లేదు అని అనగా మాయి భగవంతుడి మీద భక్తి వలన మన బాధలు తగ్గుతాయి. కాని విధిని ఎవ్వరు తప్పించలేరు అని అన్నారు.

ఆయి మీరు చెప్పే విధి గురించి నాకు ఏమి అర్థం కావడం లేదు. రేపు నన్ను చూస్తారు అని చెప్పి, వాస్కోకు క్షేమంగా చేరాడు. సోమవారం యధావిధిగా జైరావు మాయి ఇంటికి వచ్చి భోజనం చేసి 5 గం॥ బయలు దేరుతుండగా ఆయి ఈ రోజు ఇక్కడ వుండి వాస్కో రేపు వెళ్ళమని చెప్పారు. కాని నా భార్య నా గురించి ఎదురుచూస్తుందని చెప్పి 5.10కి కాలన్‌గూటెకి బయలు దేరాడు. 5.45 కల్లా ఒక సైకిలు అతనిని అగాషీ అనే స్థలంలో గుద్దాడు. ఆ సైకిలువాలా గోధుమపిండి తీసుకువెళ్ళుతున్నాడు. సైకిలు త్రొక్కుతున్న అతను తప్పించుకొన్నాడు, సైకిలు పాడైపోయింది. రావు క్రింద పడిపోయి మొత్తము పిండి అంతా అతని శరీరము మీద ఒలికింది.

రావు కళ్ళద్దాలు విరిగిపోయాయి. మోటారు సైకిలు ల్యాంపు కూడా బద్దలు అయిపోయింది. అతని ఎడవచేతికి దెబ్బలు తగిలాయి. జనం గుమికూడారు. అదే సమయంలో నోటి అదే మార్గంలో ఇంటికి వెళ్ళు తున్నాడు. ఆయి ఇంట్లో చూసిన జైరావుని గుర్తించి, హాస్పిటలుకి తీసుకువెళ్ళి

కట్లు కట్టించి, అతన్ని వాస్కోలో వున్న అతని ఇంట్లో దింపాడు.

అగాసిలో రావు పడిపోయిన సమయంలో ఒక కందిరీగ వచ్చి ఆయి వేలుని కుట్టింది. అది వాచిపోయింది. ఆయి, మాష్టర్‌జీతో రావుకి ప్రమాదము జరిగిందని, బాబాగారు ఆ బాధను తగ్గించారని, మనము అందరము దానిని ఆమోదించాలని చెప్పారు. ఈ లోగా నోటి వచ్చి ప్రమాద విషయం చెప్పారు.

మరుసటిరోజు, మాష్టర్‌జీ ఆయి వాస్కోలో వున్న జైరావు ఇంటికి పరామర్శకి వెళ్ళారు. అదే సమయంలో జైరావుకి బొంబాయిలో వున్న వారి మిత్రుడు లూసియో మిరండా నుంచి ఫోను వచ్చింది. తన ఎడమ చెయ్యి వాచీని, స్ట్రాండ్ సినిమా హాలు వద్ద దుండగులు వచ్చి దోచుకు పోయారని చెప్పాడు. సరిగ్గా ఇది జైరావుకి ప్రమాదం జరిగిన సమయంలో జరిగింది. రావు చెయ్యి పైకి ఎత్తి ఆయి, నా చేతికి విభూతి పెట్టు అని అన్నాడు.

ఈ విషయాలు ఒకదానికి ఒకటి అనుకున్నట్లు కాకతాళీయంగా జరిగాయి. దీనిని బట్టి మనము ఒకరికి ఒకరము ఎంత దగ్గరగా ఆత్మీయంగా వున్నామో అర్థము అవుతుంది. విధి అనేది నిజం. ఈ యొక్క సాయి కుటుంబంలో మనము అందరము సోదరసోదరీమణులము. ఈ యొక్క బాధల్ని, ఆనందాలని మనము అందరము ఆనందంగా పంచుకొందాం.

తరువాత జరిగిన ఉదంతము అద్భుతమైన లీల. ఆయిని పిల్లల్ని షిర్డిలో వున్నప్పుడు బాబాగారు ఎలా కాపాడారో తెలిపే వుదంతం.

బాబాగారు తను చేసే పనులకు గొప్పతనం ఆపాదించుకోరని ఆయి తరచూ అంటూంటారు. తన భక్తులను రక్షించడానికి ఏ మార్గాన్ని ఎంచుకుంటారో ఎవరికి తెలియదని అంటుంటారు. వారికి సర్వస్య శరణాగతుడు అయిన భక్తుడు అదృష్ఠవంతుడు.

## 22. లెండీబాగ్‌లో జ్వరం - బాబా అనుగ్రహ ఆశీస్సులు

అది 1980వ సంవత్సరము. మాష్టర్‌జీ పదవీ విరమణ తరువాత, తాజ్‌మహల్ హోటల్ వద్ద జ్యోతిష్యం చెప్పడం ప్రారంభించారు. వారితో వారి అమ్మాయి, అందరూ షిర్డి వెళదామని అంది. మాష్టర్‌జీకి పని ఉండడం వలన కుటుంబసభ్యులు ఒక్కరే షిర్డి బయలుదేరారు.

ముగ్గురు ఆడపిల్లలు, పనిమనిషితో సహా మొత్తము అందరూ సామాన్లు సర్దుకొని షిర్డి వెళ్ళారు. వారు షిర్డికి వెళ్ళి ఒక వారం రోజులు ఉన్నారు. వారి వద్ద సరిపడా డబ్బు ఉన్నది మరియు స్కూలుకి శెలవు కాబట్టి కావల్సినంత సమయం గడపవచ్చని అనుకొన్నారు. పనిమనిషితో సహా అందరూ ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింకులు మరియు అన్ని రకాల చిరుతిళ్ళు తిన్నారు. దానితో వారికి జ్వరము మరియు వికారం పట్టుకొన్నాయి.

ఆయికి వారి ఆరోగ్యం పట్ల ఆందోళన ఎక్కువైంది. పిల్లలకి, కడుపు నొప్పి, వాంతులు, జ్వరముతో బాధపడుతూ ప్రయాణానికి సిద్ధంగా లేరు. తాము అక్కడ వుండడానికి సరిపడా డబ్బులేదు, పైగా మే నెల. షిర్డిలో చాలా ఎండగా వుంది. ఆయి మాష్టర్‌జీకి మందులకి డబ్బు పంపించమని లేకపోతే షిర్డికి రమ్మనమని ఫోన్ చేద్దామని అనుకుంది.

ఆమె మాష్టర్‌జీకి ఫోన్ చేద్దామని టెలిఫోన్ బూత్ వద్దకు, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టలేక వారిని కూడా తనతోపాటు తీసుకువెళ్ళింది. ఆమె ఫోన్ చేద్దామనుకునే లోపల, ఒక వృద్ధుడు వచ్చి, నువ్వు ఇక్కడ ఏమి చేస్తున్నావు. లెండీబాగ్ వెళ్ళు అని హడావుడిగా అరిచాడు.

అతడు చెప్పేది ఏమి అర్థము కాక ఆయి వణికిపోసాగింది. అతడు అదే పనిగా లెండీబాగ్ వెళ్ళు అని అరుస్తున్నాడు. ఆ స్థితిలో వాళ్ళు చేసేదేమిలేక లెండీబాగ్ వెళ్ళి బెంచీమీద కూర్చున్నారు. ఒక పిల్లవాడికి జ్వరం, ఇంకొకరికి వాంతులు. మరి ఒకరికి ఆకలి. ఇటువంటి పరిస్థితులలో వున్నారు.

వారు చెట్టు నీడన కూర్చున్నారు. ఒక గంట తరువాత ఒక అమ్మాయికి స్వస్థత చేకూరింది. మాష్టర్‌జీ తప్పకుండా డబ్బులు పంపిస్తారని, లేకపోతే తమను తీసుకు వెళ్ళడానికి వస్తారని ఆ పిల్లలతో ఆయి అంది.

అసలు ఈ విషయము మాష్టర్‌జీకి చెబుదామా వద్దా అనే సందిగ్ధావస్థలో ఆయి వుంది.

గుడి దగ్గర భాగ్యలక్ష్మి అనే వసతి గృహము వుంది. బాబాగారి భక్తుడు గత 30, 40 సంవత్సరాలుగా షిర్డి వచ్చినప్పుడల్లా ఇక్కడే వుంటున్నాడు.

ఆయన భోజనం చేసి నిద్రపోతుండగా, నా పిల్లలు ఆకలితోను, అనారోగ్యంతోను వున్నారు వెళ్ళి వారికి సహాయము చెయ్యి అని బాబా వారితో చెప్పారు.

ఆయన వెంటనే లేచి ఎటువైపు వెళ్ళాలో తెలియక చావడి వైపు వెళ్ళాడు. తరువాత ఆయి అంతకుముందు వెళ్ళిన టెలిఫోన్ బూత్ వద్దకు వెళ్ళాడు.

ఇక్కడ కూడ అదే పెద్దమనిషి, ఇక్కడ ఏమి చేస్తున్నావు. లెండీబాగ్ వెళ్ళు అని అరిచాడు.

లెండీబాగ్ అనేది సమాధి మందిరము ప్రక్కన బాబాగారు పెంచిన తోట. చావడి అనేది బాబాగారు, పవళించిన స్థలము. రోజు తప్పించి రోజు ఇక్కడ బాబా రాత్రివేళ నిద్రించేవారు.

అయోమయస్థితిలో బాబాభక్తుడు లెండీబాగ్ వెళ్ళి, అక్కడ ఆయిని ఆమె పిల్లల్ని చూసాడు. ఒక పిల్ల కడుపునొప్పితో బాధపడుతుంది, ఇంకొక పిల్ల వాంతులు చేసుకుంటుంది. అక్కడ కొంచెము ఆరోగ్యంగా ఉన్న పాపతో మాట్లాడగా ఆమె వేలుపెట్టి చూపి అంతా అనారోగ్యంగా వున్నారని చెప్పింది.

అతను ఆయి వద్దకు వెళ్ళి తనతో రమ్మని అక్కడ వుండడానికి స్థలం, భోజనం, మరియు శుభ్రమైన మంచినీళ్ళు దొరుకుతాయి అని చెప్పారు.

ఆ ముసలి అతన్ని నమ్మి ఎలా వెళ్ళాలని ఆయి ఆలోచిస్తుండగా, తన మీద నమ్మకంతో రమ్మనమని, పిల్లలకి విశ్రాంతి అవసరమని వారిని బ్రతిమాలగా, చివరకు ఆయి ఒప్పుకొంది.

రూముకు తీసుకువెళ్ళి వాళ్ళకి భోజనం పెట్టించడమేకాక, డాక్టరుని కూడా పిలిపించాడు. నాతో పాటు వంటవాడు వున్నాడు అతడు అన్ని చేసిపెడతాడు. బయట ఆహారం తినవద్దని చెప్పాడు. ఇక్కడ నిర్భయంగా వుండవచ్చుని, దేని గురించి ఆలోచించవద్దని చెప్పాడు. బాబాగారు మీకు సేవ చేసుకొనే అవకాశము ఇచ్చారని చెప్పాడు.

మీ ఆరోగ్యం చేకూరిన తరువాత, మాష్టర్‌జీకి ఫోన్ చేసి ఈ విషయం వారికి తెలియచేస్తానని చెప్పాడు. అతను తాజ్‌మహల్ హోటల్ వద్దనున్న

మాస్టర్‌జీకి ఫోన్ చేసి చెప్పాడు. పిల్లలు ఇప్పుడు ఆరోగ్యవంతులు అయ్యారు కాబట్టి మడగాం వెళ్ళే ట్రెయినులో పంపిస్తానని అక్కడ మాస్టర్‌జీ వచ్చి వారిని ఇంటికి తీసుకు వెళ్ళవచ్చని చెప్పాడు.

వారు ఇంటికి చేరారు. ఆ యొక్క భక్తునికి సమయానికి, సాయం చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఒక నెల తరువాత ఈ వ్యక్తి, కాలన్‌గూటెలోని ఆయి ఇంటికి వచ్చి వారికి కలిసాడు.

బాబా తనకు కలలో కనపడి మిమ్మల్ని కాపాడమని చెప్పారని, ఎలా వెళ్ళాలో తెలియని పరిస్థితిలో ఒక అసాధారణమైన వ్యక్తి వచ్చి తనను లెండీబాగ్ పంపించారని చెప్పాడు.



*షిర్డిలోని బాబా మందిరం వద్ద గురుస్థానము దగ్గర ఆయి వున్న దృశ్యం*

# 23. ప్రజలు బాబా సమాధి అధిరోహణ

ఒకరోజు వారు షిర్డిలో గుడికి వెళ్ళినప్పుడు వారి అబ్బాయి అప్పటికి చిన్నవాడు, బాబాగారి విగ్రహము వద్దకు ఆయి ఆపుతున్నా అక్కడికి పరిగెత్తాడు. అక్కడ వున్న పూజారి చాలా దురుసుగా, నువ్వు ఇక్కడకు రాకూడదు. ఇక్కడ నుంచి వెళ్ళిపో అని నిర్దయగా ప్రక్కకు లాగివేసాడు.

గుడిలో బాబా సమాధి మీద ప్రజలు నుంచోవడం ఆయికి ఇష్టం వుండదు. అలా చెయ్యడం బాబాగారిని అగౌరవపరచటమే అని ఆమె ఉద్దేశ్యము. ఇది ఆమె హృదయపూర్వకమైన మానసిక భావన.

ఆ పూజరి యొక్క సున్నితత్వం లేని మనస్సుకి ఆయి అసహనము చెందింది. బాబావైపు చూసి మనస్సులో బాబా ఏమిటిది? నిన్ను చూడడానికి వచ్చాము. కాని మాకు అవమానము జరిగింది అని అంది.

ఆమె మనస్సులోకి ఈ ఆలోచన రాగానే ఆయి ఎడమ ప్రక్క బాబాగారి ఫోటో కనిపించింది. ఆ యొక్క ఫోటో ద్వారా ఆయితో బాబా ఇలా అన్నారు. నువ్వు నన్ను కలియడానికి వచ్చావా? పూజారినా? పూజారి మీద దృష్టి పెట్టక నామీద పెట్టు అని అన్నారు.

ఆయి వెంటనే వెనక్కి తగ్గి బాబాగారిమీద దృష్టి పెట్టింది. తరువాతసారి

ఆయి షిర్డి వెళ్ళినప్పుడు సమాధి మందిరంలో ఆయికి బాబావద్ద కనిపించిన బాబా ఫోటో అక్కడ కనిపించలేదు.

ఈ దృష్టాంతము ద్వారా, మిగతా విషయాలు అనవసరమని, తన మీద దృష్టిపెట్టమని ఆయికి బాబా సూచించారు. ఇప్పటికి కూడా చాలామంది భక్తులు షిర్డిలో ఉన్న పరిస్థితుల గురించి విమర్శిస్తుంటారు. దీని ద్వారా బాబాగారు మనకు మార్గదర్శకులై తనని చూడమని  వేరే విషయాల మీద దృష్టి పెట్టవద్దని సూచిస్తున్నారు.

# 24. గుండెకు శస్త్రచికిత్స - బాబాగారి హెచ్చరిక

రావు మిత్రుడు దీపక్ మెహతా ధనిక కుటుంబానికి చెందినవాడు, మరియు ఏదైనా పెద్ద నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆయిని సంప్రదించి వారి ఆశీర్వాదాలు మరియు సలహా తీసుకుంటారు.

దీపక్ బావగారికి గుండెకు శస్త్రచికిత్స అవసరమైంది. మరియు అతని చెల్లెలుని అత్తగారింటి వారు బాధలు పెడుతున్నారు. ఈ విషయమై ఆయిగారి సలహా తీసుకుందామని అనుకొన్నారు.

బాబాగారు ఆయికి కలలో కనబడి శస్త్రచికిత్సను అమెరికాలో చేయించు కోమని లేకపోతే బ్రతకడము కష్టమని చెప్పారు.

ఆయి ఈ విషయం రావుకి చెప్పి దీపక్ కుటుంబానికి తెలియ పర్చమన్నారు. రావు, దీపక్ తల్లితో ఆపరేషన్ గురించి చెప్పి, ఆయి అంతర్దృష్టి చాలా శక్తివంతమైనది అని, ఆమె చెప్పేవన్నీ జరుగుతాయి అని, స్కూటరు ప్రమాదం జరిగినప్పుడు తాను ఆయి మాటలు వింటే అది తప్పేదని అన్నాడు.

దీపక్ కుటుంబసభ్యులు అమెరికాలో శస్త్రచికిత్స చెయ్యడానికి ఇష్ట పడలేదు. వారు ధనికులు కాబట్టి తమ అల్లుడు శస్త్రచికిత్స ఇక్కడే జరగాలనుకొని బొంబాయిలోని ఒక హాస్పిటలు వారిని సంప్రదించి ఆపరేషన్ గురించి అమెరికా నుంచి ఒక సర్జనుని తీసుకొని వద్దామనుకున్నారు.

ఆయి వారిని మరొకసారి హెచ్చరించి వారిని నివారించే ప్రయత్నం చేసారు.

వారు ఒకరోజు నిర్ణయించుకొని శస్త్రచికిత్స నిమిత్తము బొంబాయి వెళ్ళారు. కాని అమెరికానుంచి డాక్టరు రాలేదు. బాబా ఈ విధంగా ముందుగానే హెచ్చరికలు పంపారు. రెండవసారి అంటే 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడం వల్ల కుదరలేదు. మరొకసారి వేరే కారణం వల్ల ఆపరేషన్ ఇంకా పొడిగించబడింది.

ఆయి, ఇవన్నీ మనకు బాబాగారు ఇస్తున్న హెచ్చరికలు అని చెప్పారు. ఆపరేషను ఇక్కడ వద్దని చెబుతున్నా ఆ కుటుంబసభ్యులు ఆమె మాటలు పెడచెవిని పెట్టారు. దీని మూలంగా ఆపరేషను వల్ల దీపక్ బావ చనిపోయారు.

ఈ యొక్క సంఘటనకు కుటుంబసభ్యులు అంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. దీపక్ తల్లి ఆయి వద్దకు వచ్చి తాము చేసిన తప్పులను క్షమించమని, తన విధవరాలైన కూతురు భవిష్యత్తు గురించి ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె కూతురికి ఏమి కాదని ఆయి భరోసా ఇచ్చారు. తరువాత ఆమెకు రెండవ వివాహము జరిగి చాలా సుఖంగా జీవించ సాగింది.

బాబా సచ్చరిత్రలో, బాబావారి సలహాలు విననివారు, వారుపడిన బాధల యొక్క దృష్టాంతాలు చూస్తాము. బాబాగారి సలహా అడిగినప్పుడు అవి తూచాతప్పకుండా విశ్వాసంతో పాటించాలని ఆయి అంటారు. అవి పాటించకపోతే, బాబాగారిని అవమానపరిచినట్లే అని ఆమె అభిప్రాయము.

చాలా విషయాలలో ఆయి సలహాలు ఇస్తుంటారు. కాని వారు సరిగా పాటించకపోవడం, వారు ఇష్టం వచ్చినట్లు చెయ్యడం వలన, ఆయి, ఇటువంటి వారు బాబాగారి సలహా తీసుకోకూడదని, వారు ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చని, తరువాత జరిగే కర్మలకు వారే బాధ్యులు అని ఆయి అంటారు.

తనను కలిసిన అనేకవేలమంది భక్తులలో వ్రేళ్ళల్లో లెక్కించదగినవారు, అంటే బాబా అంటే ప్రేమ, నిజమైన విశ్వాసము వున్నవారు కొద్దిమంది మాత్రమే అని ఆయి చెప్పారు. ఆ కొద్దిమందికి మాత్రమే నిజమైన భక్తి వుంది. బాబాగారు తరచుగా, నీకు కావలసింది నేను ఇస్తాను అని అంటారు. అదే నిజమైన ఆధ్యాత్మిక భావన, తన్ను తాను తెలుసుకోవడం, ఆత్మ సాక్షాత్కారం పొందడం.

# 25. బాబాగారి ప్రార్థనతో ఆయికి మంచిచీర

ఆయి ఎన్నో సంవత్సరాలుగా మాష్టర్‌జీని చీర కొని ఇవ్వమని అడగలేదు. తమ ఆర్థిక పరిస్థితి బాగోలేక చీర గురించి ఆలోచన విరమించుకొంది.

ఎవరైనా బయటి వ్యక్తులు హారతికి వచ్చేటప్పుడు మరియు బయటకు వెళ్ళేటప్పుడు ఒక చీర దాచుకొన్నారు. మిగతా చీరలు రంగు వెలిసిపోయి, చిరిగిపోయి, ఇంట్లో కట్టుకోవడానికి మాత్రమే పనికి వచ్చేవి వున్నాయి.

హారతి సమయంలో ఆమెకు వున్న ఒక మంచి చీర చిరిగిపోయింది. ఆమె నిస్పృహతో బాబా వున్న ఒక మంచి చీర కూడా కట్టుకోవడం ఇష్టం లేదా! నువ్వు నన్ను ఇలాగే వుండమంటే నీ ఇష్ట ప్రకారం ఇలాగే వుంటానని ఆయి బాబాతో నిష్ఠూరంగా అంది.

కాలిఫోర్నియా నుంచి ఒక ఆడ ఆవిడ బాబా దర్శనానికి వచ్చింది. ఆమెకు కలలో బాబాగారు నాకు కట్టుకోవడానికి చీర కావాలని అడిగారు.

ఆ కలకు అర్థము తెలియక, ఆమె మాపూసా మార్కెట్టుకి చీరలు కొనడానికి వెళ్ళింది. ఆమెకు చీరలు గురించి తెలియక అన్ని ఒకే రకం చీరలు 12 కొన్నది. బాబాగారు ఈ చీరలు ఇమ్మన్నారని, ఆయితో ఆమె చెప్పింది. ఈ సంఘటనతో ఆయి చాలా ఆనందపడి, బాబాగారి ఫోటో

ముందు కృతజ్ఞతతో కన్నీళ్ళు పెట్టుకుంది. విచిత్రము ఏమిటంటే ఇప్పటి వరకు ఆయికి బహుమతిగా వచ్చినవన్ని పసుపుచీరలే. తన బీరువా నిండా చీరలు వున్నాయని, ఆ చీరలు తిరస్కరించి భక్తుల మనోభావాలను కష్టపెట్టడం ఇష్టంలేదని ఆయి నవ్వుతూ చెప్పారు. ఇప్పటి వరకు ఆమెలో అదే, అదే సామాన్యంగా వుండడం, నిరాడంబరంగా వుండడం కనబడతాయి. ఆమె కొన్ని చీరలే కట్టుకుంటారు. మిగతావి భక్తుల అనుభవాలకు సంఘటనలకు గుర్తుగా వున్నాయి. తనకు సర్వస్యశరణాగతిని పొందిన వారి రక్షణ బాధ్యతలు బాబాగారు చూసుకొంటారు. వారి దయ పొందిన వారి జన్మ ధన్యం.

# 26. తిరిగి దొరికిన గ్రీకు దేశస్థుని పాస్‌పోర్ట్

గ్రీకు దేశస్థుడైన పీటరు అనే యువకుడు సెలవులపై గోవా వచ్చి, మాష్టర్‌జీ గురించి తెలుసుకొని వారిని కలుసుకోవాలని వారి వద్దకు వెళ్ళాడు.

పీటరు మాష్టర్‌జీ గారి పాత ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ వున్న సాయిబాబా ఫోటోలు మరియు ఇతర దేవతల ఫోటోలు చూసి, వారు ఎవరని అడిగాడు.

మాష్టర్‌జీ సాయిబాబా గురించి చెప్పిన మాటలు విని, ఈ భారతదేశం ఒక హాస్యస్పదమైన దేశము. ఇక్కడ చాలా మంది ప్రజలు, చాలమంది దేవతలు ఉన్నారు. చాలా వింతగా వుంది అని అన్నాడు.

బాబాగారి యొక్క విగ్రహం మాత్రమే ఎందుకు ప్రత్యేకంగా అలంక రించబడి వుంది అని అడిగాడు.

మాకు ఆ సాధువు అంటే నమ్మకము. నా భార్యకు అతను సాయి, మరియు సర్వదేవతల సమ్మేళము. మేము ఏ రకమైనా కష్టాలలో వున్నా ఆయన మమ్మల్ని వచ్చి ఆదుకుంటారని, అది మా యొక్క ప్రగాఢ విశ్వాసము అని చెప్పాడు.

ఇండియా అంతా అభూతకల్పనలతో, మూఢనమ్మకాలతో నిండి,

ఎక్కడ చూసినా గుడ్డి విశ్వాసము మరియు వింతైన నమ్మకాలతో నిండి వుంది అని అన్నాడు.

మాష్టర్‌జీ చాలా వినయంగా, అతడి యొక్క అమాయకత్వాన్ని అర్థము చేసుకొని, ఈ అన్ని విషయాలలోను మేము భాగస్వామ్యులము అని వినమ్రంగా చెప్పాడు.

పీటరు తన యొక్క జ్యోతిష్యాన్ని మాష్టర్‌జీకి ఇవ్వగా, కొంతకాలము ఆగి రమ్మనమని చెప్పారు. పీటరు తను వుండే బాగా బీచుకి వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి 11.00 గం॥ల తర్వాత పీటరు నలిగిపోయిన దుస్తులతోను, అలసటతోను, ఆయాసంతోను, బాధతోను, కష్టముతోను కనపడ్డాడు. మాష్టర్‌జీ ఇంటి తలుపు తట్టాడు. మాష్టర్‌జీ తలుపు తీసి మీ జాతకం ఇంకా తయారు అవ్వలేదని చెప్పారు.

పీటరు కల్పించుకుని, నేను దాని గురించి కాదు, మీ సహాయం గురించి వచ్చాను అని అన్నాడు.

నేనేమి సహాయము చెయ్యగలను అని మాష్టర్‌జీ అడిగారు.

మాష్టర్‌జీని కలిసాక బాగాలోని తన గదికి వెళ్ళానని, తరువాత సిమ్మింగ్ చేసి గదిలోకి వస్తే, తన పాస్‌పోర్ట్, డబ్బులు, పర్సు, కొన్ని ముఖ్యమైన కాగితాలు పోవడం గమనించానని అన్నిటి కంటె ముఖ్యం పాస్‌పోర్టు అని వారికి చెప్పగా, పోలీసులకు చెప్పమని మాష్టర్‌జీ అన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చెయ్యడం జరిగింది కాని వారివల్ల ఉపయోగం లేదని, బాబాగారు తనకు సహాయము చెయ్యగలరా అని అడిగాడు.

ఎందుకంటే ఇప్పుడు కొత్త పాస్‌పోర్టు పొందాలంటే నా మీద గ్రీసులో కొన్ని కేసులు ఉన్నాయి. అందువలన నేను ఎంబసీ వద్దకు వెళ్ళలేనని, అందువలన ఆయి సహాయము గురించి వచ్చానని చెప్పాడు.

బాబా మీద విశ్వాసము వుంటే నీకు తప్పక సహాయము చేస్తారని ఆయి అంది.

నాకు నమ్మకం వుంది అని ఆ క్షణంలో పీటరు అన్నాడు.

నీవు దేనిని అమితంగా ప్రేమిస్తావు. ఏమి లేకపోతే నీవు ఉండలేవు అని అయి అడిగారు.

నేను గంజాయి, డ్రగ్స్, గత 6-7 సంవత్సరాలుగా వాడతున్నాను. అది లేకపోతే నేను వుండలేను అని అన్నాడు.

మనశ్శాంతి గురించి ఇవన్నీ త్యజించడానికి నువ్వు సిద్దంగా వున్నావా అని ఆయి అడిగారు.

వారికి ఇవ్వడానికి, తన వద్ద డబ్బులు లేవని పీటరు అనగా, బాబాగారు వ్యాపారస్తుడు కాదు, ఆయన ఇక్కడ షాపు ఏమి తెరచుకొని కూర్చోలేదు. నువ్వు అన్ని త్యజించడానికి సిద్ధమేనా అని అసహనంగా అన్నారు.

కొద్ది క్షణాలు ఆలోచించి చివరకు ఒప్పుకున్నాడు. అతనిలోని చెడు కరిగి పోయింది. తన బ్యాగులో వున్న ఇంజెక్షన్లు బాటిల్సు వారికి ఇవ్వడానికి సిద్ధమైనాడు.

నువ్వు తిరిగి వెళ్ళవచ్చును, బాబాగారు నీ యొక్క రక్షణ బాధ్యత తీసుకొన్నారు. నీకు పోయిన వస్తువులు అన్ని తిరిగి వస్తాయని ఆయి

చెప్పారు. కాని ఆ వస్తువులు తిరిగి ముట్టుకోకూడదని చెప్పారు.

నీవు పోగొట్టుకున్న వస్తువులు నీకు దగ్గరలోనే దొరుకుతాయని మాష్టర్‌జీ కాకతాళీయంగా చెప్పారు.

పీటరు వెనక్కి వెళ్ళిన తరువాత డ్రగ్స్ తీసుకోవడం మానివేసాడు. అయితే అతని శరీరంలో బాధతో వణుకు వచ్చింది. అతని స్నేహితులు అతన్ని హాస్పిటలులో జాయిను చేసారు. పీటరు, ఇక మీదట గంజాయి తీసుకోకూడదని నిశ్చయించుకున్నాడు.

ఒక నెల తరువాత పీటరు, మాష్టర్‌జీ మరియు ఆయిని కలిసి తను పోగొట్టుకున్న పర్సు గురించి అడిగాడు. ఆయిని సంప్రదించిన తరువాత, బాబాగారి మీద విశ్వాసం వుంచుకొని కంగారుపడకు. నీవు పోగొట్టుకున్న వస్తువు నీకు దగ్గరలోనే దొరుకుతుంది అని మాష్టర్‌జీ చెప్పారు.

కొద్దిరోజుల తరువాత పీటరు, మాష్టర్‌జీ ఇంటికి వచ్చాడు. ఏదో అద్భుతం జరిగింది, అందుకే అతని కళ్ళలో ఆనందబాష్పాలు కనపడ్డాయి. నా బ్యాగు దొరికింది. నేను పోగొట్టుకున్న వస్తువులు అన్ని అందులో వున్నాయి అని చెప్పాడు. ఉదయము నా గదిప్రక్కన తోటలో కుక్క ఏదో తవ్వుతోంది. నేను అనుమానం వచ్చి చూసేసరికి అందులో ఒక ప్యాకెట్టు కనపడింది. అది పైకి లాగి చూసాను. కొంత తడిగా వుంది కాని అన్ని కాగితాలు అందులో వున్నాయి అని చెప్పాడు. ఆయన చాలా ఆనందంగా, ఆశ్చర్యంగా వున్నారు. ఆయితో నాకు చాలా సంతోషంగా వుంది. ఎంత డబ్బులు కావాలని అడిగాడు.

మేము బాబా గురించి ఇక్కడ షాపు ఏమి తెరవలేదు. అక్కడ ఫుట్‌బాల్

గ్రౌండ్‌లో ఆడుకుంటున్న పిల్లలకు వీలైతే స్వీట్లు పంచిపెట్టు అని వినయంగా చెప్పారు.

మరుసటి రోజు పీటరు, తన కారు నిండా స్వీట్లు, కేకులు, గ్రుడ్లు తీసుకు వచ్చి బాబాగారి ముందు పెట్టాడు. అప్పుడు, ఆయి ఇంట్లో లేరు. ఆమె ఇంటికి వచ్చిన తరువాత పీటరుకి కబురు పంపి ఆ వస్తువులను గ్రౌండ్‌లో ఆడుకుంటున్న పిల్లలకు ఇవ్వమని చెప్పారు.

పోలీసుల వద్దకు వెళ్ళి పీటరు మొత్తము జరిగిన విషయము చెప్పి, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకున్నాడు. కాని పోలీసులకు, మాష్టర్‌జీకి ఆ పోయిన పర్సు గురించి అన్ని విషయాలు తెలుసును అని అనుకొన్నారు. ఈ విషయంలో మాష్టర్‌జీ దొంగ అని చెప్పారు. ఈ విషయం పట్టించు కోకుండా పీటరు ఫిర్యాదు ఉపసంహరించుకుని తన గదికి వెళ్ళిపోయాడు.

పీటరు నాన్నగారు, మాష్టర్‌జీని కలిసారు. తనకు ఇంగ్లీషు రాక పోయినా, తన సొంతభాషలో 6 సంవత్సరాలుగా మందులకు బానిస అయిన తన కుమారుడిని రక్షించినందుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

పీటరుకి బాబాగారి మీద వున్న విశ్వాసము మరియు సర్వస్వ శరణాగతి దృఢవిశ్వాసము, ఒక గొప్ప లీల అని మాయి, మాష్టర్‌జీతో అన్నారు.

నేను ఒకసారి ఈ విషయమై ఆయితో మాట్లాడగా తను చేసింది ఏమి లేదని, ప్రతివారికి విశ్వాసము మరియు భక్తి అనేది ముఖ్యము అని అన్నారు. బాబాగారు చెప్పిన మాటలు, "నా మీద విశ్వాసం వుంచిన భక్తులను నేను రక్షిస్తానని" చెప్పినది. ఈ విషయంలో ఋజువు అయ్యాయి. సాయి మన రక్షకుడు.

బాబాగారిని తల్లిలాగ చూడమని ఆయి తరచుగా అంటుంటారు. ఈ పిల్లవాడికి, తల్లి మీద ఎంత నమ్మకమో, అంత నమ్మకం బాబా మీద వుంచాలని అంటారు. వారి రక్షణలోకి నీవు వెళ్ళినప్పుడు, నీవు చింతించవలసిన అవసరము లేదు.

# 27. చెవిదిద్దులు దొరికిన వైనం

ఒకరోజు ఉదయము మాష్టర్‌జీ స్కూలుకి వెళ్ళుతుండగా ప్రక్కనే వున్న ముసలి ఆమె మాష్టర్‌జీ, మాష్టర్‌జీ అని బాధతో పిలవసాగింది.

ఆవిడ కొబ్బరికాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ, చాలా దుర్భర పరిస్థితులలో వుంది. ఆమె కూడబెట్టిన డబ్బులతో చెవిదిద్దులు కొనుక్కుంది. ఆ రోజు ఉదయము ఒక చెవిదిద్దు కనపడలేదు. అంతా వెదికిన తరువాత, అవి కనపడక పోయినప్పటికి, ఆందోళన మొదలైంది.

ఆమెకు, ఆయి మరియు మాష్టర్‌జీ యొక్క మహత్తులు, అద్భుతాలు తెలుసును. అందువలన ఆమె మాష్టర్‌జీతో తను పోగొట్టుకున్న చెవిదిద్దులు గురించి అడగగా, తాను స్కూలుకి వెళ్ళే హడావుడిలో వున్నానని, ఆమెకు అవి తప్పక దొరుకుతాయని చెప్పారు. తనకు అవి ఎక్కడ దొరుకుతాయని ఆమె అడగగా, అవి తప్పకుండా దొరుకుతాయని చెప్పి మాష్టర్‌జీ వెళ్ళిపోయారు.

మాష్టర్‌జీ సమాధానంతో తృప్తిపడక, ఆమె ఆయి వద్దకు వెళ్ళి విషయం అంతా చెప్పి వారి అభిప్రాయం అడిగింది.

మాష్టర్‌జీ ఏమి చెప్పారని ఆయి అడిగింది.

మాష్టర్‌జీ పోయిన వస్తువులు దొరుకుతాయని చెప్పారని చెప్పింది. వారు చెప్పినట్లే తప్పక దొరుకుతాయి. విశ్వాసము మరియు సహనము వుంచమని ఆయి అన్నారు.

అసహనంతో మళ్ళీ మళ్ళీ ఆమె అడగగా ఆయి తిరిగి అదే సమాధానం చెప్పారు. బాబా మీద విశ్వాసం వుంచు అని చెప్పారు. మాష్టర్‌జీ చెప్పినట్లు, చెవిదిద్దు వస్తుందని చెప్పారు.

ఆయి మాటల మీద విశ్వాసంతో ఆవిడ ఇంటికి వెళ్ళిపోయింది. ఆమెతోటి వారి వద్దకు వెళ్ళి, తన చెవిదిద్దు పోయిన విషయం, మాష్టర్‌జీ, ఆయి ఇచ్చిన హామీ గురించి చెప్పింది. ఇంత చిన్న దిద్దు ఎలా దొరుకుతుంది అని అందరు కొట్టిపారివేశారు.

ఆ ముసలి ఆమె అందరితోను, చెవి రింగు గురించి చెప్పసాగింది. కాలం గడిచి పోయింది కాని దాని ఆచూకి లేదు. చుట్టుప్రక్కల వాళ్ళు హేళనగా మాట్లాడుతూ అవి మర్చిపోమని చెప్పారు.

ఆయి దగ్గరికి మళ్ళీ వెళ్ళగా, ఎప్పుడు ఎలాగ అనేది మాత్రము తెలియదు కాని తప్పకుండా దొరుకుతుంది అని చెప్పారు. అందువలన సహనంతోను, విశ్వాసంతోను వుండు అని చెప్పారు.

ఒక సంవత్సరకాలము జరిగిపోయింది. ఈ విషయమై ముసలావిడ మర్చిపోయింది. అది కొబ్బరికాయలు ఏరుకొనే సమయము. అందువల్ల, కొబ్బరిచెట్లు నాటే కార్యక్రమంలో ఆమె నిమగ్నమయి పోయింది.

ఒక ఉదయము, ఆయి వరండా ప్రక్కన మొక్కలు నాటుతుండగా, కాలికి ఏదో పదునైన వస్తువు గుచ్చుకొని తీవ్రనొప్పి రాసాగింది. అది

గాజుపెంకు, లేక మేకు అనుకొని కాలినుంచి లాగేటప్పటికి, ఆమె ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. అది పోయిన చెవిదిద్దు.

అటువంటి చిన్నవస్తువు దొరకడం ఒక అద్భుతం. ఒక సంవత్సర మున్నర తరువాత ఆమె పోగొట్టుకున్న చిన్న వస్తువు, అందరూ నడిచేదారిలో దొరకడం ఒక అద్భుతం.

ఇది మన తార్కిక మనస్సుకు అంతుబట్టని విషయం. ఈ విషయము వెంటనే, ఆయి మాష్టర్‌జీకి చెప్పి తన కృతజ్ఞతలు చెప్పుకుంది. ఈ విషయం తెలిసి గ్రామస్థులు అందరు ఆశ్చర్యపోయారు.

తమ నామస్మరణ చేసిన వెంటనే సాధు సత్పురుషులు బాబాగారు కాని, స్వామి సమర్థ అనూహ్యరీతిలో తమ భక్తుల కోరికలు తీరుస్తారు. ఈ లీల దీనిని ధృవ పరుస్తుంది. ఆయి ముందుగా ఒక నిజమైన భక్తుడిగా బాబాగారి మీద పూర్తి విశ్వాసము మరియు నిజాయితీ వుండాలని ఆయి ముందుగా నియమము పెడతారు.

తరువాత జరిగే లీల ఇంకా గొప్పది, వెల కట్టలేనిది. మేము చెదలు కొట్టిన బాబాగారి చిత్రపటము వెదుకుతుండగా (ముందు కథలో చెప్ప బడినది), ఫోటో అట్ట వెనుకనుండి చేతివ్రాతతో వ్రాయబడిన, ఒక పాత కాగితము బయటపడింది. అది బాబాగారితో పూర్వము జరిగిన భక్తుల అనుభవాలు. మాష్టర్‌జీకి ఈ వ్యక్తి గురించి తెలుసుకాని, ఆ జరిగిన సంఘటన మరిచిపోయారు. సంవత్సరాల తరబడి, ఎన్నో అద్భుతమైన లీలలు, సంఘటనలు జరిగాయి, కాని ఇది ఒక విశిష్టమైన, ప్రత్యేకమైన కథ. మా వద్దకు అనూహ్యరీతిలో చేరింది. ఇది తరువాత అధ్యాయంలో వివరించబడినది.



మాష్టర్‌జీ జ్యోతిష్యం చదువుట

# 28. బస్సుకండక్టరును అంతర్ధానం చేసిన బాబా

అది 1984వ సంవత్సరం అనంత చతుర్థి పండుగ రోజు అందరితో పాటే సాయంత్రం హారతికి నారాయణ్ అనే సాయి అంకిత భక్తుడు కూడా వున్నాడు. అతను పాంజిమ్ మరియు కాలన్‌గూటీ మధ్య బస్సును నడుపుతాడు.

భక్తులతో పాటు నారాయణ్ కూడా హారతి పాడాడు. అందరూ వెళ్ళిపోయిన తరువాత మాష్టర్‌జీతో నారాయణ్ పిచ్చాపాటిగా మాట్లాడు తున్నాడు.

మాయి, నారాయణ్‌తో నీ బస్సు ఏమైంది? బాబాగారి ముఖంలో, నీ గురించి ఆందోళన కనపడుతుందని చెప్పారు. నారాయణ్ కూడా బాబాగారి ముఖంలో అసహనం చూసారు.

ఈ లోపుల హడావుడిగా నారాయణ్ గురించి ఒక వ్యక్తి పరుగెత్తుకొని వచ్చి, కొంతమంది ప్రయాణికులు కావాలని కండక్టరుతో గొడవపడ్డారని, పెద్ద కోట్లాట జరిగింది అని చెప్పాడు. మేము బస్సును బస్టాండు వెనుకవైపున సముద్రము వైపు బస్సుని పెట్టాము. ఈ బస్సుని మరల తిరుగు ప్రయాణంలో పట్టు కుందామని ప్రయాణికులు రోడ్డు మీద వున్నారు. మేము కాండొలిమ్ వెళ్ళిపోయాము. తిరుగు ప్రయాణంలో బస్సుని పట్టుకోవాలని చూస్తున్నారు

అని, మీరు త్వరగా రావాలని చెప్పాడు.

నారాయణ్, ఆయి మరియు బాబాగారి ఆశీర్వాదం తీసుకుని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి, ఆ వచ్చిన మనిషితోను, కండక్టరుతోను బస్సులో ప్రయాణమయ్యాడు.

ఆరోజు మంచిరోజు అవడం వల్ల సముద్రపు ఒడ్డున గణేష్ నిమజ్జనము జరుగు తున్నది బస్సులోనికి జనం ఎక్కి దిగుతున్నారు కాని గొడవ ఏమి జరగలేదు.

కాలన్‌గూటె నుంచి వారు పాంజిమ్ క్షేమంగా చేరుకున్నారు. వారు కాలన్‌గూటె నుంచి తిరిగి వెళ్ళుతుండగా కాండొలిమ్ దగ్గర అంతకు ముందు ఘర్షణ పడ్డ ప్రయాణికులు బస్సును ఆపి, కండక్టరు గురించి వెదికి, అతడు దొరికితే కొట్టాలని చూసారు. (ఆ కాగితంలో ఘర్షణ ఎందుకు జరిగిందో వ్రాయలేదు. కాని అది చాలా సీరియస్ విషయం అని మాత్రము తెలుస్తుంది.)

కోపంగా వున్న ప్రయాణికులు బస్సుకు అడ్డంగా రాళ్ళుపెట్టి, ఆ కండక్టరు ఎక్కడ అని అడిగారు. నారాయణ్ బస్సు దిగి విషయం ఏమిటని అడిగాడు.

అతడి మాటలు వినే పరిస్థితిలో ఉద్వేకంగా వున్న ప్రయాణికులు లేరు. వారు కోపంతో అరుస్తూ, బస్సులోపలికి వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆ బస్సు కండక్టరు ఎక్కడ మా ముందుకు తీసుకురండి అని అరుస్తున్నారు.

ఈ పరిస్థితిలో, తన ప్రాణానికి ముప్పు ఉందని నారాయణ్ గ్రహించాడు. తన మీద దాడిచేసి కండక్టరుని చంపేస్తారని భయం వేసింది. మనస్సులోనే సాయినాథుని తమల్ని రక్షించమని వేడుకొన్నాడు.

జనసందోహం ఎక్కువైంది. సుమారు 25 మందిదాక ప్రోగయ్యారు. వారు కోపంతో, బస్సు తలుపు తెరుచుకొని డ్రైవరు దగ్గరకు తోసుకుంటూ వెళ్ళారు. అక్కడ నారాయణ, డ్రైవరు మరియు కండక్టరు వున్నారు. కండక్టరు ఎక్కడ అని గట్టిగా అరవసాగారు.

నారాయణ్‌కి అంతా అమోయమంగా వుంది. ఒణుకు వస్తున్నది.

అక్కడ బాబా తన లీలను చూపించారు. 25 జతల కళ్ళు, కండక్టరుని వెతుకుతున్నాయి. కాని ఆశ్చర్యంగా, ఆ కండక్టరు, నారాయణ్ వెనుక దాక్కుని వున్నాడు.


ఆ జనము బస్సు అంతా వెతికారు కాని కండక్టరు దొరకలేదు.

ఇదంతా బాబాగారి లీల అని నారాయణ్‌కి అర్థము అయ్యింది. కొంత మంది దిగిపోగా మరల కొంతమంది బస్సులోకి ఎక్కి కండక్టరు గురించి వెదకసాగారు, కాని అతను కనపడలేదు.

బాబాగారు ఒక అద్భుతమైన దైవత్వం కల ఇంద్రజాలికుడు అని నారాయణ్ మనస్సులో అనుకున్నాడు. ఎందుకంటే అక్కడ గుమికూడిన జనం యొక్క ఉద్రిక్తత చూస్తుంటే, బస్సుని, కండక్టరునికూడ తగుల బెట్టేవారని అనుకొన్నాడు. జనం వెళ్ళిపోగానే నారాయణ్ తన బస్సుని పోలీస్‌స్టేషన్‌కి తీసుకువెళ్ళి అక్కడ మామూలుగా ఫిర్యాదు చేసాడు. అతడు గుడికి వచ్చి బాబా పాదాల మీద పడ్డాడు.

गेल्या वर्षी अनंत चतुर्दशी दिवशी झालेली विचित्र घटना. मी नेहमी प्रमाणे कलंगुटला त्या दिवशी संध्याकाळी दिवे लागणीच्या सुमारास गेलो. मास्तरांच्या घरी साईंच्या आरतीची तयारी सुरु होती. मी पण आरतीत सामील होऊन, जोर जोराने आरती म्हटली. आरती झाली. प्रसाद वाटला गेला. नंतर मी जरा मास्तर बरोबर गप्पा मारीत बसलो. लगेच मास्तरांची पत्नी तेथे आली आणि तिने मला विचारले, "नारायण, बस कुठे आहे? ती म्हणाली बाबा आज जरा चिंताग्रस्त दिसत आहेत. मी पाहिले मला पण तसेच दिसले. येथील मूर्तित श्रीच्या मुखावर हाव भाव बदलत असतात असा पुष्कळांचा अनुभव आहे. थोड्या वेळात मला कोण एक धावत धावत बोलावण्यास आला. "तुमच्या बस मध्ये जर भांडण झाले आहे". मालक या नात्याने मला लगेच कलंगुट बस स्टँडवर (समुद्र किनारी) जाणे भाग पडले. माझा ड्रायव्हर म्हणाला मी आता उतरतो, कांदोळी येथे आमच्या क्लीनरशी कुणाचे संध्याकाळी मोठे भांडण झाले. ते आता परत कांदोळीला बसची वाट पहात आहेत — त्यांना क्लीनर हवा आहे — त्याला ते झोडून काढणार आहेत. मी कंडक्टर, क्लीनर यांना घेऊन स्वतः कांदोळीला बस नेली. अनंत चतुर्दशी असल्याने श्री गणपती विसर्जनासाठी पुष्कळ जन समुदाय कांदोळी बाजारात उपस्थित होता. कांदोळीला बस थांबली, थोडे लोक बस मध्ये चढले, थोडे उतरले. पण गडबड काही झाली नाही. मी बस घेऊन पणजीला गेलो आणि परत बस घेऊन थोड्या वेळाने कांदोळीला आलो तोच काही लोकांनी बस थांबवल्याचे पाहून गाडीपुढे मोठ मोठे दगड ठेवले. काही जण गाडीत चढले आणि क्लीनरला शोधू लागले. मला विचारू लागले क्लीनर कुठे आहे? मी म्हटले काय झाले मला सांगा. तर कोणीच ऐकून घेण्याच्या मनस्थितीत नव्हते. वातावरण तापू लागले. लोक गाडीला धक्के मारू लागले. लोक ओरडू लागले — कुठे आहे तो क्लीनर — झोडा त्याला. मी घाबरून गेलो. मालक या नात्याने क्लीनरची जबाबदारी माझ्यावर होती. मी मनोभावे श्री साईला शरण गेलो आणि म्हणालो "बाबा तुम्हीच आता तारा अगर मारा".

२५ एक मंडळी कॅबिन मध्ये घुसली — क्लीनरला पकडण्यासाठी — आणि क्लीनर त्यांच्या समोर कॅबिन मध्ये बसलेला. मला विचारतात "कुठे आहे क्लीनर?" मी काहीच बोललो नाही. काय घडले कुणास ठाऊक — कुणालाच क्लीनर दिसेना — समोर बसलेला असून सुद्धा



ती मंडळी उतरली – दुसरी चढली – कुणालाच फकीर दिसेना!!
सगळ्यांची नजर बंदी झाली होती। बाबा मोठा जादूगार आहे!
नंतर मी बस कलंगुट पोलीस स्टेशन मध्ये नेली आणि योग्य
कारवाई केली. नंतर सर्व प्रकरण मिटले. जर फकीर त्यांच्या
नजरेस पडला असता – तर त्याचा नक्कीच मुडदा पडला असता –!!
~~कारण~~ मी लगेच दुसऱ्या दिवशी कलंगुटला सकाळी येऊन बाबांना
साष्टांग केला आणि म्हणालो, "साईनाथा, असाच पाव –
भक्तासाठी त्वरया धाव"!!

नारायण शास्त्री आगरवाडेकर
पो. पिळर्ण – मायकावाडा –
बारदेश – गोवा.

చేతివ్రాతతో వ్రాయబడిన భక్తుల అనుభవాలు

# 29. బాబా సన్నిహితులను - కలుసుకోవాలనే ఆకాంక్ష

ఆయి మూడవసారి పిల్లలతో మాత్రమే షిర్డి వెళ్ళినప్పుడు, ఆమెకు గుడి బయట కూర్చున్నప్పుడు, బాబాతో సన్నిహితంగా మెలిగే భక్తులను కలుసుకోవాలనే ఆలోచన మదిలో కలిగింది.

ఒక పదినిమిషాల తరువాత అందమైన చీర మరియు బంగారు నగలు ధరించిన ఒక యువతి వచ్చి మీరు పిల్లలతో నాతో రండి, వారికి కూల్‌డ్రింక్స్ ఇప్పిస్తాను అని అంది.

ఆయి ముందు తిరస్కరించినా, ఆ అమ్మాయి గౌరవంగా చేసిన అభ్యర్థనను కాదనలేకపోయింది.

ఆ చుట్టుప్రక్కల వాళ్ళు ఆమెను పరిచయమైన వ్యక్తిగా చూస్తున్నారు. ఆమె గుడికి దగ్గరలోని ఇంటికి తీసుకెళ్ళి, పిల్లలకు వేడిపాలు ఇచ్చింది.

తరువాత ఆయి, ఆమె మహల్సాపతితోపాటు సాయితో అత్యంత సన్నిహితంగా వుండే తాత్యాపాటిల్ కోడలు అని తెలుసుకొంది. వారు ఇద్దరు బాబాతో మసీదులో పడుకొనేవారు. వారు బాబాకు ఎంత

సన్నిహితులో వారి ప్రాముఖ్యత ఆయికి అర్థం అయ్యింది. మరియు బాబాగారు తన చిన్న కోరికను తీర్చినందుకు అంతులేని ఆనందము పొందింది.

బాబాకు ఎవరైతే సర్వస్య శరణాగతులు అవుతారో, వారు బాబాగారి అనుభవాలు పొందుతారు అని ఆయి అంది. బాబాగారిని తల్లిలా ప్రేమించు, ఆయన నిన్ను బిడ్డలా చూసుకొంటారు. వారి యొక్క ప్రేమ, రక్షణ, దయ, ఎప్పుడు నీమీద వుంటాయి అని ఆయి అంది.

ఆయి అనుభవాలు గురించి చాలామంది అడుగగా, తనకు ఏమి తెలియదని, తాను ఏమి చేయనని చెప్తారు. బాబాగారి మీద విశ్వాసము మరియు నమ్మకంతో అన్ని సాధ్యం అవుతాయి అంటారు.

# ౩౦. ధనంతో కర్మ సంక్రమణ

కొద్ది సంవత్సరాల క్రితం పెద్ద హోదాలో వున్న మంత్రి ఒక ఆమె మాష్టర్‌జీ మరియు ఆయిని కలిసి జ్యోతిష్యం చెప్పించుకొన్నారు. జ్యోతిష్యం అయిన తరువాత వారిద్దరితో తాను కొంచెం ఒడుదుడుకులలో వున్నానని వారి సహాయము, మార్గదర్శకత్వం కావాలని అడిగింది. వారితో మాట్లాడిన తరువాత ఆమెకు మంచి ఓదార్పు, ధైర్యం కలిగాయి.

అకస్మాత్తుగా ఆమె తన పర్సులోంచి పదివేలు తీసి ఆయికి ఇచ్చింది. అప్పుడు మాష్టర్‌జీ జీతము నెలకు 120/- రూపాయలు మాత్రమే. ఇంత మొత్తము వారికి బంపర్ ప్రైజ్ వచ్చినట్లు అయ్యింది. మాష్టర్‌జీ దిగ్భ్రాంతి చెందారు.

ఆయి ఆమెతో, మీకు మీ గౌరవానికి ధన్యవాదాలు. కాని ఇప్పుడు మేము స్వీకరించలేము అని అన్నారు.

ఆ డబ్బును ఆమెకిచ్చివేసారు. ఆమె చాలా బాధతో అక్కడ నుంచి వెళ్ళిపోయింది.

ఇంత డబ్బు ఎందుకు తిరిగి ఇచ్చేసావు? మన దగ్గర డబ్బులు లేవు కదా అని కలత చెంది, మాష్టర్‌జీ అన్నారు.

మనము చుట్టు ప్రక్కలవాళ్ళ నుంచి 20/ రూపాయలు తీసుకున్నప్పుడు, 10,000/– తీసుకుంటే తప్పు ఏంటి అన్నారు.

20 రూపాయలు, పదివేల కంటె గొప్పవి. డబ్బుతో వచ్చే కర్మ మీకు తెలియదు. ఒక్కొక్క రూపాయకి ఒక్కొక్క విలువ వుంటుంది. అన్ని ఒకేలాగ కనిపించవచ్చు కాని వాటి విలువ వేరు అని ఆయిన సమాధాన మిచ్చారు.

మాష్టర్‌జీ నిస్పృహ చెందినను ఆయి చెప్పినది అర్థము చేసుకున్నారు. బాబాలాగ ఆయి లెక్కల విషయంలో చాలా ఖచ్చితంగా వుంటారు. ఒక దుకాణదారునికి రెండు రూపాయలు ఇవ్వవలసి వచ్చి, తన ప్రయాణాన్ని కూడా ఆయి మానుకొన్నారు.

బాబాగారు తరచూ, రాజరికము కంటె, బీదరికమే మేలు అని అనేవారు. అదే విధంగా, ఆయి జీవితము అంతే సాధారణంగానూ, మరియు తృప్తితోను జీవించారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. ఎందుకంటే, ఆయి కోరితే, చాలామంది బహుమతులు ఇచ్చి వుండేవారు. కాని ఆమె ఎప్పుడూ అలా చెయ్యలేదు. ఆయి యొక్క గొప్పతనము ఏమిటంటే తన వద్దకు వచ్చే బీదవారిని, గొప్పవారిని ఒకే విధంగా చూసేవారు, ఆదరించేవారు.

# 31. ప్రమాద హెచ్చరిక

అది 1988వ సంవత్సరము. మపుసా ప్రాంతంలో మోటారు గ్యారేజ్ నడుపుకుంటున్న సాయిభక్తుడు అయిన దయానంద్ వారి మిత్రులు ఆయిని, మాష్టర్‌జీని కలియడానికి వచ్చారు.

దయానంద్ కొత్త అంబాసిడరు కారు కొన్నాడు. అందులో ఆయిని, మాష్టర్‌జీని షిర్డి తీసుకు వెళదామని వారిని ఆహ్వానించడానికి వచ్చాడు. మాష్టర్‌జీ 3 వారాలు స్కూలు సెలవు వుంది కాబట్టి, అతను ఒప్పుకున్నాడు. ఆయికి పిల్లలను చూసుకోవాలని తను రాలేనని చెప్పింది.

షిర్డి యాత్ర వెళ్ళడానికి ఆయి యొక్క అనుమతి అడిగారు మరియు ఉ॥ 3.00 గంటలకు వచ్చి మాష్టర్‌జీని తీసుకువెళతామని చెప్పారు. 3.00 గంటలకు బయలుదేరితే షిర్డి సాయంత్రము చేసుకోవచ్చని వారి ఉద్దేశము.

అనుకొన్న విధంగానే వారు ఆయి ఇంటికి వచ్చారు. అందులో 3 నెలల పాపతో పాటు 9 మంది వున్నారు. ఆయి అందరికీ టీ ఇచ్చారు.

వాళ్ళు బయలుదేరుతుండగా, ఆయి, దయానంద్‌తో సూర్యస్తమయం 7 గం॥ తరువాత కారు నడపవద్దు. మీరు 7 గంటలు దాటిని తరువాత కారుని ఎక్కడైనా ఆపుకోండి అని హితవు చెప్పారు. ఎందువల్ల అని

దయానంద్ అడగగా మీరు రాత్రి 7 గంటల తరువాత ప్రయాణము చేస్తే ప్రమాదము జరిగే అవకాశము వుంది. మీరు రాత్రిపూట ఎక్కడైనా విశ్రాంతి తీసుకుని ఉదయాన్నే బయలుదేరండని హితవు చెప్పారు. వారు కొత్త కారు కొన్న హుషారులో ఆయి మాట పెడచెవిని పెట్టారు. ఒకరి తరువాత ఒకరు డ్రైవింగు చేస్తు సాయంత్రానికి షిర్డి చేరుకొన్నారు.

బాబా దర్శనం తరువాత వారు చుట్టుపక్కల వున్న పుణ్యక్షేత్రాలు అన్ని దర్శనం చేసుకొని, గోవా వెళ్ళేముందు, త్రయింబకేశ్వరం చేరుకొన్నారు.

త్రయంబకేశ్వర్ దర్శనం చేసున్నాక వారితో ఉన్న ఆడవారు, దారిలో కనపడిన ఊరిలో కూరగాయలు కొందామని, గోవాకంటే చవకగా వున్నాయని చెప్పి, 60 కిలోల కూరగాయలు కొనుక్కొని కారు పైన జాగ్రత్తగా కట్టి బయలుదేరారు.

వారు పూణే సాయంత్రము 5.30కి చేరుకున్నారు. మాయి అన్న మాటలు గుర్తుకువచ్చి మాష్టర్‌జీ వాళ్ళయొక్క ప్రణాళిక ఏమిటని అడిగారు.

ఇక్కడ కొల్హాపూర్ దగ్గరని, వాతావరణం బాగుంది కాబట్టి ప్రయాణము కొనసాగిద్దామని ఆ కుర్రవాళ్ళు చెప్పారు. రాత్రి 7.30 తరువాత ప్రయాణము చెయ్యవద్దని ఆయి చెప్పిన మాటలు మాష్టర్‌జీ గుర్తు చేసినా, ఫర్వాలేదని, వారు కొట్టిపారవేశారు. మాష్టర్‌జీకి అయిష్టంగా వున్నా వాళ్ళు ఎక్కువమంది అవడం వలన వాళ్ళమాట కాదనలేకపోయారు.

పూణే ఊరు బయట వీళ్ళు భోజనం చేసి బయలుదేరుదామని అనుకున్నారు. అప్పటికి సమయం రాత్రి 9.30 అయ్యింది. మాష్టర్‌జీ

దయానంద్‌కి ఆయి మాటలు మరల గుర్తు చేసారు. ఈ రాత్రికి ఇక్కడే వుండి రేపు ఉదయం ప్రయాణము చేద్దామని చెప్పారు.

ఇది కొత్తకారు. మీరు భయపడకండి, కూరగాయలు కూడా పాడైపోతాయి అని చెప్పాడు. కూరగాయలు మనకు కష్టాల్ని తీసుకువస్తాయి అని మాష్టర్‌జీ అన్నారు.

అప్పటికి రాత్రి 8.30కి వాళ్ళు కాట్‌రాజ్ ఘాట్ వద్ద ఉన్నారు. మాష్టర్‌జీ మరల ఆయి మాటలు గుర్తు చేయగా, ఆడవాళ్ళకి భయం ఎక్కువ అని దయానంద్ కొట్టిపారవేశాడు. మేము అందరం నైపుణ్యం గల డ్రైవర్లమని కొట్టిపారవేశాడు. 30 కి.మీ. దాటిన తరువాత కారు ఆగిపోయింది. కుర్రవాళ్ళు అందరూ నైపుణ్యం గల మెకానిక్‌లు అవడం వల్ల వెంటనే కారుని బాగుచేశారు. మళ్ళీ ఇది అశుభానికి సూచకమని మాష్టర్‌జీ ప్రయాణం ఆపుదామని చెప్పినా వారు వినలేదు.

వాళ్ళు కొల్హాపూర్ దారిలో సొరంగం దాటిన తరువాత మరల కారు ఆగిపోయింది. ఇది అశుభమని మాష్టర్‌జీ చెప్పినా వారు, వారియొక్క మాటని కొట్టిపారవేశారు. ఇది కొత్తకారు అవటం ఇటువంటి సమస్యలు వస్తాయని కొట్టిపారవేశారు.

వాళ్ళందరూ మెకానిక్‌లు అవ్వడం వలన, మరల కారుని బాగుచేసి బయలుదేరారు. అప్పటికి అర్ధరాత్రి 1.00 అయ్యింది. కుర్రవాళ్ళందరూ జోక్స్ వేసుకొని కబర్లు చెప్పుకుంటూ వున్నారు. మరికొందరు నిద్రపోతున్నారు. కొల్హాపూర్‌కి 140 కి.మీ. దూరంలో వున్న వతార్ జంక్షన్ చేరుకున్నారు.

వీరు కళ్ళు మూసి తెరిచేలోపల ఒక లారీ వీళ్ళని దాటుకుంటూ వచ్చి వీళ్ళ కారుని గుద్దింది. ఇదంతా ఒక రెప్పపాటు కాలంలో జరిగింది. కారు బాగా దెబ్బతిని రోడ్డుప్రక్కకి పడిపోయింది. ఈ యొక్క ఒత్తిడికి కారులోంచి కొంతమంది బయటకు విసిరివేయబడ్డారు.

వీరిని గుద్దిన లారీవాడు ఆపకుండా వెళ్ళిపోయాడు. అక్కడ ఎవ్వరూ లేరు. అర్ధరాత్రి, అంతా నిశ్శబ్దంగా వుంది. 15 నిమిషాలు తర్వాత మాష్టర్‌జీకి మెలకువవచ్చి చూసేటప్పటికి కారు బాగా దెబ్బతిని వుంది. అది పూర్తిగా దెబ్బతిని బాగా తునాతునకలై పోయింది.

ఎవ్వరు కూడ స్పృహలో లేరు. మాష్టర్‌జీ తన శరీరాన్ని కూడదీసుకొని, చాలా కష్టంగా రోడ్డుమీదకు చేరుకున్నారు. ఎవ్వరుకూడ వెహికల్సు ఆపడం లేదు. చివరకు ఒక లారీ అతను ఆపాడు.

ఆ లారీ డ్రైవరు కారువైపు హెడ్‌లైట్స్ వెయ్యగా అందరు కారు చుట్టూ స్పృహలేని స్థితిలో వున్నారు. అక్కడ బాగా చలిగా వుంది. వాళ్ళు నెమ్మదిగా కోలుకుంటున్నారు. చిన్నచిన్న దెబ్బలు తప్ప ఎవ్వరికి కూడా పెద్దగాయాలు తగలలేదు. ఆ చిన్నపాపకూడ ఆ దెబ్బతిన్న కారులో సురక్షితంగా వుంది.

హైవే పోలీసులు వచ్చి, ఎంక్వైరీ చేసి రిపోర్టు రాసుకొని వెళ్ళారు. ఆ రోజు రాత్రి ఆయి కలలో సాయినాథుని గదినిండా విభూది వుంది. ఆమె ముక్కుకు పెట్రోల్ వాసన తగిలింది. వారికి ప్రమాదము జరిగినట్లు ఆమె అంతరాత్మ చెబుతుంది. అందుకనే ఉదయము పిల్లలతో, తన మాట వినకుండా ప్రయాణము చెయ్యడం వల్ల ఆ గ్రూపువారికి ప్రమాదము

తప్పక జరిగి వుంటుందని చెప్పారు.

రెండు రోజుల తర్వాత వాళ్ళు వెనక్కి తిరిగి వచ్చారు. వారు సిగ్గుతో మాయి ముందు ముఖం చాటవేసారు. మహాత్ముల యొక్క మాటల విలువ అటువంటిది. ఈ లీలలో బాబాగారు తమ సలహాను ఆయి ద్వారా సూచించినా వారు వినకుండా ప్రమాదంలో పడ్డారు. పెద్దల మాటలకు మనము విలువ ఇవ్వాలి. బాబాగారు తన భక్తులకు సలహాలు ఇచ్చేవారు. వారి మాటలు వినని వారు ఎన్ని కష్టాలు పడ్డారో మనము సచ్చరిత్రలో చూసాము.

# 32. బాబా గారిని టి.వి గురించి అడుగుట

ఒకసారి పిల్లలు టెలివిజన్ గురించి అడుగగా బాబాగారిని అడగండి, మీ కోరికలు అన్ని తీరుస్తారని ఆయి అంది.

ఆ రోజు రాత్రి బాబాగారు ఆయి కలలో కనపడి నాకు వచ్చిన భిక్షలో టెలివిజన్ సెట్టు లేదు అని చెప్పారు.

మరుసటి రోజు కలలో బాబాగారు ఆయి కలలో కనపడి, నా భిక్షలోకి, టివి వచ్చింది అని అన్నారు.

మరుసటిరోజు అనుకోకుండా ఒక భక్తుడు ముంబాయి నుంచి బహుమతిగా టి.వి. తీసుకువచ్చి ఇచ్చారు. అది చూసి ఆయి కళ్ళు ఆనందబాష్పాలతో నిండాయి.

ఇక మీదట ఈ ఐహిక ప్రపంచానికి సంబంధించిన కోరికల్ని బాబాగారి వద్ద కోరవద్దని, సామాన్యమైన కోరికలతో ఆయను బాధపెట్టవద్దని ఆయి చెప్పింది. బాబాగారి ప్రేమ మరియు రక్షణకు, ఆయి అధికమైన ఆనందము పొందింది.

# 33. తాజ్ హోటలు ఉద్యోగులజరిగిన సమ్మె పరిష్కారం

డిశంబర్ 15న, 1993లో తాజ్‌హోటల్‌లో ఆకస్మికంగా సమ్మె జరిగింది. అది చాలా రద్దీ సీజన్ మరియు అకస్మాత్తుగా పనివాళ్ళంతా సమ్మెకు దిగారు.

డిసెంబర్, జనవరి నెలలు గడిచినా సమ్మె ఆగలేదు. రోజురోజుకి పరిస్థితి దిగజారిపోతుంది. విపరీతమైన నష్టాలు వస్తున్నాయి. ఎందుకంటే ఎవ్వరు హోటలులో దిగడం లేదు. పెద్దపెద్ద రాజకీయనాయకులు, ఎం.ఎల్.ఏ.లు, ముఖ్యమంత్రి, కంపెనీ డైరక్టర్లు కూడా కల్పించుకొన్న సమ్మె ఆగలేదు.

ఆ హోటల్ జనరల్ మేనేజర్ నిస్పృహతో మాష్టర్‌జీ వద్దకు వచ్చి ఏదైనా సహాయము చెయ్యండి అని అడిగారు.

నేను జ్యోతిష్యచక్రము చూసి జ్యోతిష్యము చెప్పగలను. అంతకుమించి ఏమి చెయ్యలేను అని చెప్పారు.

ఆ మేనేజర్‌కి ఆయి గురించి తెలుసు. ఆయిని కలుసుకోవచ్చా అని అడగగా, ఆమె అందుకు అంగీకరించారు.

సమ్మె రాజీ చెయ్యడానికి ప్రయత్నం చేస్తాను. కొన్ని రోజులు ఆగండి. విషయాలు వాటంతట అవే సర్దుకుంటాయి అని అన్నారు. నువ్వు ఏమి చెబుతున్నావు అని ఆశ్చర్యంతో మాష్టర్‌జీ ఆయిని అడిగారు.

నేనేమి చెయ్యను అని బాబావారి వైపు చూపిస్తూ వారే అంతా చూసుకుంటారు అని ఆయి చెప్పారు.

ఆయి, మాష్టర్‌జీతో మరుసటిరోజు పనికి వెళ్ళేముందు సమ్మె చేస్తున్న ముఖ్యమైన వ్యక్తిని, మీకు తెలిసిన వ్యక్తిని నేను పిలుస్తున్నాని తీసుకురండి అని అన్నారు.

మాష్టర్‌జీ పాత విద్యార్థి ఆయి చెప్పినట్లుగా వచ్చి ఆమెను కలిసాడు. ఇది చాలా పెద్ద కంపెని. నువ్వు ఇలా పోరాడుకుంటూపోతే, 10 లేక 20 ఏళ్ళు పట్టవచ్చు. ఇది అంత ఆరోగ్యకరమైన పోరాటం కాదు. నీ వయస్సు గురించి ఆలోచించు. సరిగా ఆలోచించి నిర్ణయం తీసుకో, అంతా సవ్యంగా జరిగేటట్లు చూడు అని ఆయి చెప్పారు.

నేను పనిలో చేరడానికి ఇష్టంగానే వున్నాను. కాని మిగతావాళ్ళు ఆ షరతులకు అంత సుముఖంగా లేరు అని చెప్పారు.

వాళ్ళు పోతే పోనీ నీ గురించి నువ్వు ఆలోచించు. వాళ్ళ గురించి తరువాత ఆలోచిద్దామని ఆయి అన్నారు.

ఈ యువకుడు సమ్మె చేస్తున్న కమిటీలో సభ్యుడు. అతడు వెళ్ళి తన సభ్యులతో ఆయి అన్న మాటలు గురించి చెప్పగా, వారిలో 20 మంది, ఆసక్తితో ఆయితో కలిసి తమ ఫిర్యాదులు చెప్పుకుందామని చెప్పారు.

మీరు చాలా డబ్బువున్న పెద్ద కంపెనీతో పోరాడుతున్నారు. మీ దగ్గర ఏమి వుంది? మీరు మీ లాయరుకి డబ్బులు ఇవ్వాలి. మీ వద్ద డబ్బులు లేవు. ఎందుకంటే మీరు పనిచెయ్యడం లేదు కాబట్టి, అందువలన మీరు హేతుబద్ధంగా ఆలోచించండి అని అన్నారు.

నెమ్మదిగా వాళ్ళ ఆలోచనలలో మార్పు వచ్చింది. కొద్దిరోజులలో సమ్మె చేస్తున్న మిగతావారుకూడా వచ్చి ఆయిని కలిసారు. మీరు వెంటనే కంపెనీ వారితో కలిసి మాట్లాడతామని చెప్పండి అని ఆయి అన్నారు.

మాష్టర్‌జీతో, ఆయి జనరల్‌మేనేజర్‌ని పనివాళ్ళను కలిసి మాట్లాడమని చెప్పారు. తాను హోటల్‌కి రానని చెప్పారు. మరుసటిరోజు జనరల్ మేనేజర్ మరికొంతమంది ముఖ్యులు వచ్చి ఆయిని కలిసారు. యూనియన్ నుంచి కూడా ముఖ్యమైన మెంబర్లు వచ్చారు.


రెండుపార్టీలవారు గదిలో ఎదురెదురుగా కూర్చున్నారు. ఆ గది అంతా ఉద్రిక్తతో నిండి వుంది.

జనరల్ మేనేజర్ చాలా ఒత్తిడిలో వున్నాడు. బాబాగారి వూది వారి చేతిలో పెట్టి అతనితో వుంచుకోమని చెప్పారు. సంప్రదింపులు జరిగాయి. పదినిమిషాల్లో ఆ సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యింది. వర్కర్లు అందరు సమ్మె విరమించి పనిలో చేరడానికి సిద్ధమయ్యారు.

ఈ యొక్క సమ్మె పరిష్కారము బొంబాయి మరియు పరిసర ప్రాంతాలకు ప్రాకింది. న్యూస్‌పేపరులో కూడా ఈ విషయం ప్రచురిత మైంది. చాలా కాలంగా వున్న జటిల సమస్య ఇంత తొందరగా పరిష్కారం అయినందుకు ప్రజలందరు ఆశ్చర్యపడ్డారు.

మాష్టర్‌జీ తరువాత, ఈ విషయం పరిష్కారం వెనుక వున్న రహస్యం ఏమిటని ఆయిని అడిగారు. ప్రతివారు తమల్ని గౌరవంగా, ప్రేమగా చూడాలని అనుకుంటున్నారు అని ఆయి అన్నారు. పనివాళ్ళ యొక్క సమస్యలు ప్రేమతో పరిష్కరించడం వలన, వాళ్ళు మెత్తబడి, ఒక పరస్పర అంగీకారమైన ప్రేమతో కూడిన ఒడంబడికకు వచ్చారు అని ఆయి అన్నారు. బాబాగారు ఎప్పుడు అనవసరమైన గొడవలు పెట్టుకోవద్దని, వాదనలు వద్దని అంటారు.

ఈ విషయం ఈ మధ్య జరిగినదైనా ఒక సామాన్యమైన పవిత్రమైన జీవితం గడుపుతున్న కుటుంబ స్త్రీ, తన యొక్క పవిత్రమైన గుణాలతో, ఒక పెద్ద హోటలుకి చెందిన రెండు పరస్పర విరుద్ధమైన గ్రూపుల మధ్య ఒక సఖ్యత తీసుకువచ్చారు.



GOMANTAK TIMES

# The man who saw tomorrow

*This man succeeded where Calangute MLA Tomazinho Cardozo failed. He also predicted the murder of Rajiv Gandhi, but was ignored by everybody, including the press.* ***EDUARDO RODRIGUES*** *on Masterjee.*

On 8 May 1991, in a non descript home in Calangute, a 61 year old man named Prahlad B Hulyalkar, more well known in Goa as Masterjee, scribbled through his rough pad the future of one of India's most visionary Prime Minister Rajiv Gandhi.

His prediction was that Rajiv Gandhi would not survive after the fourth week of May. Nobody believed him. Not even the press. So much so, that his prediction was not even published. What happened on that fateful week of May is now written in the history books of this country.

Yet, this man has no airs about himself.

Born in Jamkhandi a (State now called Bijapur) on 21 December 1930, Masterjee has seen ups and downs of life with sheer simplicity. The grandson of the last Chief Minister of the state of Jamkhandi before it merged to India, Masterjee settled in Goa in 1960.

Masterjee was a teacher and tutored in various schools until he retired as a teacher of St Theresa's High School, Candolim in 1991. However, from then on, he began to pursue his childhood hobby of astrology with renewed fervour.

Astrology, for Masterjee, is not a railway timetable. "It is connected with existence. "Astrology is a science of time in relation to individual existence. It does help us to prepare ourselves to accept and regret situations", is this man's summary of a hobby that he has been practising with great interest. Best of all, Masterjee changes no fees.

Masterjee

He views life through a spectrum of good and bad. And good to him is what is 'the least harm that is done unto others'.

Sex for him is "a biological need of a human being towards the one he commitits himself and love is not restricted to only one".

And astrology is not his only hobby. Despite having an array of Indian as well as local politicians coming to him, Masterjee has always found time to help these in distress. He has intervened where our so called leaders have failed, and in the process has helped sustain many a family in terms of food, clothing and shelter. A case in point was the strike this year at one of Goa's premiere hotels -- the Fort Aguada. Tomazinho Cardozo, the Speaker of the Goa Legislative Assembly and MLA of Calangute failed to resolve the hotel strike despite the assurances to his electorate. After almost a month, Masterjee intervened. And by Jove! The strike was over "with no committments whatsoever to the striking employees.

"I used the human approach. You have to be genuine in what you are doing", is Masterjee's answer.

What does the future hold for our Prime Minister? Narasimha Rao will lose terribly he predicts. Not only will the Congress lose power at the Centre, but their chances that Prime Minister Narasimha Rao will lose his own Lok Sabha seat in the forthcoming parliamentary elections", is his prediction.

Coming down to Goa, Masterjee predicts that there will be a change in the Goa Government in 1996 and the same fate will befall most of the parties ruling in their respective states.

"The fall of N T Rama Rao is just the beginning of a very fluid political situation", says Masterjee.

# 34. ఎదుటివారి ఆలోచనలు - గ్రహణశక్తి

మొదటిసారి ఆయిని కలుసుకున్నాక, నేను ఆయిని తరుచుగా కలుసుకుంటున్నాను.

మా దగ్గర బాబాగారి భక్తురాలైన రియా అనే పనిమనిషి ఉంది. ఆమె చాలా నెమ్మది మరియు నమ్మకస్తురాలు. కాని ఆమె భర్త త్రాగుబోతు, కుటుంబ బాధ్యతలు ఏమి పట్టించుకోడు. మా మాటలు విని ఆయి వద్దకు తనుకూడా రావచ్చునా అని మొహమాటంగా అంది.

ఆమె సమస్యలు ఆయితో చెప్పుకొని వారి సలహా తీసుకుంటుంది అని భావించి ఆమెను నాతో తీసుకువెళ్ళడానికి ఒప్పుకున్నాను.

తరువత విషయం చూడండి. రియాను, ఆయికి పరిచయము చెయ్యడంతో వారు కొంకిణిలో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు.

రియా విషయం విని ఆయికి చాలా కోపం వచ్చింది. తన కాళ్ళమీద తను నిలబడానికి, అతనికి బాధ్యతలు తెలిసి వచ్చేటట్లు చెయ్యాలని ఆయి చెప్పింది. ఆమెకు కొన్ని పూజలు చెయ్యమని, ప్రతి గురువారము ఉపవాసం ఉండమని చెప్పారు.

గురువారము పూట తను నిష్టగా ఉండాలని, ఎవ్వరిని దూషించడం

కాని, చెడుపనులు కాని చెయ్యకూడదని అలాచేస్తే తిరిగి తనకు తగులుతాయని చెప్పారు.

ఎదుటివారిని తిట్టడం తమ మనస్తత్వం కాదని రియా, ఆయికి చెప్పింది. కాని ఆయి తిరిగి, ఇంతకు ముందు ఒక ఆవిడకు ఇలాగే చెప్పాని, ఆవిడ వినకపోవడం వలన తిరిగి తనకే ఎదురుదెబ్బ తగిలిందని మరల మరల చెప్పారు.

ఆయి తన ఇంతకుముందు అనుభవం చెప్పారు. ఇలాంటి సాధువు సత్పురుషులకు,అన్ని విషయాలు తెలుసును. వారికి తెలియనిది అంటూ లేదు. వారి యొక్క జ్ఞానము అటువంటిది. అంతకుముందు ఒకామె, తను హెచ్చరించినా వినకుండా, ఒకామె కాలిపోవాలని శపించింది అని, తిరిగి ఈమె ఆ మంటలోనే కాలిపోయింది అని ఆయి చెప్పారు.

ఈ యొక్క సన్నివేశం రియా మీద బాగా పనిచేసింది. ఆమె బాగా చలించిపోయింది. కళ్ళల్లో కన్నీరు చూసాను. తన చెల్లెళ్ళు ఇద్దరు అగ్నిని అంటించుకొని, ఆత్మహత్య చేసుకొన్నారని రియా, అమ్మకి చెప్పింది. ఈ విషయం తనను చాలా సంవత్సరాలుగా బాధిస్తుందని చెప్పింది.

రియా, ఈ విషయాలతో సర్దుకుపోవాలని చూసింది కాని కదురటం లేదు. ఆత్మహత్య దోషం అని, కుటుంబసభ్యులు ఎవ్వరు బయటపెట్టలేదు. అవి జరగనట్లే నటించారు. కాని అది వారి జీవితాల మీద ప్రభావం చూపించింది. ఆ పరిస్థితులు చక్కదిద్దుకోలేక వారిలో కోపము, ఈర్ష్య, పశ్చాత్తాపం, భయాలు మొదలయ్యాయి.

ఆయి, రియాతో తన చెల్లెళ్ళకి ప్రేమ పంచాలని, తక్కువగా చూడ

వద్దని, ఎందుకంటే వారు ఏ తప్పు చెయ్యలేదని చెప్పారు.

ఆయి చెప్పిన మాటలకు, ఆవిడకు గల జ్ఞానానికి అంతకు ముందు జరిగిన విషయాల మీద అవగాహన, చెప్పిన విధానం, రియాను ఆశ్చర్య పరిచాయి. రియాలో ప్రశాంతత ఏర్పడింది.

రియా భర్తలో మార్పు మొదలైంది. ఎంతవరకు అంటే, ఆమె భర్త ఆమెను గురువారాలు ఉపవాసం మానమని, లేకపోతే తను ఉపవాసం చేస్తానని చెప్పాడు.

ఎన్నో కారణాల వల్ల రియా ఆయి చెప్పినట్లు ఉపవాసాలు మానలేదు. ఇలా రెండు వారాలు గడిచాయి. తరువాత జరిగినది ఒక వింత. రియా కలలో బాబాగారి సమాధి మందిరము చూసింది. నీవు ప్రతి గురువారము ఉపవాసము ఉండు అది నీకు మంచిది అని చెప్పారు.

ఇది ఎంత అద్భుతం. ఆయి ద్వారా బాబాగారు అందరిని ఆశీర్వ దిస్తున్నారని నేను నిర్ధారణకు వచ్చాను. సాధువుల యొక్క రహస్యమైన విధానము మరియు విజ్ఞానము అమోఘమైనవి, అద్భుతమైనవి. ఆమెకు బాబాగారి దీవెనలు పొందడం అద్భుతం. ఈ కథ ద్వారా మనము అందరము ఉత్తేజం పొంది బాబాగారిమీద పూర్తి విశ్వాసము వుంచి, వారిని శరణాగతి పొందుదాము.

బాబా అంతకు ముందు చెప్పిన వ్యాఖ్యలు, ఈ యొక్క కలను బలపరుస్తాయి.

నన్నాశ్రయించినవారిని, నా శరణు జొచ్చినవారిని

1. రక్షించుటయే నా కర్తవ్యం
2. నా సహాయముగాని, సలహాగాని కోరిన తక్షణమే ఒసంగ సంసిద్ధుడను.
3. నా సమాధి నుండియే నేను సర్వ కార్యములను నిర్వహింతును.
4. నా సమాధి నుండియే నా మానుష శరీరము మాట్లాడును.
5. నా భక్తుల రక్షణ నా సమాధి నుండియే వెలువడును.

అన్న సూక్తులను నిజము చేస్తున్నాయి.

# 35. ఆస్థి తగాదా - అద్భుత పరిష్కారం

ఆషా అనే ఆమె తరచుగా ఆయి ఇంటికి వచ్చే సాయి భక్తురాలు. ఆమె వచ్చినప్పుడల్లా ఆయి చాలాసేపు మాట్లాడేవారు. ఆమె ఒకసారి ఆయి ఇంటికి వచ్చినప్పుడు విచిత్రంగా జరిగిన విషయాలను నేను గమనించాను.

ఆషా తమ ఆస్థి తగాదా గురించి ఆయికి చెప్పింది. పూర్వీకుల నుంచి వచ్చిన ఒక స్థలం మరియు ఇంటి విషయమై తన తండ్రి మరియు వారి అక్క ఎలా తగాదాపడి ఒకరిని ఒకరు చూసుకోవడం జరగలేదు చెప్పింది.

తన ఇద్దరి పిల్లల మధ్య ఆస్థి పంపకం జరపకుండానే ఆషా తాతగారు చనిపోయారు. ఆషాగారు తమ పూర్వీకుల ఇంట్లో వుంటున్నారు. కాని వారి అత్త ఆ ఇల్లు తనదని గొడవపడుతుందని చెప్పింది. తన అత్త భర్త మరియు ఇతరులు ఈ గొడవని పెంచుతున్నారని చెప్పింది. ఆషా తండ్రి ఆస్తి అంతా అమ్ముకొని, సగం డబ్బు తీసుకొని అక్కడనుంచి వెళ్ళిపోవాలని అనుకుంటున్నాడు. కాని వారి అత్త అత్యాశతో, వారిని వెళ్ళగొట్టాలనే వుద్దేశ్యంతో ఆషా తండ్రితో సహకరించడం లేదు పైగా సమస్యలు సృష్టిస్తుంది.

ఆషా నాన్నగారు చనిపోయిన వెంటనే ఆమె పీకల లోతు కష్టాలలో కూరుకుపోయింది. అన్ని ఆమెకు వ్యతిరేకంగా జరుగుతున్నాయి. దుర్మార్గురాలైన ఆషా అత్తయ్య లాయర్ నోటీసులు పంపిస్తూ, ఆషాకి, ఆమె తల్లికి మనశ్శాంతి లేకుండా చేస్తుంది. వారిని కోర్టుకి లాగుతానని బెదిరిస్తుంది. ఆషాకి చాలా కష్టకాలము మొదలైంది. ఆమె తన పనిని వదిలిపెట్టి న్యాయసలహా కోసం, చాలామంది లాయర్లను సంప్రదించ వలసి వస్తున్నది.

ఈ సమస్య నుంచి బయటపడే మార్గంలేదని ఆషా ఆలోచిస్తుంది. బాబాని ఏ సహాయం అర్థించలేదు. కాని ఆయితో మాట్లాడుతుంటే ఆమెకు ఒక సంతృప్తి కలుగుతుంది. ఎందుకంటే ఆయి అమితంగా ప్రేమించడమే కాకుండా ఒక కుటుంబసభ్యురాలిగా ఆమె తలుస్తుంది.

ఒకరోజు ఆ ఇల్లు ఖాళీ చెయ్యమని ఆమె తల్లికి లాయరు నోటీసు వచ్చింది. ఇంకొకసారి కరెంటు కనెక్షన్ తీసివేయబడింది. ఈ విషయం చెప్పి, ఆయి వద్ద ఆషా భోరుమని ఏడ్చింది. తనకు నరాల బలహీనత వస్తుందని రోదించింది.

ఆయికి అన్ని విషయాలు తెలుసును. ఆషా, అత్త ఎందుకు ఇలా చెడ్డపనులు చేస్తున్నదో అర్థం కావడం లేదని, ఆయి అన్నారు. కాని ఒక్కరోజు తను చేసిన తప్పులకు శిక్షపడుతుందని చెప్పారు. బాబామీద విశ్వాసం వుంచు, వారు నీకు సహాయం చేస్తారని, ఓపికగా ఉండు అని చెప్పారు. ఆమెనుండి జాగ్రత్తగా వుండమని, ఆషాకి ఆయి చెప్పారు.

ఈ విషయాలు ఇంత తొందరగా మారతాయని ఆషాకి నమ్మకము

లేదు. ఎందుకంటే వాళ్ళ అత్త చాలా మొండిది, మరియు సమస్యకు పరిష్కారం ఆవిడకు ఇష్టంలేదు. ఈ లోగా పరిస్థితులు మరింత దిగజారి ఆమె ఇల్లు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

సరియైన సమయం వచ్చినప్పుడు ఏమి చెయ్యాలో చెబుతానని ఆయి అన్నారు. ఈలోగా ఆవిడతో గొడవపడవద్దని, మామూలుగా ఆవిడతో మాట్లాడమని ఆయి చెప్పారు.

ఒకరోజు ఉదయం, ఆషాని పిలవమని ఆమెకు కొన్ని విషయాలు చెప్పాలని మాష్టర్‌జీకి చెప్పారు. మాష్టర్‌జీ ఆమెను పిలిచి, ఈ రోజు అరుదైన సూర్యగ్రహణం జరుగుతుంది. అది సాయంత్రం 3.30 – 4.00 మధ్య జరుగుతుంది. ఆ సమయంలో ఆయి నీచేత ఏదో చేయించాలని చూస్తున్నారు. అందువలన నువ్వు కొన్ని బియ్యపు గింజలు తీసుకుని నీనోటి వద్ద పెట్టుకో అని చెప్పారు. ఆ సమయంలో ధ్యానంలో కూర్చొనమని చెప్పారు. గ్రహణం అయ్యాక ఆ బియ్యపుగింజలు జాగ్రత్తగా భద్రపరచమని చెప్పారు. అవి ఎండిపోయాక కొన్ని మీ అత్త నెత్తిమీద జల్లమని చెప్పారు. దానితో ఆమె, నీ ప్రభావంలోకి వచ్చి నువ్వు చెప్పినట్లు వింటుంది. నీ సమస్య తీరిపోతుంది అని చెప్పారు.

ఆషా ఆ సమయంలో బిజీగా ఉండడం వలన మాష్టర్‌జీ చెప్పిన విషయం పట్టించుకోలేదు. అటువంటి వివరణ విని ఆమె ఆశ్చర్యానికి లోనయ్యింది. అది ఆమెకు వింతగా తోచినా, ఒక్కొక్కసారి బాబాలాగ, ఆయికూడ అసాధారణమైన విషయాలు చెబుతారని తెలుసును.

ఆమె తొందరగా ఆఫీసుకి వెళ్ళి 3.00 గంటలకల్లా ఇంటికి వచ్చింది.

ఆయి మీద నమ్మకంతో ఆమె చెప్పినట్లు చేసింది ఆ సేకరించిన బియ్యపు గింజలు (ఆమెకు అనుమానము రాకుండా) తన అత్తయ్య తలమీద ఎలా వెయ్యగలనని అనుకుంది.

ఆ రోజు సాయంత్రము కొన్ని ఉత్తరాలు ఇచ్చే మిష మీద వాళ్ళ అత్తయ్య ఇంటికి వెళ్ళింది. ఆషా అత్తయ్య ప్రక్కన కూర్చొని తన పని పూర్తి చేసుకొంది. తను ఇంటికి వచ్చి ఆ విషయం గురించి ఆలోచించడం మానివేసింది. దాని తరవాత జరిగిన విషయం చాలా ఆశ్చర్యకరమైనది.

అంతకుముందు ఆషా తన అత్తయ్యతో రెండు ఆస్తులు అమ్మే బదులు, ఒకరు ఇల్లు, ఇంకొకరు స్థలం తీసుకుందామని చెప్పింది. ఆషాకి ఇది నచ్చినా వాళ్ళ అత్తయ్య ఒప్పుకోలేదు. వాళ్ళ అత్తయ్య దీనికి ఒప్పుకుంటుందా అని ఆషా అనుమానపడసాగింది.

తన ప్రయత్నం తను చేద్దామని ఆషా అనుకొంది. ఆ రాత్రి వాళ్ళ అత్తతో మాట్లాడి తన యొక్క ప్రతిపాదన చెప్పింది. ఈ విషయమై చర్చించ డానికి మరుసటిరోజు ఉదయము అత్తయ్య ఇంటికి వెళ్ళింది. అనుకోకుండా వాళ్ళ అత్తయ్య ఒప్పుకొంది. కాని ఒక షరతు పెట్టింది. ఏమిటంటే వాళ్ళ అమ్మ, ఆషాని ఇంటిని ఖాళీ చెయ్యాలని అంది. అలాగ అయితేనే రిజిస్ట్రేషనుకి ఒప్పుకుంటానని చెప్పింది. ఆషా ఈ విషయంలో తనకున్న అపనమ్మకం పోయి తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది.

తరువాత వారం వాళ్ళ అత్తయ్య, తన కుటుంబాన్ని చూడడానికి యూరప్ వెళ్ళుతుంది. ఒకవేళ ఆలస్యం అయతే వాళ్ళ అత్తయ్య మనస్సు మారిపోవచ్చని, డబ్బులు కూడపెట్టుకోవాలని అనుకొంది. ఆమె మిత్రురాలి

భర్త, ఆమెకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చాడు. ఆమెవద్దనున్న డాక్యుమెంట్లు తీసుకొని తెలిసిన లాయరు వద్దకు వెళ్ళి కావలసిన పనులు అన్నీ పూర్తిచేశాడు. కావల్సిన లీగల్ పేపర్లు అన్ని సిద్ధమైనాయి.

ఆషా, ఆయిని కలవగానే, వాళ్ళ అత్తయ్య ఆ స్థలం ఈమె పేరు మీద మార్చిన తరువాతనే, ఇంటికి సంబంధించిన పత్రాల మీద సంతకం చెయ్యమని హెచ్చరించారు.

ఆషాకి పెద్దగా నమ్మకం లేకపోయినా ముందుకు సాగింది. లాయరుగారు రెండు రిజిస్ట్రేషన్లు ఒకేసారి జరిగేటట్లు అప్పాయింటుమెంటు తీసుకొన్నాడు. అందరు కూడా రిజిస్ట్రేషనుకు కావల్సిన పని పూర్తి చెయ్యడానికి వెళ్ళారు.

బాబా లీల ఇక్కడ ఇంకొకవిధంగా వుంది. లాయరుగారు, ఆషా మరియు వారి తల్లిపేరు మీద, ప్లాటు ట్రాన్స్‌ఫర్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయించాడు. ఆషా ఊహించిన విధంగా కాకుండా వాళ్ళ అత్తయ్య గొడవ లేకుండా డాక్యుమెంట్ల మీద సంతకం పెట్టింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక, ఆషా ఈ విషయం నమ్మలేకపోయింది.

ఇంటికి సంబంధించిన పేపరు పని పూర్తికానందున, వాళ్ళ అత్తయ్య విదేశాల నుంచి వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ చేస్తామని ఆషా, అందరూ చెప్పగా ఆమె అంగీకరించింది.

ఆషా ఈ విషయంలో చాలా ఆశ్చర్యానికి లోనయ్యింది. ఆయిని కలిసి, ఈ విషయంలోను ఎవ్వరిని నమ్మని అత్తయ్య ఈ విధంగా చేసినందుకు, ఆయికి కృతజ్ఞతలు చెప్పుకుంది.

కొన్ని రోజుల తర్వాత ఆషాని వాళ్ళ అత్తయ్య పిలిచి, తనను నమ్మకంగా వెధవని చేసినందుకు తిట్టిపోసింది. అది బాబాగారు కల్పించుకోవడం వల్లే జరిగిందని ఆషాకి తరువాత తెలిసింది.

ఆషా వాళ్ళ అత్తయ్యని శాంతపరిచింది. మీరు తీర్థయాత్రలు చేసిన తరువాత, అన్ని రిజిస్ట్రేషను లాంఛనాలు పూర్తి చేస్తానని చెప్పింది. ఆ విధంగా ఆ విషయం ఆనందంగా ముగిసింది. తమ స్థలం అమ్మకొని చిన్న ఇల్లు కొనుక్కునేదాక ఆషా మరియు వారి తల్లి చిన్న అపార్టుమెంటు అద్దెకు తీసుకున్నారు.

ఆషా అత్తయ్య మనస్తత్వం తెలిసిన వారందరూ అసలు ఇల్లు రిజిస్ట్రేషను కాకుండా స్థలానికి సంతకం ఎలా పెట్టిందని ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఆమెకు, ఆమె యొక్క కోరికలు, స్వార్థమే ముఖ్యం. ఈ విషయం ఆయికి చెప్పినప్పుడు ఆయి కళ్ళల్లో, ఒక వింతైన మెరుపు కనిపించింది.

బాబా యొక్క పనులు చాలా విచిత్రంగా వుంటాయి. ఇది నేను స్వయంగా చూసిన, బాబాగారి వింతలలో ఒకటి, మరియు దీనితో నేను ఆశీర్వాదము పొందానని అనుకుంటున్నాను.

# 36. ఆయికి బాబాగారి ఆశీర్వాదములు

అనుకోనివిధంగా, కొన్ని యాధృచ్ఛికంగా జరిగిన సంఘటనలతో గుర్‌గావ్‌లో నివసించే హేమా తియోతియా గారిని, వారిని ప్రేమగా హేమామా అనిపిలిచే వారిని కలిసాను. మొదటిసారి వారిని కలియడానికి వెళ్ళినప్పుడు వారి ఇంట్లోని బాబాగారి విగ్రహము వద్ద నిర్ఘాంతపరిచే లీలలు నేను అనుభూతి చెందాను.

ఒక దైవ సంబంధమైన, పవిత్రమైన అనుభవము ఏమిటంటే ప్రతి గురువారము బాబాగారి విగ్రహము వద్ద విభూది వస్తుంది. అది ఆమె చాలా మంది భక్తులకు ఆ ఊదీ పంచుతుంది. ఈ విధంగా బాబాగారు ఆమెను ఆశీర్వదిస్తున్నారు. ఆయి ఆమె తన కూతురితో ఒకసారి, ఈమె గురించి విని ఆ ఊదీ తీసుకొస్తే బాగుంటుందని అనుకొన్నారు. కాలక్రమేణ ఈ కోరిక ఆయి మర్చిపోయారు.

హేమా మాయితో బాబాగారి అనుభవాలు వ్రాస్తున్నప్పుడు ఆమె బాబాగారి యొక్క దయతో జరిగిన లీలలు గురించి చెప్పారు. ఆమె చాలా భక్తిశ్రద్ధలతో భక్తుల నుంచి వచ్చే ఫోటోలను బాబా వద్ద వుంచుతుంది. మరియు కొన్నిటికి చందనముతో తిలకము దిద్ది ఆశీర్వదిస్తారు.

ఇది విన్న తరువాత, భక్తులకు బాబాగారి చూపించే ప్రేమ మరియు దయ చూసి నా హృదయము చలించింది. కొన్ని ఫోటోలను బాబాగారి ఆశీర్వాదము కొరకు ఆవిడ వద్ద వుంచవచ్చా అని అడిగాను. హేమామా గారు చాలా దయతో అంగీకరించగా, నేను కొన్ని ఫోటోలు, ఆయి ఫోటోతో సహా నేను రెండవసారి వెళ్ళినప్పుడు తీసుకు వెళ్ళి ఇచ్చాను.

ఆ సమయంలో ఆమె, ఆయి తాలుకా వీడియోలు చూసి, ఆయి అంటే ప్రేమ, స్నేహము, అభిమానము పెంచుకొన్నారు. ఆయిని చూడగానే తన తల్లి గుర్తుకు వచ్చిందని, ఆమెను స్వయంగా వచ్చి కౌగలించుకోవాలనే కోరిక వెళ్ళబుచ్చారు. ఆయికి కొంత విభూది ఇవ్వమని అడగగా ఆనందంతో ఇచ్చారు. నేను గోవా తిరిగి వచ్చాక, కొన్ని రోజుల తరువాత, బాబాగారితో ఆశీర్వదింపబడిన ఆయి ఫోటో నాకు పంపారు.

2020లో నేను 3వసారి హేమ మాయిని దర్శించినప్పుడు, హృదయాన్ని హత్తుకొనే బాబాగారి లీల జరిగింది. వారి ఇల్లు విడిచి వెళ్ళే ముందు, హేమామా ఒక శాలువా ఇచ్చి, ఆయికి ఇవ్వమని చెప్పారు. హేమామా మరొక్కసారి ఆయికి బాబా ఎడలగల భక్తికి, వినయానికి బాబాకి తనని తాను సమర్పించుకొన్ని విధానం, సర్వస్వశరణాగతులైన విధానము వల్ల ఆయి అంటే అమితమైన ప్రేమ అని చెప్పారు. తరువాత ఆమె, ఈ శాలువా చుట్టూ జరిగిన ఒక అద్భుతమైన బాబా లీలను చాలా చక్కగా కవితగా, రమణీయంగా వర్ణించారు.

మేము కొన్ని రోజుల ముందు హేమ మాయిని కలుసుకొనడానికి ముందు, ఆమె ఒక శాలువా తెచ్చి బాబాగారి విగ్రహము ముందు పెట్టి

ఆశీర్వదించమని కోరింది. అది ఒక రాత్రి వుంచిన తరువాత ఒక ప్లాస్టిక్ బ్యాగ్‌లో పెట్టబడింది. మరుసటిరోజు ఉదయము, ఆమె బాబాగారికి హారతి ఇద్దామని లేచేటప్పటికి, ఆమె ఆశ్చర్యానికి గురయ్యారు. ఎందుకంటే ఆ శాలువా బాబాగారి విగ్రహము చుట్టూ కప్పబడి వుంది.

బాబా (బాబాగారు ఆమెతో మాట్లాడతారు) ఆమెకు ఈ శాలువాను ఆశీర్వదించానని ఇప్పుడు దానిని ఆయికి పంపించమని చెప్పారు. మేము ఇద్దరము బాబాగారి కృపకు, లీలకు అమిత ఆనందపడ్డాము. ఆయి, ముకుళిత హస్తాలతో ఈ శాలువా తీసుకొని బాబాగారిని హృదయ పూర్వకంగా, కృతజ్ఞతతో ప్రార్థించింది.

ఈ యొక్క ఉదంతము ఆయికి బాబాగారి ఆశీర్వాదాలు ఎంతగా లభించాయో నాకు గుర్తుకు వచ్చింది. మనము కూడా ఆయిలాగా బాబాగారికి సర్వస్వశరణాగతులము అయితే, బాబాగారి ఆశీర్వాదము, దయ మనకు లభిస్తుంది.



# 37. ఆయి నుంచి సూచనలు / సలహాలు

ఆయి యొక్క అనుభవాలు వ్రాసి చాలా సంవత్సరాలు అయ్యింది. "సాయిబాబా డివోటీ స్పీక్స్" (Saibaba Devotee Speaks) అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా, బాబాగారి ఆశీర్వాదముతో మనందరికి ఆయి మీద సినిమా తీయడము, ఆ వీడియోలు, ఈ యొక్క యూట్యూబ్ ఛానల్ ద్వారా అందరికి తెలియజేయడమైనది. ఆమెతో జరిగిన సంభాషణల్లో ఆయి, ఆమె జీవిత ప్రయాణము మరియు అనుభవాలు చెబుతూ, అలాగే భక్తులకు కొన్ని సూచనలు చేసారు. ఇందులో భక్తులు ఏ విధంగా బాబాగారి ఎడల గాఢమైన భక్తి చూపించాలి, ఎలా వారి యొక్క దయ మరియు వారి యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని ఎలా పొందాలో చెప్పారు.

ఈ యొక్క ప్రత్యేకమైన అధ్యాయంలో ఈ ఆధ్యాత్మిక ప్రయాణములో అందరికి కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు. అది వారి యొక్క సొంత జీవితంలో వారికి ఎలా ఉపయోగపడతాయో చెప్పారు. ఆమె బాబాగారికి పూర్తిగా సర్వస్యశరణాగతులైన, మనందరి ముందు వున్న సజీవసాక్షి, ఎందుకంటే ఆమెయొక్క అనుభవాలు మనకు ఎంతో ఉపయోగపడతాయి.

ఇవన్నీ కూడ ఆమెను చాలాసార్లు కలుసుకున్నప్పుడు, మరియు వీడియోలు తీసినప్పుడు వ్రాసినవి మరియు భక్తులు ఆమెను తరచు అడిగే

ప్రశ్నలకు సమాధానాలు. ఇవన్నీ ఆమె సూచనలుగా ఇక్కడ వ్రాయడమైనది.

ఆయిగారి భక్తి మరియు జీవనమార్గములో స్ఫూర్తిగా ఇవి పాఠకులకు సౌలభ్యంగా వుండడానికి, విషయాలకు అనుగుణంగా పొందుపరచ బడినవి. దీనిని ప్రతిరోజు చదివి, పూర్తిగా అర్థము చేసుకొని, శ్రద్ధ పెట్టి, ఆకలింపుచేసుకొని, వారి దైనందిన జీవితంలో దీనిని పాటించాలి అని నేను సిఫార్సు చేస్తున్నాను.

## బాబాగారితో అనుబంధము పెంచుకొనుట

బాబాగారికి తన భక్తులకు గల అనుబంధము తల్లిదండ్రులకు బిడ్డకు గల బంధము లాంటిది. ఒక చిన్నపిల్లవాడికి అకస్మాత్తుగా తల్లి గుర్తుకు వచ్చినప్పుడు ఏమి చేస్తాడు? నా తల్లి ఎక్కడ అని ఏడుస్తాడు మరియు ఆమెను వెదకటానికి ప్రయత్నిస్తాడు.

ఈ సమయంలో ఎవరైనా ఆ అబ్బాయిని బుజ్జగించడానికి ఏదైనా ఇచ్చి ప్రయత్నిస్తే, ఆ కుర్రవాడు సంతోషపడడు. చివరిగా అతని తల్లిని చూసినప్పుడు మాత్రమే సంతృప్తి చెంది ఆనందపడతాడు.

బాబా నీ తల్లిలాంటివారు. మీరు వారిని ప్రేమిస్తే మీ యొక్క యోగ క్షేమాలు చూసుకొంటారు అని ఆయి చెప్తారు.

బాబాగారిని అన్నిటికంటె, అందరికంటె అమితంగా ప్రేమించు. ఇది నీ జీవితంలో ఒక ముఖ్యమైన విషయము. తల్లితో ఒక కుర్రవాడు తన బాధలు సంతోషాలు అన్నిటిని ఎలా పంచుకుంటాడు అలాగే నీవు కూడా నీ ఆనందాన్ని, బాధల్ని అన్నిటిని బాబాతో పంచుకో.

బాబాగారు ఒక్కరే, మన బాధలలోను, సుఖాలలోను మన సంక్షేమాన్ని చూసుకొంటారు. నీవు బాధలలో వున్నప్పుడు నీ ప్రక్కనే వుండి నిన్ను రక్షిస్తారు.

పిల్లవాడు ఏడ్చినప్పుడు తల్లి పరుగెత్తుకు వచ్చి, బిడ్డను హత్తుకున్న విధంగా బాబాగారు, తన భక్తుల పిలుపు వినగానే వారిని కౌగలించుకొని వారిని రక్షిస్తారు.

దీని గురించి సాయి నామ స్మరణ ఎల్లప్పుడు చెయ్యాలని వారినే ధ్యానిస్తూ వుండాలని చెబుతారు.

ఒక పిల్లవాడు ఆకలితో ఉన్నప్పుడు తల్లి ఎలా ఆహారము ఇస్తుందో అదే విధంగా బాబాకు మన నిజమైన కోరికలు తెలుసును, మనము వారి మీద నమ్మకము వుంచాలి, అది వారు తీరుస్తారు అని గుర్తు వుంచుకోవాలి అని ఆయి అంటారు.

ముఖ్యమైన విషయము ఏమిటంటే, బాబాగారి మీద మనము విశ్వాసము వుంచితే, ఒక తల్లి, బిడ్డలాగ మనల్ని ప్రేమిస్తారు. మరియు ప్రతి విషయములో వారి మీద ఆధారపడండి. బాబాగారి మీద భక్తి మరియు వీరిని ప్రేమించే మార్గము, చాలా సులువైనది. దీనికి తపస్సు మరియు ఉపవాసము వంటి కష్టమార్గము కాదు.

ఆయికి ఏదైనా సహాయము కావలిస్తే, బాబాగారిని ఒకే విధమైన ఏకాగ్రతతో ప్రార్థిస్తుంది. ఆయికి బాబా ప్రేమ ఎంత అనంతమైనది అంటే బాబాగారు తనకు ఏమి కావాలో అదే చేకూరుస్తారని ఆమె దృఢవిశ్వాసము. బాబామీద నమ్మకం ఎంత అంటే బాబాగారు ఈమెకు కావలసినది ఇస్తారు

ఎందుకంటే ఆమెకు ఎటువంటి కోరికలు, ప్రశ్నలు, అత్యాశలు లేవు.

మీరు వారికి శరణాగతులైతే వారే అన్ని మీ క్షేమాన్ని తీరుస్తారు. మీరు వారి మీద ప్రేమ, భక్తి శరణాగతులు అవ్వకపోతే వారియొక్క దయ పొందలేరు. ఒక పిల్లవాడు తల్లిని పిలవకపోతే, అతని కోరిక ఎలా తీరుస్తుంది?

వారికి ఎల్లవేళలా శరణాగతులు అవ్వాలి. వారి మీద భక్తి మరియు నామస్మరణ ఎల్లవేళలా వుంటే, మిగిలిన యోగక్షేమాలు అన్నీ ఆయనే చూసుకొంటారు. వారు ఏదో ఒక రూపంలో వచ్చి నీ బాధల్ని తీసివేస్తారు.

ఈ విధమైన భక్తి వుంటే బాబా నీ ముందు ప్రత్యక్షమవుతారు. ఈ విధమైన ప్రేమ దేవుడి మీద వుండాలి, ఇది వుంటే మిగిలినవి ఏమీ అక్కరలేదు.

## బాబాగారిని ఏ విషయంలోను అడగవద్దు

ఒక పిల్లవాడు తన తల్లిని పిలిచిన విధంగా, తన హృదయపు లోతుల్లోంచి, బాబాగారిని పిలిస్తే పలుకుతారు. మనము మనస్సులో రోజూ బాబాగారిని ఇలా ప్రార్థించాలి "బాబా నీవు నాతో వున్నావు, నన్ను రక్షిస్తున్నావు, నాకు కావల్సింది ఇదే ఇంకేమి అవసరము లేదు" అని. ధనము, ఆభరణములు, ఇల్లు, భూమి, చుట్టరికాలు, బంధాలు మొదలైనవి అన్ని ప్రాపంచిక బాహ్యాకోరికలు, అవి వారిని కోరడం సబబు కాదు.

వారు నీవు కోరిన కోరికలు అన్ని తీర్చరు. అవి సరియైనవి అయినప్పుడే వారు తీరుస్తారు అందువలన నీవు బాధపడవలసిన అవసరము లేదు. నీకు అది రావలసివచ్చినప్పుడు, అది నీది అయినప్పుడు భగవంతుడి

యొక్క కోరిక ఏమైనా, అది నీకు వచ్చి తీరుతుంది, దానిని ఏ శక్తి ఆపలేదు.

బాబా గారిని తరచూ నాకు ఇది కావాలి, అది కావాలి అని అడగవద్దు. నీ కోరికలు వారి మీద రుద్దువద్దు. వారిని తరచూ అడగడం వలన నీకు ఏమీ రాదు.

బాబాగారిని ఏమి కోరినా, అది సిద్ధించినా, దానిని వేరే రూపంలో తీరుస్తారు. ఎవరైనా వ్యక్తి అకస్మాత్తుగా నీ వద్దకు వచ్చి నీవు కోరినది ఇవ్వవచ్చు లేక నీ పని చెయ్యవచ్చును. ఇక్కడ గుర్తుపెట్టుకోవలసినది ఏమిటంటే, ఆ వ్యక్తి ఎవరు కాదు బాబాగారు ఆ రూపంలో వచ్చి నీ కోరికలు తీర్చారు అని గుర్తుపెట్టుకో. బాబాగారు ఆ వ్యక్తిలో నీ యొక్క కోరికను ప్రవేశపెట్టి, వారి ద్వారా నీ కోరికను తీరుస్తారు.

## ఒకరి భక్తికి పరీక్ష

కబీరుగారు చెప్పినట్లు "దుఃఖ్‌మేన్ సిమ్‌రాన్, సబ్ కరెన్, సుఖ్‌మే కరానాకోయి, సుఖ్‌మో సిమ్‌రాన్, జో కరి తో దుఃఖీ, కహెసు" దీని అర్థము ఏమిటంటే, ప్రతివ్యక్తి కోరికలు తీరిన వెంటనే మంచి జరిగిన వెంటనే భగవంతుణ్ణి మర్చిపోతాడు. ప్రజలు మంచిలో కూడా దేవుణ్ణి గుర్తు పెట్టుకుంటే, బాధలు ఎందుకు వుంటాయి?

ఆయి, ఇంతకు ముందు చెప్పిన విధంగా, భక్తుడు బాబాగారిని కోరి, బాధ్యతలు అన్ని వారి మీద పెట్టితే వారి బాధ్యతలను బాబా తన మీద వేసుకుంటారు. వారి సమస్యలు తీర్చిన తరువాత బాబాగారు తన భక్తులను ఎల్లప్పుడు వారి యొక్క ప్రవర్తన కనిపెడుతూ వుంటారు. వారు తనల్ని గుర్తు పెట్టుకొన్నారా? లేక మర్చిపోయారా? మరియు వారి యొక్క భక్తి

కోరికలు తీరిన తరువాత ఎలా వుంది అని పరీక్షిస్తుంటారు.

వారిని కష్టాలలోనే పిలిస్తే, వారి మీద నీకు అంకితమైన నిష్కలంకమైన భక్తి లేనట్లే. వారిని ఎల్లప్పుడు నిరంతరము ధ్యానిస్తూ వుండాలి, ఇది చాలా ముఖ్యము. బాహ్య ప్రపంచములోని విషయాలు ఎలా వున్నా, మనకు వారి మీద భక్తి, ధ్యానము, జ్ఞాపకము అనేవి నిరంతరంగా వుండాలి.

## అహంకారము మరియు ఫిర్యాదు చెయ్యడం

నేను గొప్పవాడిని, నా దగ్గర డబ్బు పదవి వుందని ఎప్పుడు అహంకారంతో ఆలోచించవద్దని ఆయి అంటారు. నేనే చేసానని గర్వంగా చెప్పుకోవద్దు. అంతా బాబాగారే చేస్తున్నారు, చేయిస్తున్నారు. నాకు కావలసినది అంతా బాబాగారు ఇచ్చారు అని జ్ఞాపకం చేసుకోవాలి.

కష్టాలు వచ్చినప్పుడు ఫిర్యాదు చెయ్యవద్దు. నీ జీవితం అంతా పూజలోను, భక్తిలోను గడపితే, ఒక రోజు నీ లక్ష్యం చేరుకొంటావు. భగవత్ సాక్షాత్కారం లభిస్తుంది.

ఈ దారి కఠినమైనది కాని ఎవరైతే నిజాయితీగా దృఢసంకల్పంతో వుంటారో వారు ఈ లక్ష్యసాధనని చేరుకొంటారు.

## స్థిరమైన ఆశని ధారలాగ భక్తిని అలవరచుకో

ఆయికి ఒకసారి వెన్నులో నొప్పి వచ్చి నడవడం కష్టం అయ్యింది. జీవితం మరియు ముసలితనం ఇంటే ఇదే అని ఆయి అన్నారు. మన పరిస్థితులు ఎలాగ వున్నను, మన భక్తి సడలకూడదు, స్థిరత్వంగా వుండాలి అంటారు ఆయి.

మీరు వెన్ను నొప్పితో బాధపడుతున్నారు, బాబా ఎందుకు నయం చేయటం లేదు? అని చాలామంది భక్తులు ఆయిని అడుగుతుంటారు.

ఈ ముసలితనంలో, వచ్చే బాధలు అనుభవించాలి అని ఈ కష్టాలు అనే దశలో ప్రయాణించాలి అని అనేవారు. బాబాగారు స్వయంగా కష్టాలు అనుభవించారు. తనకు వచ్చిన బాధలు ఎంతో హుందాగా స్వీకరించారు. మరియు మనము దీనిని ఉదాహరణగా తీసుకోవాలని ఆయి అంటారు.

బాబాగారు చాలా కష్టంతో వంకరగా బాధతో నేను నడిచినట్లే నడిచేవారని, ఆయి నవ్వుతూ చెబుతారు, మరియు అప్పుడు భక్తులు బాబాగారిని ఇరువైపుల పట్టుకొని చేయూతగా నడిపించేవారని ఆయి అంటారు.

ఈ విషయాన్ని మనము అర్థము చేసుకొని మన జీవితంలో వచ్చే, తాత్కాలిక పరిస్థితులు అంటే సంతోషము మరియు విషాదం అనేవి మార్చుకొని, భగవంతునిపై దృష్టి లగ్నము చేసి మనము ఈ జనన మరణాల చక్రము నుండి బయటపడాలి. ఇదే బాబాగారు నిజంగా మనకు ఇచ్చేది.

చాలామంది భగవంతుడు నాకేమి ఇవ్వలేదు? నేను ఎందుకు ప్రార్థించాలి అని అంటుంటారు. ఇది సరియైన పద్ధతి కాదని ఆయి అంటుంటారు. నీకు కావలసినది నీకు లభిస్తుంది. నీవు దైవప్రార్థన వదిలి పెట్టవద్దు, దానిని కొనసాగించు.

## నిజాయితీగా వుండడం

కలియుగంలో పశ్చాత్తాపపడడం అంటే నిజాయితీ వుండటమే అని రామకృష్ణదేవ్ అంటుంటారు. నిజాయితీతోనే భగవంతుని చేరుకుంటారు.

దీనికి ఆయి జీవితమే ఒక చక్కటి, వెలుతురును ప్రతిబింబించే ఉదాహరణ.

అబద్ధము చెప్పడం వలన ఎవరి జీవితము అయినా రక్షింపబడితే, తప్పులేదు అని అంటారు. పూజ్య దర్మదాస్ బాప "ఎవరైతే మనసా, వాచా, కర్మణా ఏ విధమైన దురాలోచన లేకుండా తమ కర్మలను నిజాయితీతో నిర్వహిస్తారో, వారు చెప్పేది జరుగుతుందని" అంటారు.

ఈ పుస్తకంలో నిజాయితీ విషయమై చాలా ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. ఇవి సుగంధ ద్రవ్యాల పరిమళ భరితమై వుంటాయి. అందు వలననే ఆయి మాటలు నిజము అవుతుంటాయి. చాలామంది ఆయి ద్వారా బాబాగారు మాట్లాడుతుంటారని అంటుంటారు కాని, బాబాగారు ఆమెను ఎందుకు ఎంచుకొన్నారంటే ఆమెలో నిర్మలత్వము, భక్తి, నిజాయితీ, వినయము, కలబోసి వున్నాయి.

## భక్తిలో బాహ్య ప్రదర్శన వద్దు

చాలామంది ఆడంబరంగా భక్తిని ప్రదర్శిస్తుంటారు, కాని వారి లోపల వేరే కథ వుంటుంది.

చాలామంది భక్తులు బాబాగారి విగ్రహాన్ని ఇంట్లో పెట్టుకోవాలని కోరుతుండగా ఆయి, అటువంటి అవసరం లేదని, పెద్దవిగ్రహము బదులు బాబాగారి చిన్న ఫోటో పెట్టుకొని భక్తితో నిజాయితీతోను ప్రార్థించమని అంటుంటారు.

బాబాకు ఏ విధమైన ఆడంబరాలు అవసరం లేదు. ఈ విషయమై చాలాసార్లు చెప్పారు. ఎవరైనా భక్తులు ఎదుటి వారికి చెడు చెయ్యాలనే ద్రోహపూరితమైన ఆలోచన, పూజాసామాగ్రితో తన వద్దకు వస్తే, బాబాగారు

ఆ వస్తువును ద్వారకామాయి బయటకు విసిరివేసేవారు. ఈ విధమైన వంచనను బాబా అనుమతించేవారు కాదు.

బాబాగారిని ప్రార్థించడానికి ఆయి చాలా సాధారణంగా పసుపు, కుంకుమ చాలని, పంచదారతో, బాబాగారి హారతి రోజూ ఇవ్వమని చెప్పేవారు. చివరిలో వారి భావన అనేది ముఖ్యం.

దీనికి ఉదాహరణగా ఆయి తన చిన్ననాటి కథ చెప్పుకు వచ్చారు. అప్పుడు ఆమె అడవి పువ్వులను సేకరించి, దండగా కుట్టి బాబా ఫోటోకు వేసి ప్రార్థన చేసేవారు. ఒకసారి ఈ వివిధరకాలైన పువ్వులతో పూజ చెయ్యవద్దని తల్లి చెప్పింది. ఎందుకంటే ఈ పూజ చాలా సాదాసీదాగా వుంటుంది అని ఆమె భావన. ఈ పువ్వులను భగవంతుడు సృష్టించలేదా? అని ఆయి తల్లిని అడగగా ఆమె సమాధానము చెప్పలేకపోయింది. ఆయి ఆ పుష్పాలతోనే ప్రేమగా పూజించసాగింది.

బాహ్యపూజల కంటే, మన హృదయాంతరాలలోని భక్తి, ఆవేదన అతిముఖ్యమని ఆయి అంటారు. బాహ్యమైన ఆర్భటమైన పూజలు వద్దని ఆయి హెచ్చరిస్తుంటారు. ఒక నిజమైన భక్తుడు ఇంకొక భక్తుడిని గుర్తిస్తాడు. గుర్తించాలనే కోరిక మనలోని అనిశ్చతనుంచి బాహ్య అలంకరణ, వేషధారణలు పుడతాయి.

మనము ప్రయాణము చేసేటప్పుడు బాబాగారి విగ్రహము బదులు ఫోటో తీసుకు వెళితే మంచిదని, ఎందుకంటే ప్రయాణంలో ఆ విగ్రహము దెబ్బతినే అవకాశము వుందని ఆయి అంటారు.

బాబాగారి పేరు విశ్వమంతటా వ్యాపించిందని, ఆయి చెపుతారు.

కొన్ని కోట్లమంది భక్తులలో, తను ఇసుకరేణువు అని ఆయి అంటారు. ఆమె వినయంతో కొంచము గర్వపడినా అది పతనానికి దారి తీస్తుందని అంటారు.

## సత్సంగము యొక్క శక్తి

సాయి సచ్చరిత్రలో బాబాగారు తన భక్తులకు ఏమి హామీ ఇచ్చారు?. ఏమిటంటే, ఎవరైతే నా నామస్మరణ చేస్తారో, నా మహిమల గురించి ప్రేమతో పాడతారో, నా కథను కీర్తనలుగా పాడతారో, వారి ముందు, ప్రక్కన, నాలుగు ప్రక్కల నేను వుంటాను.

ఎవరైతే నా కీర్తనలు పాడతారో, వారికి నేను ఆనందము, సంతృప్తి, అనే సంపద, శాశ్వతమైన శాంతి, సుఖసంతోషాలు ఇస్తాను. నా వచనంలో విశ్వాసము వుంచండి అని బాబా అంటారు.

ఆయిగారు ఎప్పుడు సత్సంగము గురించి, ప్రార్థనలు మరియు అందరూ కలిసి భజనలు చెయ్యడం గురించి ప్రసంగిస్తుంటారు. భక్తులు అందరూ ఒక దగ్గరికి వస్తే, వారి యొక్క భక్తి చాలా గొప్పగా ఉంటుందని, మరియు వారిలోని శక్తి చాలా పెరుగుతుందని అంటారు.

మొదటిరోజుల్లో ఆయి ఇంట్లో సాయంత్రము బాబాగారి హారతి జరిగినప్పుడు, చాలామంది భక్తులు హాజరు అయ్యేవారు. అందరిని షిర్డి వెళ్ళే సాయినాథుని గుడిలో హారతి చూడమని మరియు భక్తులు వంతులు వారి తమ ఇంట్లో కీర్తనలు మరియు హారతులు ఏర్పాటు చేసుకోమని చెప్పేవారు.

## క్రమము తప్పకుండా సాధన చేయుట

ఆయి యుక్తవయస్సు నుంచే తన ఇంటి పనులు, బాధ్యతలు మొదలు పెట్టే ముందు ఉదయాన్నే ధ్యానం చేసేవారు.

ఇప్పటికి ఈ వృద్ధాప్యంలో, వెన్నులో నొప్పితో కూడ ఆయి క్రమము తప్పకుండా నియమంగా ఉ. 9.30 నుండి 12.30 వరకు సాయి సచ్చరిత్ర చదువుతారు.

ఈ సమయంలో ఆమె బాహ్య ప్రపంచము మరిచిపోతారు. భక్తులను ఉదయము 5 నుండి 6 వరకు ధ్యానము చెయ్యమని చెబుతారు. మొదటి సారి ధ్యానము కుదరక మనసు అనేక విషయాల మీద పరుగెడుతుందని, కాలక్రమేణా ధ్యానములో ఏకాగ్రత కుదురుతుందని చెప్తారు. దీనివలన మనలో అంతర్దృష్టి పెరుగుతుందని, అందువలన జరగబోయే విషయాలు తెలుస్తాయని చెప్పారు.

ఆయి ఇందులో ముఖ్యంగా సూచించేది ఏమిటంటే నిటారుగా కూర్చోవడం, మొదటగా 5 నిమిషాలు ధ్యానంతో మొదలుపెట్టి ఆ సమయాన్ని పెంచుకుంటూ పోవాలని, సుఖాసనం వేసిన తరువాత ఆ సమయంలో శరీరాన్ని ఒక అంగుళము కూడా కదపకూడదని ఆయి సలహా ఇస్తుంటారు. ఒకసారి పద్మాసము కూర్చోవచ్చు, కుదరని వారు ఒక కుర్చీలో కూర్చొని కదలకుండా ధ్యానము చేసుకోవచ్చని చెప్పారు.

ఈ శరీరం, రక్తమాంసాలతో కూడిన ఎముకలగూడు అని మన ఆత్మ అందులో చిక్కుకుందని ఆయి చెప్తారు. అందువలన మనము అంతఃకరణములో ధ్యానము చెయ్యడం వలన మన ఆత్మను మేల్కొలప

వచ్చని ఆయి అంటారు.

సాయి సచ్చరిత్ర 18, 19 అధ్యాయాలలో బాబాగారు హేమాద్రి పంతులుకి ధ్యానము మీద మరియు, బాబాగారి మీద ఎలా ధ్యానము చేయాలో, వారితో ఎలా ఏకము అవ్వాలి అనే విషయము మీద కొన్ని సూచనలు చేసారు. భక్తులు వీటిని జాగ్రత్తగా చదివి, బాబాగారి నుంచి ఆధ్యాత్మికమైన విజ్ఞానము సంపాదించాలని నేను సిఫార్సు చేస్తున్నాను. నీవు నిష్టగా, శ్రద్ధగా, నిజాయితీగా ధ్యానము చేస్తే, బాబాగారు నీ వద్దకు వచ్చి, నీ బాహ్య ప్రపంచపు బాధ్యతలను తీసుకొంటారు.

## బాబాగారి నామము మరియు జపమహిమ

ధ్యానంతోపాటు, 'ఓమ్ సాయిరామ్' అనే బాబాగారి మంత్రాన్ని నిరంతరము జపించాలి అని ఆయి అంటారు. ఈ నామస్మరణ (దేవుడి పేరు తలుచుకుంటూ) రోజూ, నిశ్శబ్దంగా తన దైనందిన కార్యక్రమము చేసుకుంటూ మనస్సులో నిత్యము అనుకోవాలి అని ఆయి అంటారు.

సాయి సచ్చరిత్రలో శ్యామాతో బాబా, తన పేరు ఉచ్చరణలో గల శక్తిని గురించి చెబుతారు. సాయి సాయి అనే నామాన్ని జపిస్తే కలియుగంలో వచ్చే పాపాలన్ని పోతాయి అని బాబా అంటారు. నా ముందు నువ్వు మామూలుగా మోకరిల్లితే చాలు అంతకు ముందు మాట్లాడినా, వినికిడి ద్వారా వచ్చిన పాపాలన్ని పోతాయి అని సాయి అంటారు.

ఈ నామస్మరణ మనస్సులో చేసుకోవాలి. ఈ నామస్మరణ చాలా చిన్నది మరియు కష్టతరమైనది కాదు. అందువలన తమ రోజూవారి పనుల్లో నిమగ్నమయినప్పుడు, నామస్మరణ మనస్సులో చేసుకోవచ్చును.

అందువలన మనము చేసే అన్ని పనులలోను భక్తి అనేది ఇమిడి అది బాబాగారికి మనము తెలిపే భక్తిగా వుండి, వారికి సర్వస్యశరణాగతులు అవుతాము.

శ్రీకృష్ణభగవానునికి మరియు అర్జునుడికి మధ్య జరిగిన నామ మహిమ గురించి ఆయి ఇలా చెబుతారు.

అర్జునుడు గాఢనిద్రలో కూడా కృష్ణా, కృష్ణా అని నామస్మరణ చేస్తాడు. ఒకరోజు అర్జునుని పాదాలను శ్రీకృష్ణుడు ఒత్తుతున్నాడు. ఇది చూసి నారదముని శ్రీకృష్ణుడితో, స్వామీ, నేను నీ అంకిత భక్తుడిని మరియు రోజంతా, నీ నామస్మరణ చేస్తుంటాను, కాని నీవు అర్జునుని కాళ్ళు పడుతున్నావు అని అన్నాడు.

అప్పుడు శ్రీకృష్ణుడు నారదా, నువ్వు నీ చెవులను అర్జునుని శరీరము మీద పెట్టి విను, అందులోంచి వచ్చే శబ్దాన్ని విను అని అన్నారు.

నారదుడు అట్లే చెయ్యగా, అర్జునుని శరీరం నుంచి కృష్ణా, కృష్ణా, కృష్ణా అనే నామము తరంగాలుగా ప్రవాహంలా వినబడసాగింది.

మనకు కూడా ఇటువంటి భక్తి ఉండాలి. మన జపము కూడా, క్రమము తప్పకుండా, నిరంతరంగా వుండాలి.

నువ్వు ఏ దేవుడిని అయితే ప్రేమిస్తున్నావో వారి రూపాన్ని పూజించి, అది బాబాగారే కానక్కరలేదు అది కృష్ణుడు కావచ్చు, శివుడు కావచ్చు వేరే ఎవరైనా కావచ్చును. కాని వారిలో నీ హృదయము, ఆత్మతోను పూజించు.

మనము అందరము ఒకరోజు దేవుడి దగ్గరకు వెళ్ళవలసిందే. ఇది

చివరి లక్ష్యము. అందువలన మనము అన్ని మర్చిపోయి, భక్తిని పెంపొందించు కోవాలి. మనలోని ఆత్మ విశ్వాసము పెంపొందింప చేసేది నామజపము. భగవంతుణ్ణి గుర్తు పెట్టుకోవడానికి ఏదైనా సాధనం కావాలి అదే నామజపము, ఇది సులవైనది కూడా.

మనము భగవంతుణ్ణి స్మరించకపోతే, మనతో భగవంతుడు ఎలా వుంటాడు? అందుకని మనము భగవంతుని నామజపము చేస్తే భగవంతుడు మనతో వుంటాడు. మనము ఈ బాహ్యప్రపంచము యొక్క వ్యామోహంలో పడి, భగవంతుణ్ని మర్చిపోతే, మనము దేవుని కృపను ఎలా పొందగలము.

అందువలన మనము క్రమము తప్పకుండా నామజపము చెయ్యాలని, అది తయారు చెయ్యలేని పెద్ద విషయము ఏమి కాదని ఆయి అంటారు. ఎవరైనా ఒక వ్యక్తి ఒక స్థలంలో కూర్చొని, తన మనస్సులో 'ఓమ్ సాయిరామ్' అని నామస్మరణ చేస్తే చాలును. కాలక్రమేణా ఇది స్వయం చాలక శక్తిగా మారి దేవుని వద్దకు మనల్ని తీసుకువెళ్తుంది. బాబాగారి నామస్మరణలో అనంతమైన శక్తి వుంది. బాబాగారి నామస్మరణ మీద ఎక్కువదృష్టిపెడితే, ఈ ప్రాపంచిక వ్యవహారాల మీద, మనస్సుల మీద, మనము తక్కువ సమయము వెచ్చిస్తాము. మనము వారికి సమర్పణ చేసుకుంటే మన ప్రాపంచిక సమస్యలు అన్ని వారు చూసుకుంటారు.

మనము దాహము వేసినప్పుడు నీళ్ళు తాగుతామా? లేదా? భక్తికూడా అటువంటి ఒక దాహము లాంటిది. ఎవరైనా, బాబాగారి నామజపము గురించి దాహము అవ్వాలి, అప్పుడు భక్తితో ఆ దాహాన్ని తీర్చుకోవాలి. బాబాగారి దయతో మనము బాబాగారి నామస్మరణ చేస్తే, వారు తమ

అనుభవాలతో మనల్ని ఆశీర్వదిస్తారు, దీనితో వారి మీద మనకు విశ్వాసము పెరుగుతుంది.

ఒక విషయము గుర్తు పెట్టుకోండి, ఎవరైనా సరే భగవంతుని దయతో మాత్రమే వారి నామస్మరణ చేయగలము.

## సేవ మరియు ధర్మం / ఔదార్యం

సాయి సచ్చరిత్రలో బాబాగారు, నిస్వార్థమైన సేవ మరిము భక్తియోగము గురించి అనేక భక్తులకు సూచించారు. బాబాగారి, ప్రసంగాలలో అర్థం అందరి ఎడల దయ చూపడమే.

చాలా సందర్భాలలో, కుక్కనుగాని, పిల్లిని గాని కొట్టినప్పుడు తన ఆ బాధను తన ఒంటి మీదకు తీసుకొని, బాబా తన సర్వవ్యాపకతను ప్రదర్శించారు. ఇది అందరిలోను ఉన్న ఏకాత్మ మరియు ద్వంద భావము లేదని సూచించే చాలా గొప్ప ప్రదర్శన / విషయము.

అవసరమైన వారికి సహాయపడమని ఆయి చెపుతారు. మనము ఎవరికైనా సహాయము చేసే విషయంలో గర్వపడితే, తానే చేస్తున్నానే అహం వుంటే, అది మన పతనానికి దారి తీస్తుంది. ఇది చాలా సున్నితమైనది, కనపడనిది, ప్రతివారు, ఈ యొక్క గర్వాన్ని గమనిస్తూ వుండాలి.

ఏదైనా దానము చెయ్యాలంటే సరియైన పద్ధతి గుప్తదానము. ఎక్కడైతే, ఒక చెయ్యి దానము ఇంకొక చేతికి తెలియదో అదే అసలైన దానము.

### అన్నదానము

ఆయి ఇంటికి వచ్చే అతిథులకు అన్నము మరియు నీళ్ళు ఇస్తారు. భక్తులే కాకుండా అనేక జాతులకు చెందిన పశుపక్ష్యాదులు మరియు జంతువులు కూడా అంటే ఆవు, కుక్క, పక్షులు వీటిని కూడా, ఆయి వాటికి తినడానికి ఆహారము, త్రాగడానికి నీరు ఇచ్చి గాని వదిలిపెట్టరు.

బాబాగారు మన వద్దకు ఏ రూపంలో అయినా రావచ్చును. వారి నిజరూపము మనము చెప్పలేము. కాని, మనకు అందరికి తెలిసినవి ఏమిటంటే వారు అందరి హృదయాలలో నివసిస్తారని. అందువలన మనము ఎవరిని కలిసినా బాబాగారిని కలిసినట్లేనని. అన్ని జీవరాశులలోను తనను చూసేవారు తనకు అత్యంత ప్రియపాత్రులు అని బాబా తరచూ భక్తులతో చెప్పేవారు.

ఆయి మరియు మాష్టర్‌జీ, ఈ విషయంలో బాబాగారి బోధనలకు వీరు సజీవస్వరూపులు. ఈ పుస్తంలో "ఆయి ఒక వృద్ధుని ఆహారం సమర్పించుట" అనే అధ్యాయంలో, ఆయి తనకు తాను ఒక దివ్యమైన ఉదాహరణగా నిలిచారు. ఇందులో ఏ విధమైన సందేహము కూడా తావులేదు.

ఎవరైనా మనకు ఆహారాన్ని సమర్పిస్తే దానిని నిరాకరించవద్దని ఆయి అంటారు. ఎందుకంటే అన్నం పరబ్రహ్మ స్వరూపము మరియు దానిని నిరాకరిస్తే భగవంతుణ్ణి అవమానపరిచినట్లే.

కొన్ని కోట్లమంది ఈ భూమిపై అన్నములేక ఆకలితో అలమటిస్తున్నారు. నిజమైన సాయి భక్తుడు అన్నాన్ని వృధా చెయ్యడని, అలాగే అతిగా భుజించడని, ఇలా చెయ్యడం వేరొకరి యొక్క వాటాని లాక్కున్నట్లే అని

ఆయి అంటారు.

## సంతృప్తి

ఆయి జీవితంలో (నిన్న మొన్నటిదాక) చాలా కష్టంగా గడిచింది. చిన్నప్పుడే తండ్రిని పోగొట్టుకొని జీవితంలో విధేయతతో, సహనంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. తండ్రి చనిపోయిన తరువాత పిత్రార్జితంగా వచ్చిన ఆస్థి పోవడమేగాక, పెళ్ళి అయిన తొలిదినాలలో మాష్టర్‌జీ జీతము చాలా తక్కువగా వుండి, కుటుంబపోషణకు కష్టంగా సరిపోయేది.

ఒకసారి ఆయిని కలిసినప్పుడు సంతృప్తి అనేది ప్రతి విషయములోను వుంటుందని, ముఖ్యమని చెప్పారు. వారు కొన్ని సంఘటనలు చెబుతూ, ప్రతిరోజు ఉదయము, 4 అణాలు, ఎలా వచ్చాయో తెలియదని, దానితోనే మాష్టర్‌జీ బస్సులో వారు పనిచేసే స్కూలుకు వెళ్ళేవారు (అది చాలా దూరము) అక్కడ ఉపాధ్యాయులుగా బోధన చేసేవారు అని చెప్పారు.

ఎక్కడ నుంచో ఒక వ్యక్తి, వచ్చి జాతకం చెప్పించుకోవడానికి వచ్చేవారని, వెళ్ళేముందు 4 అణాలు ఇచ్చి వెళ్ళేవారని, ఆ విధంగా ఆ రోజు గడిచిపోయేదని చెప్పారు అన్ని కష్టాలలోను, వారు చాలా సంతృప్తి కరమైన, సంతోషము ఆనందమయమైన జీవితము గడిపామని చెప్పారు. వారికి వున్న అమిత విశ్వాసము వలన అన్ని సమకూరేవని చెప్పారు.

ఇప్పటి రోజులలో ఈ ప్రపంచము, ప్రజల కోరికలు అంతు లేకుండా పోయాయని బాహ్య అలంకరణ, మరియు వ్యాపారస్తులుగా మారిపోయారని ఆయి అన్నారు. అందువలన వారిలో అసంతృప్తి మరియు దుర్భరత్వంతో ఉన్నారని అన్నారు. బాబాగారు తరచుగా, రాచరికం కంటే ఫకీరుతనము,

పేదరికము చాలా శ్రేష్టమని అనేవారు.

బాబాగారు చెప్పినట్లు ఏ గృహస్థుడు తన బరువు బాధ్యతలను, విధులను వదిలిపెట్టి ఉండలేడని, జీవించలేడని ఆయి అన్నారు. కాని ప్రతి మనిషి ధర్మపథంలో జీవించవచ్చునని, వారి కోరికలను అదుపులో పెట్టుకొని, మితంగా జీవించవచ్చునని, బాబాగారి సూత్రాలను పాటించవచ్చునని చెప్పారు. ఎందుకంటే బాబాగారు తనకి తానై చాలా ఉదాహరణలు చూపించారు. ఈ విధంగా మనము మనశ్శాంతిని సంతృప్తిని పొందవచ్చును.

## క్రొత్తగా పుట్టగొడుగులులాగ పుట్టుకువస్తున్న కొత్తతరము గురువులు మరియు బాబా ఛానల్సు గురించి - జాగురుకత వహించుట

తనను తాను తెలుసుకోవడం ఆత్మ సాక్షాత్కారము లేక పూర్తి విముక్తి పొందడం అనేది చాలా అరుదుగా జరిగే విషయము. సాయి సచ్చరిత్రలో హేమాద్రిపంతు భక్తులను, క్షుద్రశక్తులు ప్రదర్శించే వ్యక్తులు నుంచి దూరంగా వుండమని సూచించారు. వారు చాలా చదువుకుని ఉండవచ్చుగాని, ఆత్మ సాక్షాత్కారము పొంది, మనుష్యులను వుద్దరించే సాధువులు చాలా అరుదు అని వ్రాసారు.

ఈ రోజుల్లో చాలామంది దొంగ గురువులు, అధ్యాపకులు మార్గనిర్దేశకులు (గైడులు) మరియు అనేక టి.వి. ఛానెల్స్‌లో బాబాగారి పేరు వాడుతూ, తాము బాబాగారితో సంభాషిస్తామని చెప్పి అనేక మంది అమాయకమైన నమ్మకము కలిగిన భక్తులను అనేక మాయ మాటలు చెప్పి లోబరుచుకొని మాయ చేస్తున్నారు.

ఆయి, ఇటువంటి లోటుపాట్ల గురించి చెబుతూ నేరుగా బాబాగారిని

ప్రార్థించమని చెబుతారు. ప్రతిరోజు సాధనను క్రమశిక్షణతోను, క్రమము తప్పకుండా చెయ్యమని, బాబాగారిని, వారి జీవితంలో ముఖ్యమైనవానిగా ప్రథమంగా వుంచమని చెప్పారు.

ఆత్మ సాక్షాత్కారము అనేక మార్గము చాలా కఠినమైనది, దీనిని సాధించాలంటే ఔత్సాహికుడికి ప్రాథమికంగా కొన్ని లక్షణాలు కావాలని, దీని వలన ఆధ్మాత్మిక మార్గంలోకి అర్హత వస్తుందని, ఆ తరువాత గమ్యము చేరుకుంటారని చెప్పారు.

ఆధ్యాత్మిక సాధనలో లక్ష్యము చేరుకొనేవారికి ఇది గైడు లాగ ఉపయోగపడుతుంది. బాబాగారి దయ గురించి ప్రార్థిస్తే, వారు మనకు మార్గనిర్దేశకులై, భక్తులకు దారి చూపిస్తారు. ఇది మనము ఆయి విషయంలో చూడవచ్చును. ఎందుకంటే, ఆమె తనకు తాను బాబాగారికి సమర్పించుకొంది. బాబాగారు తలచుకొంటే/అనుకుంటే, భక్తులకు ఒక మంచి గురువుని చూపించి, అతనికి బాబావద్దకు చేరేటట్టు చేస్తారు.

ఆయి, చాలామంది భక్తులు దొంగ గురువులకు ఎరగా అవ్వబడ్డారు అని అన్నారు. వీరికి సిద్ధులు వున్నాయని నమ్మి వారి మోసంలో పడిపోతున్నారు (క్షుద్ర శక్తులు). వీరికి మనుష్యుల మనస్సు చదివే శక్తి వుంది, అది అవకాశంగా తీసుకొని భక్తులను నమ్మించి తాము బాబాగారి వద్దనుంచి మార్గనిర్దేశం సలహాలు పొందుతున్నామని చెబుతారు.

ఒక మాష్టర్ యొక్క గుర్తు లేక ఆయి లాగా సంపూర్ణ సర్వస్యశరణాగతులైనవారికి మాష్టరు అవసరము లేదు. వారి వద్దకు వినయ విధేయతలతో వెళ్ళాలి. ఎందుకంటే వారు నీ వద్దనుంచి ఏమి ఆశించరు.

ఇది నిజంగా భక్తుడు వారిని కోరుకోవాలి కాని, ఇక్కడ వీరు అపవస్య మార్గంలో భక్తులను కోరుకుంటున్నారు.

మనకు భగవంతుడు ఇచ్చిన తెలివితేటలతో, మంచి చెడుల మధ్య తారతమ్యాలను ఎంచుకోవాలి. ఏది నిజము, ఏది అబద్ధము అని నిర్ణయించు కోవాలి. అంతేకాని, గుడ్డిగా, మూర్ఖత్వంగా ఎవరినిగాని, ఏ విషయంలోగాని నమ్మవద్దు. అందువలన ప్రతి భక్తుడు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని, తనకు మార్గనిర్దేశం చేసే వ్యక్తిని సునిశితంగా పరిశీలించి ముందుకు వెళ్ళాలి.

బాబాగారితో నిజంగా సంబంధము పెట్టుకుంటే జీవితంలో వారు సుఖశాంతులు, ఆనందము అనుభవిస్తూ బాబాగారిలా అవుతారు. కాలక్రమేణా, వారి యొక్క కోరికలు తగ్గిపోయి, అతనికి వున్నదానితో సంతృప్తి చెంది, ఈ ప్రపంచము నుండి తనకు కావలసినది ఏమి లేదని, కోరికలు ఏమి లేవనే స్థితికి వెళతాడు.

## ముక్తాయింపు – ప్రతివారు బాబాగారి అనుభవాలు పొందవచ్చును

ఆయి తరచుగా తను బాబాగారి ప్రత్యేకమైన భక్తురాలిని కానని, బాబాగారి వలన ప్రత్యేక శక్తులు ఏమి రాలేదని చెబుతారు. తన అనుభవాలు అందరూ పొందవచ్చుని, కాకపోతే తాను చేసినట్లు చెయ్యాలని చెప్పారు.

తాను బాబాగారి పాదధూళిని అని ఆయి వినయవిధేయతలతో చెబుతారు. నిరంతరము సాధన చెయ్యడము వలన, వారికి సర్వస్యశరణాగతి అవ్వడం వలన, బాబాగారి ద్వారాలు తెరుచుకుంటాయని, వారు భక్తుల రక్షణ చూస్తారని ఆయి అంటారు.

ఎవరైతే ఈ విధానాలు పాటిస్తారో, వారు బాబా యొక్క అనురాగము చవి చూస్తారని బాబాగారే స్వయంగా భక్తుడి దగ్గరకు వస్తారని ఆయి హామీ ఇచ్చారు.

బాబాగారి దయవలన మనము ఆయి గురించి తెలుసుకొన్నాము మరియు ఆవిడను ఉదాహరణగా తీసుకొని, స్ఫూర్తితో వారిని ప్రేమతోను, భక్తితోను పూజిద్దాము. బాబాగారు ఆమె ద్వారా ప్రకటితమవుతున్నారు. ఎందుకంటే ఆమె ఖాళీ పాత్ర లాంటిది మరియు వారికి పూర్తిగా శరణాగతురాలైంది.

మనము అందరము బాబాకు, ఆయికి, ఋణపడి వుంటాము. ఎందుకంటే వారు మనమీద చూపిస్తున్న ప్రేమ మరియు దయ మనమీద కురిపిస్తున్నందుకు మనము బాబాగారికి ఇచ్చేది ఏమి లేదు, చేసేది ఏమి లేదు. ఆయి తన జీవితాన్ని సమర్పించినట్లు మన జీవితాన్ని వారి పాదపద్మాలకు అంకితము చెయ్యడం తప్ప.

# 38. "బాబాగారి భక్తుడు మాట్లాడుతున్నారు" అనే ప్రయాణము

ఆయిగారి జీవితంలో జరిగిన అనుభవము వ్రాస్తున్నపుడు ఒకరోజు ఆయి అనుకోకుండా, నీవు బాబాగారి సన్నిహిత భక్తులను కలుసుకొని వారి అనుభవాలు వ్రాస్తావు అని అన్నారు. దీనివలన వారికి బాబాగారి మీద భక్తిపెరిగి బాబాగారికి దగ్గర అవుతారని చెప్పారు.

ఆవిడ మాటలు నాకు ఆశ్చర్యం గొలిపాయి. ఎందుకంటే నేను సాయి భక్తులను ఎలా కలుసుకుంటాను, ఇది ఎలా సాధ్యము అవుతుందని అనుకున్నాను.

ఇది జరిగిన తరువాత కొన్నాళ్ళకు నేను గౌతమ్‌తో మాట్లాడుతుండగా, ఆయితో మరాఠీలో ఎందుకు ఇంటర్వ్యూ చేయకూడదు అని సలహా ఇచ్చాడు. ఆమె వయస్సులో పెద్దది అవుతున్న వలన ఆవిడ ఇంటర్వ్యూ భక్తులకు ఒక ఖజానాలా వుంటుందని అన్నాడు.

అనుకున్నవిధంగా, విషయాలు ఒకదానికవెనుక ఒకటి జరిగాయి. బాబాగారి భక్తుడు, మరాఠీలో మంచి అనుభవజ్ఞుడు గోవా వచ్చాడు.

అతని సహాయంతో 'బాబాగారి భక్తుడు మాట్లాడుతున్నారు – బాబాగారి దయ మరియు వింతలు గురించి ఒక కథనం' పేరు మీద ఒక లఘుచిత్రము మొదలు పెట్టాము.

ఆయి గురించి కొన్ని కథనాలు వ్రాసాను కాని, ముందుకు ఎలాగ వెళ్ళాలో తోచలేదు.

ఒక సాయంత్రము గోవాలో మా ఇంటి వద్ద నున్న బీచ్‌లో నడవసాగాను. దూరంగా ఇసుకలో గణపతి యొక్క విగ్రహము కనపడింది. ఒక అయస్కాంత శక్తిలాగ ఆ విగ్రహము తన దగ్గరకు లాక్కుంది, దానిని చేతిలోకి తీసుకొన్నాను. ఆ విగ్రహములో నన్ను ఆకర్షింపబడడానికి విశిష్టత ఏమీ లేకపోయినా, కాని నాలో ఏదో శక్తి ఆ విగ్రహాన్ని పైకి తీసింది. అది చాలా కాంతివంతంగా ఆకుపచ్చరంగులో వున్న గణేశుడి యొక్క స్లిక్కర్, దానిని శుభ్రపరచి, భక్తితో కారులో పెట్టుకొని ఇంటికి నాతో తీసుకెళ్ళాను. ఇంటికి వచ్చిన తరువాత టేబుల్ మీద పెట్టాను, తరువాత దాని గురించి ఎక్కువగా ఆలోచించలేదు.

అనూహ్యంగా రెండువారాల తువాత నేను బీచ్‌లో ఇంకొక చివరలో వుండగా, ఇటువంటి గణేశ్ యొక్క అంతకుముందు దొరికిన వంటిది, నా కాలి వద్ద వున్న రాయి వద్ద కనపడింది. నా గురించే ఆ విగ్రహము అక్కడ పెట్టబడినట్టు అనిపించింది. ఇది కూడా స్టిక్కరే. కాని ఎరుపు రంగులో వుంది. దానిని తీసుకొని శుభ్రపరచి ఇంటికి తీసుకువెళ్ళాను. ఇది కాకతాళీయంగా జరిగింది కాదని దీని వెనుక ఏదో కథ వుందని అనిపించింది.

ప్రతి రెండువారాలకి నేను ఆయి ఇంటి వెళ్ళేవాడిని. ఎందుకంటే ఆమె ఇల్లు మాకు దగ్గర కాబట్టి. ఆ తర్వాత సమావేశంలో ఆయికి, గణపతి ఫోటోలు గురించి చెప్పగా, ఆయి ఆకస్మికంగా మూడోది నీకు వస్తుంది, నిరీక్షించు అని చెప్పారు. దాని గురించి పెద్దగా ఆలోచించ లేకపోయినా అవి నా మనస్సులో వుండిపోయాయి.

ఈ సమావేశము తరువాత కొన్ని నెలలు గడిచిపోయాయి. నేను ప్రతి సాయంత్రము బీచ్‌కి వెళ్ళి నిశ్శబ్దంగా ధ్యానము చేసుకొనేవాడిని. ఒక సాయంత్రము నేను జోళ్ళు లేకుండా నడుస్తుంటే నా కాలికి ఏదో తగిలింది. నాకు ఏమి కనిపించలేదు. కాని నా వేళ్ళతో ఇసుకను తవ్వుతుంటే ఆశ్చర్యపోయాను. ఎందుకంటే వినాయకుడి 3వ విగ్రహము, ప్రతిరూపము కనపడింది. ఆయి చెప్పినట్లు అనుకోకుండా అంతకుముందు బీచ్‌లో దొరికిన వినాయకుడి విగ్రహాల మాదిరిగానే వుంది.

అది వినాయకుడి చతుర్థి పండుగ కాదు, అందువలన గణేశుని యొక్క స్టిక్కర్స్, అదే పదార్థంతో తయారుచేసినవి కొద్ది నెలల వ్యవధిలో దొరకడం, చాలా అసాధారణంగా కనిపించింది.

ఆయి జోస్యానికి నేను పొంగిపోయి ఆనందపడి వారిని వెళ్ళి కలిసాను. ఇవి నీకు బాబా మరియు గణేశుని యొక్క ఆశీర్వచనములు, నీ దారిలో వున్న అడ్డంకులు తొలగిపోతాయి అని అన్నారు.

ఆయి చెప్పినట్లు నేను బాబాగారి దయతో, బాబాగారి గురించి ఆయి చెప్పిన పని, అంటే బాబాగారి నామాల్ని విశ్వవ్యాప్తం చెయ్యాలనే నా కోరిక

ఫలించింది. ఆయితో మేము మొదటిసారిగా తీసిన లఘుచిత్రము యూట్యూబ్‌లో చాలా ప్రచారము పొందింది. దీని పేరు "సాయి భక్తుడు మాట్లాడుతున్నాడు" ఇది ప్రపంచవ్యాప్తంగా లేక్కలేనంతమంది భక్తులకు స్ఫూర్తిని ఇచ్చింది.

బాబాగారి ఆశీర్వాదముతో బాబాగారి యొక్క సన్నిహిత భక్తులైన ఆయి మరియు ఇతర భజనలను చిత్రీకరించాము. దీనితో ఈ ఛానెల్‌లో, ఒక సీరియల్‌లాగ బాబాతో భక్తుల అనుభవాల్ని చిత్రీకరించడం జరిగింది.

ఇదియే కాకుండా, బాబాగారి జీవితచరిత్ర మీద సినిమాలు, వారి ఉపన్యాసాల మీద సినిమాలు తీయడం జరిగింది. దీని ద్వారా వారి పవిత్రమైన జీవితము, మరియు సందేశాన్ని భద్రపరిచేలా చేయగలిగాము. మా ఈ ప్రయాణంలో బాబాగారు మాకు మార్గనిర్దేశకులుగా వుండి నడిపించారు. ఎందుకంటే వారే తన భక్తుల గురించి బాబాగారు చేయించుకుంటున్నారు. ఇక్కడ ఎన్నో లీలలు అద్భుతాలు జరిగాయి. వారి చేతిలో మేము పనిముట్లు మాత్రమే.

మేము మిమ్మల్ని కోరేది ఏమిటంటే, ఈ యూట్యూబ్ ఛానలు మీరు చూడాలని, "దాని పేరు సాయిబాబా భక్తుడు మాట్లాడుతున్నారు". ఇక్కడ భక్తులు చాలా సినిమాలు చూడవచ్చును, చాలా విలువైన సమాచారాన్ని పొందవచ్చును.

మా అధికారిక వెబ్‌సైట్ "www.MySaiBaba.com" ఇక్కడ భక్తులు అన్ని సినిమాలు చూడవచ్చును. ఇక్కడ ఎడ్వర్‌టైజ్‌మెంటులు లేకుండా

చేసాము. ఎందుకంటే అవి మన దృష్టిని మళ్ళిస్తాయి. ఇది భక్తులకు సౌకర్యవంతంగా తయాచు చెయ్యబడింది. ఇది యూట్యూబ్‌లో కూడా వుంది. “www.youtube.com/SaiBabaDevoteeSpeaks” లేక క్రింద వున్న కోడ్‌ని స్కాన్ చేసి సినిమాలు చూడవచ్చును.

# 39. మా యొక్క ప్రయత్నానికి చేయూతనివ్వండి

సాయిబాబా భక్తుడు మాట్లాడుతున్నారులో బాబాగారికి అంకితమైన నిబద్ధతతో కూడిన భక్తులతో ఒక చిన్న గ్రూపుగా ఏర్పడి, బాబాగారి సందేశాలు విశ్వవ్యాప్తం చెయ్యాలని, వారి యొక్క సందేశాలు, ఈ సినిమాల ద్వారా అందరికి తెలియచేయాలని, ఇటువంటి పుస్తకాల ప్రచురణ ద్వారా కూడా అందరికి చేరాలని మా సంకల్పము.

యోగి ఇంప్రెషన్స్ వారి సహకారంతో ఒక కొత్త పబ్లికేషన్ డివిజన్ దానిపేరు "హౌస్ ఆఫ్ సాయి" అనేది మొదలుపెట్టాము. దీని ఉద్దేశ్యము బాబాగారి సందేశాలు, ఉపన్యాసాలు, చరిత్ర అందరికి చేరాలని.

ఈ పుస్తకాలు అందరికి చేరాలనే వుద్దేశ్యంతో డిస్కౌంట్‌రేటుకి అందిస్తున్నాము. మా జాతి నుంచి వచ్చే సహాయసహకారంతో, సబ్సిడీ మీద, ప్రింటింగ్ ప్రొడక్షన్, మరియు పంపిణీ ఖర్చులు సబ్సిడీ మీద చేపట్టాము. ఇది లాభాపేక్షలేని సంస్థ.

మీకు మా పని నచ్చితే, మాకు ఏదైనా సహాయము చెయ్యాలని అనిపిస్తే ఈ విషయంలో మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

మాకు సహాయము చెయ్యాలంటే క్రింద వున్న వెబ్‌సైట్‌కి వెళ్ళండి. “www.MySaiBaba.com/Support” లేక క్రిందవున్న కోడ్ స్కాన్ చెయ్యండి.

మీకు ముందుగా మీ యొక్క సహాయానికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము.


# 40. కృతజ్ఞతలు

ఆయికి, మాష్టర్‌జీకి, రాజేంద్ర (ఆయి అల్లుడు)కి మరియు వారి కుటుంబసభ్యులు అందరికి హృదయపూర్వకంగా వారి జీవితపు అనుభవాల్ని, మాతో పంచుకొన్నందుకు మరియు ఈ పుస్తకానికి ఒక రూపాన్ని ఇచ్చినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయి జీవితచరిత్రని సినిమాగా తీద్దామని సలహా ఇచ్చిన గౌతమ్ సచ్‌దేవ్‌కి, ఎందుకంటే ఈ సాయిబాబా భక్తుడు మాట్లాడుతున్నాడు ఛానల్‌కి తనే పునాదిరాయి అయినందుకు.

ఈ పుస్తకాన్ని చక్కగా ఎడిటింగ్ చేసిన తనుష్క వేద్ గారికి, నా తల్లి సునీత ఎవరైతే నాకు చాలా ఓపికగా ఈ పుస్తకాన్ని ఎడిట్ చేసారో, చక్కని పేర్లు పెట్టడము, మరియు ఆయి మాటలను అనువదించడము, ఈ పుస్తకం రావడాననికి సహాయము చేసిన అందరికి మరియు ఈ ఛానల్ ఒక రూపు దిద్దుకోవడానికి, అది ఇప్పుడు ఒక ఫ్లాట్‌ఫారంలాగ తయారు అవ్వడానికి సహాయపడిన మిత్రులు, పోషకులు, మద్దతుదారులందరికి కృతజ్ఞతలు. హృదయపూర్వక ధన్యవాదాలు.

# ఆయి మరియు మాష్టర్‌జీ జీవితంలోని


# కొన్ని ఫోటోలు



ఆయి పాత ఇంటిలోని బాబాగారి ఫోటో



ఆయి



మాష్టర్‌జీ



ఆయి తన ఇద్దరు కుమార్తెలతో



ఆయి, మాష్టర్‌జీ వారి కుటుంబసభ్యులు



విదేశీ భక్తులతో ఆయి, మాష్టర్‌జీ వారి పాత ఇంటివద్ద



ఆయి మరియు ఆమె కుటుంబసభ్యులు వారి పాత ఇంటిలోని బాబా విగ్రహము వద్ద



మాష్టర్‌జీ మెడిటేషన్



ఆయి గుడిలోపల కూర్చొన్న దృశ్యం



కాలన్‌గూటెలో ఆయి & మాష్టర్‌జీల ఇంటిలో బాబాగారి విగ్రహం
ఈ గది ఒక చిన్నమందిరంలా తయారుకాబడింది.

# 41. ఆయి మరియు మాష్టర్‌జీ నుండి ఒక వినమ్రమైన విన్నపము

కొన్ని సంవత్సరాలుగా భక్తులు ఆయిని, మరియు మాష్టర్‌జీని వ్యక్తిగతంగా కలుసుకోవాలని కోరుతున్నారు. కాని వారి వృద్ధాప్యము, అనారోగ్య కారణంగా వారు వ్యక్తిగతంగా కలువలేరు. కొంతమంది భక్తులు వీరి ఇంటి అడ్రసు తీసుకొని ముందస్తు అనుమతి లేకుండా వీరి ఇంటికి వెళ్ళి కలుస్తున్నారు. వీరు, వచ్చినవారిని తిరస్కరించ లేకపోతున్నారు. ఇది వారి ఆరోగ్యము మీద చాలా దెబ్బతీస్తుంది.

భక్తులు ముందుగా కొన్ని నిమిషాలు సమయము అడిగి తరువాత గంటల కొద్దీ ఆయి మరియు మాష్టర్‌జీని ప్రశ్నలుతో వేధిస్తున్నారు. వారు మాష్టర్‌జీ / ఆయి అనారోగ్యము, మరియు వయోపరిమితులు కూడా లెక్ఖ చెయ్యడం లేదు. అందుకే ఆయి ముందుగా తాను చెప్పిన విధముగా ఆ మార్గదర్శకాలను పాటించమని, దాని ద్వారా బాబాగారి అనుగ్రహము పొందమని, బాబాగారితో మధ్యవర్తిత్వము లేకుండా ముఖాముఖిగా వారి దయను ప్రేమను పొందమని చెబుతున్నారు.

మీరు అర్థము చేసుకున్నందుకు ధన్యవాదములు. ఓమ్ సాయిరామ్

# 42. ఆధ్యాత్మికము / వ్యక్తిగత ఎదుగుదల

బాబాగారు తన భక్తులపై తన చమత్కారంతో అవాజ్యమైన ప్రేమ మరియు కరుణ కురిపిస్తున్నారు. ఈ పుస్తకంలో ఒక అంకిత భక్తురాలైన ఆయి యొక్క స్వానుభవాలు చిన్న కథలతో వ్రాయబడింది. భక్తులు ఆమెను ప్రేమతో ఆయి అని పిలుస్తారు. ఆమె జీవితము చాలా సాధారణమైనది, గౌరవప్రదమైన, పరిశుద్ధమైన మనస్సుగల గృహిణి. ఆమె బాబాగారి వచనాలకు, బోధనలకు, సలహాలకు మార్గదర్శకురాలై నిలిచారు.

బాబాగారు బోధించిన విలువలైన సాధారణంగా వుండడం, దయ, కరుణ, సంపూర్ణ సర్వస్వశరణాగతులు అవ్వడం అనేవాటికి ఆమె జీవితం ఒక నిలువెత్తు నిదర్శనము. ఆమె బాహ్యమైన నిరాడంబర జీవితము మరియు జీవితంలోని ఒడుదుడుకులు ఎన్ని ఎదుర్కొనినా, ఆమెకు బాబా గారి ఎడల గల ఏకాగ్రతమైన భక్తి, దృఢమైన విశ్వాసము, వర్ణించలేనిది. బాబాగారు తిరిగి ఆమె వెనుక ఒక దృఢమైన రాయివలె / గోడవలె వుండి ఆమెను ఎల్లవేళలా సురక్షితంగా వుండేటట్టు చూసేవారు / కాపాడేవారు.

ఆయి ఎల్లప్పుడు బాబాగారి దయ పొందడానికి తనలో ప్రత్యేకత ఏమి లేదని అనేవారు. ఆయి ఈ పుస్తకంలో చదువరులకు, భక్తులకు

కొన్ని సూచనలు చేశారు. దీనిద్వారా వారు తమ దైనందిన జీవితంలో, బాబాగారికి శరణాగతులు అయ్యి, వారికి తమను తాము అర్పించుకొని, నేరుగా, ఎవరి సహాయము లేకుండా వారి అనుగ్రహము పొందవచ్చును.

